సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం | 30 నవంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 40

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతఋతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం దశమి సా.4.04, ఉత్తరాభాద్ర రా.8.59, వర్జ్యం ఉ.7.06 నుంచి 8.38 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.3.54 నుంచి 4.40 వరకు

## శ్రీలంకలో దిత్వా
# తుఫాను దెబ్బ

- 123 మంది బలి, 130 మంది గల్లంతు
- నో కరెంట్ ● 43 వేల మందికిపైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- ఆపరేషన్ సాగర్ బంధుతో భారత్ సాయం

దిత్వా తుపాను శ్రీలంకలో బీభత్సం సృష్టించింది. అతి భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు సహా కొండచరియలు విరిగిపడ్డాయి. ఫలితంగా ఇప్పటివరకు 123 మంది ప్రాణాలు కోల్పోయారు.



6 లో

## మా మధ్య ఎలాంటి
# విభేదాలు లేవు



6 లో

- భవిష్యత్‌లో కూడా ఉండవ్ ● సీఎం సిద్ధరామయ్య, డీకే శివకుమార్
- పార్టీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా తామిద్దరం గౌరవిస్తాం ● కాంగ్రెస్ను మరోసారి రాష్ట్రంలో అధికారంలోకి తిరిగి తీసుకురావడం లక్ష్యం ● బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో కీలక వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

కర్ణాటకలో సీఎం సీటుపై రగడ కొనసాగుతున్న వేళ కీలక పరిణామం జరిగింది. పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు బ్రేక్ ఫాస్ట్ మీటింగ్లో పాల్గొన్న సీఎం సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ నాయకత్వ మార్పునకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. నాయకత్వ మార్పు అంశంపై పార్టీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా తామిద్దరం గౌరవిస్తామని ప్రకటించారు.

# మూడు ప్రాంతాలు సమాన అభివృద్ధి

- ప్రత్యేక జోన్‌ల ఏర్పాటు చేస్తున్నాం
- రాజధానిలో రైతుల సమస్యల పరిష్కారం కోసం కమిటీ ● సీఆర్డీఏ అధికారులు డబ్బులు డిమాండ్ చేయడంపై విచారణ



2 లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను సూచిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం కీలక ప్రకటనలు చేశారు. అభివృద్ధి అనేది ఏ ఒక్క ప్రాంతానికో, ఒక్క వర్గానికో మాత్రమే పరిమితమయ్యే విషయం కాదని, మొత్తం రాష్ట్రం సమాన అవకాశాలతో ముందుకు సాగాలని ప్రభుత్వం సంకల్పిం చిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రస్తావించిన అంశాలు రాష్ట్ర భవిష్యత్తు రూపకల్పనకు దారితీయనున్న కీలక నిర్ణయాలుగా నిలిచాయి. అమరావతి కేంద్రంగా అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధాని అభివృద్ధి ఇక ఆపలేని ప్రక్రియగా మారిందని, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో లే అవుట్ల అనుమతుల సమస్యలు కూడా త్వరలో పరిష్కరిం చబోతున్నామని ప్రకటించారు. రాజధాని అభివృద్ధి కేవలం ఒక ప్రాంత అభివృద్ధి కాదు, మొత్తం రాష్ట్ర పురోగతికి ఇది కేంద్ర బిందువని ఆయన పేర్కొన్నారు.

## మావోయిస్టు పార్టీకి దెబ్బ మీద దెబ్బ

- వరుసగా లొంగిపోతున్న కీలక నేతలు ● ఇప్పటికే జనవరి 1వ తేదీన అందరం లొంగిపోతామని లేఖ ● తాజా లొంగుబాటులో ఎంఎంసీ ఇంఛార్జి విస్తార్ మూడో ప్లటూన్ కమాండర్ సురేంద్ర ఎలియాస్ మద్వి సీమ

6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రేపటి నుంచి పార్లమెంటు
# శీతాకాల సమావేశాలు

- 10 కీలక బిల్లుల ఆమోదానికి అవకాశం ● పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం
- సభ ముందుకు రానున్న 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'



6 లో

పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది.

## మాతృ ఆరోగ్య సంరక్షణ
# విధానం అత్యుత్తమం

- 'పోర్చుగల్' వేదికగా ఇతర దేశాలకు వివరించాలని కూటమి ప్రభుత్వానికి 'నెదర్లాండ్' సంస్థ ఆహ్వానం ● ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడి ● అభినందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



2 లో

మాతృత్వ ఆరోగ్య సంరక్షణ విధానం అమల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ముఖ్యంగా.. గర్భిణులకు సహజ ప్రసవాలు జరిగేలా చేసేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేకంగా చేపట్టిన 'మిడ్ వైఫరీ' శిక్షణ కార్యక్రమాన్ని అత్యుత్తమ విధానం కింద 'ఇంటర్నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ మిడ్ వైవ్స్' ఎంపికచేసింది. ఈ మేరకు వచ్చే ఏడాది జూన్ 14 నుంచి 18వ తేదీ మధ్య పోర్చుగల్ దేశం లిస్బాన్ నగరంలో జరిగే కార్యశాలలో వివరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖను ఆహ్వానించినట్లు రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ శనివారం ఓ ప్రకటన తెలిపారు.

## కొత్త సీఎస్‌గా
# సాయిప్రసాద్

- 2026 మార్చిలో బాధ్యతల స్వీకరణకు అవకాశం ● ఇప్పటికే విజయానంద్ పదవీకాలం మూడు నెలల పొడిగింపు



3 లో

. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో కీలక మార్పుగా సీనియర్ ఐఎఎస్ అధికారి జి. సాయిప్రసాద్ను నూతన ప్రధాన కార్యదర్శిగా ప్రభుత్వం నియమించింది. ఈ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులను సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ ఎస్. సురేశ్ కుమార్ జారీ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 2230 ప్రకారం జి. సాయిప్రసాద్ 2026 మార్చి ఒకటో తేదీ నుంచి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

## అంతా ఇంతే!



అన్ని విషయాల్లోనూ మనకు అనుకూలంగా ఉంటారా సార్

## దిత్వా తుఫాను పట్ల
# అప్రమత్తంగా ఉండాలి

- మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళకుండా చూడండి ● రైతుల ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలి
- రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల కలెక్టర్లతో తుఫాను నేపథ్యంలో హెూం మంత్రి అనిత సమీక్ష

నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం సమీక్ష నిర్వహించారు. తుఫాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలన్నారు.



2 లో

## పేద విద్యార్థులు గొప్ప స్థాయికి
# ఎదగాలన్నదే లక్ష్యం

- గురుకులాలు, వసతి గృహాల్లో విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ల త్రాగునీరు ● పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది ● మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా సింగరాయకొండ డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మంత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మరుగుదొడ్లు, వంటగది పరిశీలించారు. పాఠశాలలో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని సిబ్బందిని ఆదేశించారు.



2 లో

## శాటిలైట్ల సమాచారానికి ఏఐ



6 లో

- ప్రకృతి వైపరీత్యాల పైనా భవిష్య వాణి ● ఇస్రో మాజీ ఛైర్మన్ ఎస్.సోమనాథ్
- విశ్వంలో రేపు ఏం జరగబోతోందో అంచనా వేయొచ్చు' ● టెక్టోనిక్ ప్లేట్ల నుంచి భూగర్భ జలాల దాకా అన్నింటి చిట్టా
- ఇస్రో చేతిలో చాలా రకాల ఏఐ మోడల్స్ ఉన్నాయని వెల్లడి



"ధైర్యం అనేది తరచుగా ఎవరైనా గమనించడానికి చాలా కాలం ముందే నిశ్శబ్దంగా తీసుకునే నిర్ణయం."
- లియోరా వెన్నర్



"ఉత్సుకతతో నీరు పోసినప్పుడు మనస్సు వికసిస్తుంది."
- డ్రావెన్ సోలారి



"దయ అనేది నిశ్శబ్దం కూడా అర్థం చేసుకునే భాష."
- మీరా తల్వెన్

# మూడు ప్రాంతాలు సమాన అభివృద్ధి

**● ప్రత్యేక జోన్‌ల ఏర్పాటు చేస్తున్నాం ● రాజధానిలో రైతుల సమస్యల పరిష్కారం కోసం కమిటీ ● సీఆర్డీఏ అధికారులు డబ్బులు డిమాండ్ చేయడంపై విచారణ**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను సూచిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం కీలక ప్రకటనలు చేశారు. అభివృద్ధి అనేది ఏ ఒక్క ప్రాంతానికో, ఒక్క వర్గానికో మాత్రమే పరిమితమయ్యే విషయం కాదని, మొత్తం రాష్ట్రం సమాన అవకాశాలతో ముందుకు సాగాలని ప్రభుత్వం సంకల్పించిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రస్తావించిన అంశాలు రాష్ట్ర భవిష్యత్తు రూపకల్పనకు దారితీయనున్న కీలక నిర్ణయాలుగా నిలిచాయి. అమరావతి కేంద్రంగా అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధాని అభివృద్ధి ఇక ఆపలేని ప్రక్రియగా మారిందని, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో లే అవుట్ల అనుమతుల సమస్యలు కూడా త్వరలో పరిష్కరించబోతున్నామని ప్రకటించారు. రాజధాని అభివృద్ధి కేవలం ఒక ప్రాంత అభివృద్ధి కాదు, మొత్తం రాష్ట్ర పురోగతికి ఇది కేంద్ర బిందువని ఆయన పేర్కొన్నారు.

**రైతుల ఐక్యత అవసరం ఒకే గొడుగు కింద సమన్వయం**

రాజధాని ప్రాంత రైతులంతా ఒకే వేదికపైకి రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ ఆధ్వర్యంలో రైతులు ఒకే జేఏసీగా ఐక్యంగా ఉంటే ప్రభుత్వం మరింత వేగంగా నిర్ణయాలు తీసుకోగలదని తెలిపారు. రైతుల డిమాండ్‌గా వచ్చిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు అంశంపై కేంద్ర ఆర్థిక మంత్రితో చర్చలు జరిపినట్లు వెల్లడించారు. కేంద్రంతో సమగ్ర చర్చ అనంతరం రైతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకునే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. రాజధాని రైతులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడానికి తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు.

**సిబ్బంది అక్రమ డిమాండ్లపై కఠిన చర్యలు తప్పవు**

రాజధాని ప్రాంత అభివృద్ధికి సంబంధించిన పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రైతుల నుంచి సిబ్బంది ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం హెచ్చరించారు. సీఆర్‌డీఏ సిబ్బంది మరియు అధికారులపై వస్తున్న ఫిర్యాదులపై ప్రత్యేక విచారణ జరిపి తప్పుల్కలిగిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవస్థలోని అవినీతిని నిర్మూలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, త్వరలో దీనిపై ప్రత్యేక కార్యాచరణ అమలులోకి రాబోతుందని పేర్కొన్నారు.

**రెండో దశ భూ సమీకరణ ప్రయోజనాలపై రైతులకు అవగాహన :** రైతులతో జరిగిన సమావేశం అనంతరం అన్ని అంశాలపై స్పష్టత లభించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రెండో దశ భూ సమీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు సమగ్రంగా వివరించినట్లు చెప్పారు. అమరావతి మునిసిపాలిటీ స్థాయి నుంచి మహానగరంగా అభివృద్ధి చెందితే ఆ ప్రాంతానికి, రైతులకు, భూ యజమానులకు కలిగే లాభాలు ఎంత ప్రాముఖ్యత కలిగి ఉంటాయో రైతులు ఇప్పుడు పూర్తిగా అర్థం చేసుకున్నారని అన్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు కొనసాగిస్తూ, సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తోందని తెలిపారు.

**మూడు ప్రాంతీయ జోన్ల ఏర్పాటు అభివృద్ధికి కొత్త దిశ**

రాష్ట్రం మొత్తం సమానాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని త్వరలోనే మూడు ప్రాంతాల్లో ప్రాంతీయ జోన్ల ఏర్పాటుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఉత్తరాంధ్ర, కోస్తా ఆంధ్రా, రాయలసీమ ప్రాంతాలకుగాను ప్రత్యేక అభివృద్ధి జోన్లు ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రం మొత్తం ఒకే విధమైన అవకాశాలు, సదుపాయాలు పొందేలా చర్యలు చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రకటించారు. ప్రతి ప్రాంతం తన సామర్థ్యాలకు అనుగుణంగా అభివృద్ధి చెందే విధంగా మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక రంగం, వ్యవసాయాభివృద్ధి వంటి అంశాల్లో ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు.

**పోలవరం పూర్తి లక్ష్యంతో ప్రభుత్వం కదులుతోంది :** గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి నాయుడు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే రాష్ట్ర వ్యవసాయరంగం, నీటిపారుదల, ప్రజల జీవనోపాధిపై విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పరిపాలన, రైతుల సంక్షేమంఈ మూడు మూలస్థంభాలపై ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను సమగ్రాభివృద్ధి దిశగా తీసుకెళ్లడం కోసం ప్రభుత్వం సంపూర్ణ నిబద్ధతతో పనిచేస్తుందని ఈ సమావేశం స్పష్టంచేసింది.

# రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

**● ఏపీలో 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడమే మా టార్గెట్..**
**● ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో రూ. 2, 300 కోట్లు జమ చేశాం**
**● మంత్రి నాదెండ్ల మనోహర్**

బాపట్ల : బాపట్ల జిల్లాలోని చెరుకు పల్లె మండలం నడింపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంది.. ప్రతి వరి గింజ బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పుకొచ్చారు. వరి ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తుంది.. రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం.. ఇప్పటికే 11 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేశాం.. ఇప్పటి వరకు 2 వేల300 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి నాదెండ్ల తెలిపారు. అలాగే, 24 గంటల్లోనే రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని మంత్రి మనోహర్ చెప్పారు. రైతుల పడ్డ కష్టానికి ప్రభుత్వం గుర్తింపు ఇస్తున్నామని పేర్కొన్నారు. సాంకేతికంగా కొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని సరి చేస్తున్నాం.. బాపట్ల జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని హామీ ఇచ్చారు. సంక్రాంతి, లేదా మార్చి వరకు కొనుగోలు చేస్తామన్నారు. ఖరీఫ్ సాగులో రైతు పండించిన ప్రతి బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# మాతృ ఆరోగ్య సంరక్షణ విధానం అత్యుత్తమం!

**● 'పోర్చుగల్' వేదికగా ఇతర దేశాలకు వివరించాలని కూటమి ప్రభుత్వానికి 'నెదర్లాండ్' సంస్థ ఆహ్వానం ● ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడి ● అభినందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాతృత్వ ఆరోగ్య సంరక్షణ విధానం అమల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ముఖ్యంగా.. గర్భిణులకు సహజ ప్రసవాలు జరిగేలా చేసేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేకంగా చేపట్టిన 'మిడ్ వైఫరీ' శిక్షణ కార్యక్రమాన్ని అత్యుత్తమ విధానం కింద 'ఇంటర్నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ మిడ్ వైవ్స్' ఎంపికచేసింది. ఈ మేరకు వచ్చే ఏడాది జూన్ 14 నుంచి 18వ తేదీ మధ్య పోర్చుగల్ దేశం లిస్బాన్ నగరంలో జరిగే కార్యశాలలో వివరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖను ఆహ్వానించినట్లు రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ శనివారం ఓ ప్రకటన తెలిపారు. మాతృ ఆరోగ్య సంరక్షణ, ఇతర కేటగిరిల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాల (బెస్ట్ ప్రాక్టీస్) వివరాలు పంపాలని నెదర్లాండ్ కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ మిడ్వైవ్స్ దరఖాస్తులను ఆహ్వాని%శీ%చింది. ఈ క్రమంలో మూడు నెలల కిందట రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మిడ్వైఫరీ శిక్షణ కార్యక్రమం, దాని ఫలితాలపై ఇంటర్నేషనల్ సంస్థకు పంపింది. ఇలా ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన 6,188 వివరాలు పరిశీలించింది. వాటిని పరిశీలించిన ఇంటర్నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ మిడ్వైఫ్ స్ సంస్థ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చేబట్టిన మిడ్వైవ్స్ శిక్షణ కార్యక్రమం, ఫలితాలను పరిగణనలోనికి తీసుకుని అత్యుత్తమ విధానంగా ఎంపికచేసింది.

# పేద విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదగాలన్నదే లక్ష్యం

**● గురుకులాలు, వసతి గృహాల్లో విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ల త్రాగునీరు ● పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది ● మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



ప్రకాశం జిల్లా సింగరాయకొండ డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మంత్రి డా. స్వామి ఆకస్మిక తనిఖీలి

ప్రకాశం / సింగరాయకొండ, నవంబర్ 29 : పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా సింగరాయకొండ డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మంత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మరుగుదొడ్లు, వంటగది పరిశీలించారు. పాఠశాలలో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ..... పేద విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ. 143 కోట్లతో అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు చేశాం. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉమ్మడి జిల్లాకు ఒక వైద్యాధికారి నియమించాం. పాఠశాలలు, వసతి గృహాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు అందిస్తున్నాం. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు కలలు నెరవేర్చాలి. పేద విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# దిత్వా తుఫానుపట్ల అప్రమత్తంగా ఉండాలి




**● మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళకుండా చూడండి ● రైతుల ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలి ● రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల కలెక్టర్లతో సిఎస్ టెలికాన్ఫరెన్స్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వా' తుఫాను ప్రస్తుతం శ్రీలంక తీరంలో కారైకల్ కి 220 కి.మీలు,పుదుచ్చేరికి 330 కి.మీ,చెన్నైకి 430కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది.ఇది గంటకు 7కి.మీ వేగంతో కదులుతోంది.ఈ తుఫాను ఆదివారం తెల్లవారు జామునకు తీవ్రవాయు గుండంగా మారి తమిళనాడు,పుదుచ్చేరి,దక్షిణ కోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉంది.ఈదిత్వా తుఫాను ప్రభావంతో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.అదే విధంగా ప్రకాశం, నెల్లూరు,కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.బాపట్ల,పల్నాడు,కర్నూలు, నంద్యాల,అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. దిత్వా తుఫాను నేపథ్యంలో శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య,శ్రీసత్య సాయి,నెల్లూరు,బాపట్ల,ప్రకాశం జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను కారణంగా వచ్చే మంగళవారం వరకు మత్స్యకారులు ఎవరూ సముద్రంలోనికి చేపల వేటకు వెళ్లకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.అదే విధంగా ఆయా జిల్లాల పరిధిలోని ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండే విధంగా విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజిఎస్ ద్వారా తుఫాను సమాచారాన్ని ఎస్ఎంఎస్ లు ద్వారా తెలియజేయాలని చెప్పారు.రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకుని ధాన్యం తడవకుండా చర్యలు తీసుకునేలా రైతులను అప్రమత్తం చేయాలన్నారు.శిధిలావస్థలో ఉండే ఇళ్ళల్లోని వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి తగిన ముందుస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఎక్కడైనా చెట్లు విరిగితే వెంటనే తొలగించడం, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యుత్తు అంతరాయం జరిగితే యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరణ చర్యలు చేపట్టాలన్నారు. భారీవర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండేలా ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని సూచించారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు,హోర్డింగ్స్ వద్ద ఉండకుండా ముందుస్తు హెచ్చరికలు జారీ చేయాలని సిఎస్ విజయానంద్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్, పౌర సరఫరాల సంస్థ ఎండి ఢిల్లీ రావు,అమరావతి భారత వాతావరణ కేంద్రం డైరెక్టర్ స్టెల్లా, ఎన్డిఆర్ఎఫ్ డైరెక్టర్,జలవనరులు, రక్షిత మంచినీటి సరఫరా శాఖల ఇఎన్సిలు,ఎస్పిడిసిఎల్, సిపిడిసిఎల్ సిఎండిలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## దిత్వా దూసుకొస్తోంది

**తుఫాను నేపథ్యంలో హోం మంత్రి అనిత సమీక్ష**



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్,నవంబర్ 29: నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం సమీక్ష నిర్వహించారు. తుఫాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలన్నారు. రేపు, ఎల్లుండి ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉందని హోంమంత్రికి అధికారులు వివరించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లతో అనిత ఫోన్లో మాట్లాడారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలని ఆదేశించారు. విపత్తుల సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రందించాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు.అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. విరిగిన చెట్లు తొలగించడం , విద్యుత్తు అంతరాయం జరిగితే పునరుద్ధరణ పనులు వెంటనే జరిగేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని హోంమంత్రి సూచనలు చేశారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు, హోర్డింగ్స్ వద్ద ఉండవద్దని ప్రజలు హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు.

## సిఎస్ పదవీ కాలం 3 నెలలు పొడిగింపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు అనగా 2026 ఫిబ్రవరి 28 వరకూ పొడిగించేందుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది.వాస్తవానికి ఈనెల 30న సిఎస్ విజయానంద్ పదవీ విరమణ చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయన పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు అనగా డిశంబరు 1నుండి 2026 ఫిబ్రవరి 28వ తేదీ వరకు పోడిగిస్తూ కేంద్ర డిపార్టుమెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రైనింగ్ (డిఓపిటి) ఈమేరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది.

## కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 'కల్తీ నెయ్యి కేసు'లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కొత్తగా 12 మంది నిందితుల్ని చేర్చాలని కోర్టు ఆదేశించడంతో టీటీడీ ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. కేసు విచారణను వేగవంతం చేస్తూ, నెల్లూరు ఏసీబీ కోర్టు తాజా ఉత్తర్వులు జారీ చేసింది. కేసులో కీలక పాత్ర ఉన్నట్లు తేలడంతో 25 నుండి 36 వరకూ మొత్తం 12 మంది వ్యక్తులను నిందితుల జాబితాలో చేర్చాలని కోర్టు పోలీసులకు స్పష్టమైన మెమో జారీ చేసింది.

**కేసు నేపథ్యం**

టిటిడి ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన కల్తీ నెయ్యి సరఫరా, నాణ్యతా నిర్ధారణ, స్టోర్ లెడ్జర్‌లు, ఇన్స్పెక్షన్ రిపోర్టులలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు నమోదయ్యాయి. నాణ్యత తగ్గిన నెయ్యిని అధిక ధరలకు కొనుగోలు చేయడం, కొలతలలో తగ్గింపులు, టెండర్ ప్రక్రియలో అక్రమ ప్రభావం, టెక్నికల్ ఇన్స్పెక్షన్‌లోనూ వక్రీకరణలకు పాల్పడినట్టు దర్యాప్తులో బయటపడింది. ఈ నేపథ్యంలో నెల్లూరు ఏసీబీ కోర్టు దర్యాప్తును వేగవంతం చేస్తూ కేసులో మరిన్ని సంబంధిత బాధ్యుల్ని చేర్చాలని ఉత్తర్వులు జారీ చేసింది.

## త్వరలోనే జైలుకు దుష్ట చతుష్టయం

**● తిరుమల పరకామణి కేసుపై పట్టాభి కీలక వ్యాఖ్యలు**
**● పాలకమండలి సమావేశంలో కేసు రాజీ తీర్మానంపై కరుణాకర్ రెడ్డి పాల్గొన్న ఫోటో విడుదల**



తిరుపతి : తిరుమల పరకామణి కేసుకు సంబంధించి టీడీపీ నేత, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి కేసు రాజీ తీర్మానం జరిగిన పాలకమండలి సమావేశంలో ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పక్కన కూర్చుని ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోను ఈ సందర్భంగా పట్టాభి బయటపెట్టారు. నిజమైన దుష్ట చతుష్టయం వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, చెవిరెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలే అంటూ కామెంట్స్ చేశారు. చోరీ బయటపడిన ఏప్రిల్ 19 నుంచే ఆ కేసును నీరు గార్చటానికి వీరందరూ పూనుకున్నారని ఆరోపించారు. అందుకే కేసు పెట్టేప్పుడే 379, 381 మాత్రమే పెట్టారని.. సెక్షన్ 409ని ఉద్దేశపూర్వకంగా పెట్టలేదని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డికి, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన తిరుమల వన్ టౌన్ సీఐ కీలక పాత్ర పోషించారని ఆరోపించారు. ఏప్రిల్ 29న దొంగతనం బయటపడితే... మే 12న, మే 18న ఆస్తులు రాయించుకున్నారని... మే 30న చార్జిషీట్ వేశారన్నారు. జూన్ 19న టీటీడీ పాలకమండలి సమావేశంలో టేబుల్ అజెండాగా పెట్టారని ఆయన తెలిపారు. చార్జిషీట్ వేయక ముందే ఆస్తులు ఎలా రాయించుకుంటారని ప్రశ్నించారు. పరకామణి చోరీ వెనుక వీరు లేకపోతే... ఇంత త్వరత్వరగా ఎందుకు స్పందించారని నిలదీశారు. టీటీడీ రూల్ నెంబర్ 159 ప్రకారం ఆస్తులు రాయించుకోవాలంటే 30 రోజుల ముందు పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని... అలా ఏమీ జరగలేదని చెప్పుకొచ్చారు. టీటీడీ ఛైర్మన్‌గా భూమన కరుణాకర్ రెడ్డి అయిన వెంటనే లోక్ అదాలత్‌లో రాజీకి తీర్మానం చేశారని పట్టాభి అన్నారు. అలాగే.. భూమన కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ్ రెడ్డి ఆస్తులు 2004లో తుడా ఛైర్మన్, 2006లో టీటీడీ ఛైర్మన్ కాక ముందు ఎంత? ఆ తరువాత ఎంత అనే వివరాలను మీడియా సమావేశంలో పట్టాభి వెల్లడించారు. 2004కు ముందు రెండు చిన్న ప్లాట్లు ఉన్న భూమన కరుణాకర్ రెడ్డికి ఆ తరువాత కోట్ల రూపాయలు విలువ చేసే ఎకరాలకు ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. భూమన కరుణాకర్ రెడ్డి, అభియనయ్ రెడ్డిల ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తులు కొన్న సంవత్సరాలను చూడమంటూ మీడియాకు చూపించారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి కృషి

- మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం శిక్షణా కార్యక్రమాలు,రుణాలు, సంక్షేమ పథకాలు
- రాజకీయాలకతీతంగా అర్హులైన మహిళలందరికీ సంక్షేమ పథకాలు
- కొండపి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో త్వరలో అన్న క్యాంటీన్లు
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



సింగరాయకొండ: ప్రకాశం జిల్లా సింగరాయకొండలో ద్వాక్రా మహిళలకు మెగా రుణమేళా యూనిట్లు పంపిణీ చేసిన మంత్రి డా.స్వామి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలి ప్రకాశం / సింగరాయకొండ నవంబర్, 29 : రాష్ట్రంలో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం కొండపి నియోజకవర్గం సింగరాయకొండ కాకతీయ కన్వెన్షన్ హాల్లో డి.ఆర్.డిఏ వెలుగు ఆధ్వర్యంలో మెగా రుణమేళా మరియు యూనిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వాక్రా సంఘాలను ప్రారంభించారని ఆయన చెప్పారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో జీవించే విధంగా ముఖ్యమంత్రి అన్నిరకాల చర్యలు తీసుకున్నారని ఆయన చెప్పారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెంది యువతకుఉద్యోగ అవకాశాలు కల్పించా లని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు.రాష్ట్రంలో తల్లికి వందనం, మత్స్యకార భరోసా అమలు చేశామని ఆయన చెప్పారు. అర్హత గల ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాల అమలు చేస్తామని ఆయన చెప్పారు. కొండపి నియోజకవర్గంలో 105 కోట్ల రూపాయలమేర డిఆర్డిఏ వెలుగు ద్వారా మహిళలకు రుణాలు అందించడం జరిగిందని ఆయన చెప్పారు. కొండేపి నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులందరికి గృహాలు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. కొండేపి నియోజకవర్గంలో 45 కోట్ల రూపాయలతో ఆర్%ఐ%బి రోడ్లను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. త్వరలో పంచాయ తీరాజ్ రోడ్లను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. కొండేపి నియోజకవర్గ%శీ% అన్ని మండలాల్లో త్వరలో అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. కొండపి నియోజక వర్గంలో త్రాగునీరు, సాగునీటి సమస్యలు పరిష్క రించడానికి పాలేరుకు వెలుగొండ ప్రాజెక్ట్ కాలువ అనుసంధానం చేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. కొండేపి నియోజక వర్గానికి త్రాగునీరు, సాగునీరు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ నుమంత్రి కోరారు. ఈ సందర్భంగా కొండేపి నియోజకవర్గంలోని టంగుటూరు, సింగరాయకొండ, పొన్నలూరు మండలా లకు చెందిన స్వయం సహాయక మహిళలకు 80.35 కోట్ల రూపాయల మెగా చెక్కు ను మంత్రి అందజేశారు. టంగుటూరు, సింగరాయకొండ మండలాలకు సంబంధించిన స్వయం సహాయక సంఘాల మహిళలకు 25 కోట్ల రూపాయల మేర యూనిట్ల శాంక్షన్ లెటర్స్ ను అందజేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర మ్యారిటైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ, ఒంగోలు రెవిన్యూ డివిజన్ అధికారి లక్ష్మీప్రసన్న, తహసిల్దార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

- ఏపీలో 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడమే మాటార్గెట్..
- ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో రూ.2,300 కోట్లు జమ చేశాం : మంత్రి నాదెండ్ల మనోహర్



బాపట్ల : బాపట్ల జిల్లాలోని చెరుకు పల్లె మండలం నడింపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంది.. ప్రతి వరి గింజ బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పుకొచ్చారు. వరి ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తుంది.. రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం.. ఇప్పటికే 11 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేశాం.. ఇప్పటి వరకు 2 వేల300 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి నాదెండ్ల తెలిపారు.అలాగే, 24 గంటల్లోనే రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని మంత్రి మనోహర్ చెప్పారు. రైతుల పడ్డ కష్టానికి ప్రభుత్వం గుర్తింపు ఇస్తున్నామని పేర్కొన్నారు. సాంకేతికంగా కొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని సరి చేస్తున్నాం.. బాపట్ల జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని హామీ ఇచ్చారు. సంక్రాంతి, లేదా మార్చి వరకు కొనుగోలు చేస్తామన్నారు. ఖరీఫ్ సాగులో రైతు పండించిన ప్రతి బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

## ఒక్క డీఎస్సీని నిర్వహించని ఘనత జగన్‌దే

- కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ సెటైర్లు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటు



ఏలూరు: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క రిక్రూట్మెంట్ కూడాఈ కార్యక్రమంలో శ్రీనివాస్ వర్మ, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు శ్రీనివాస్ వర్మ.గత ఐదేళ్లలో దేశంలో ఒక్క డీఎస్సీని నిర్వహించని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసీపీ ప్రభుత్వమేనని ఎద్దేవా చేశారు. జరగలేదని విమర్శించారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో భీమవరం ఎస్ఆర్కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ వర్మ, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు శ్రీనివాస్ వర్మ.గత ఐదేళ్లలో దేశంలో ఒక్క డీఎస్సీని నిర్వహించని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసీపీ ప్రభుత్వమేనని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పెద్ద ఎత్తున పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. అనకాపల్లిలో నిర్మించబోయే ఆర్ఎస్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ద్వారా 90 వేల మంది నిరుద్యోగులకు త్వరలో ఉద్యోగాలు రానున్నాయని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు.

# కొత్త సీఎస్‌గా సాయిప్రసాద్

- 2026 మార్చిలో బాధ్యతల స్వీకరణకు అవకాశం
- ఇప్పటికే విజయాదంద్ పదవీకాలం మూడు నెలల పొడిగింపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో కీలక మార్పుగా సీనియర్ ఐఎఎస్ అధికారి జి. సాయిప్రసాద్ను నూతన ప్రధాన కార్యదర్శిగా ప్రభుత్వం నియమించింది. ఈ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులను సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ ఎస్. సురేశ్ కుమార్ జారీ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 2230 ప్రకారం జి. సాయిప్రసాద్ 2026 మార్చి ఒకటో తేదీ నుంచి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న కె. విజయానంద్ గారి పదవీకాలాన్ని ప్రభుత్వం మూడు నెలలు పొడిగిస్తూ వచ్చే సంవత్సరం మార్చి 28 వరకు కొనసాగించే అవకాశాన్ని కల్పించింది. రాష్ట్ర పరిపాలనలో నిరంతరత కొనసాగడమే కాకుండా పరిపాలనలో ఏర్పడే మార్పులను సమన్వయం చేయడానికి ఈ పొడిగింపు ఉపయుక్తమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. సాయిప్రసాద్ గారు నీటి వనరుల శాఖలో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పనిచేస్తూ ముఖ్యంగా పోలవరం ప్రాజెక్ట్ సహా రాష్ట్రంలోని పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించారు. అలాగే సీఎం కార్యాలయంలో ఎక్స్–ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా కూడా సేవలందిస్తూ పాలనలో సమగ్ర సమన్వయానికి కీలక పాత్ర పోషించారు. పరిపాలనా నిర్వహణ, విధాన రూపకల్పన, ప్రాజెక్టుల అమలు, శాఖల సమన్వయం వంటి రంగాల్లో ఆయనకు ఉన్న అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడుతుందని ప్రభుత్వం పేర్కొంది.రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావడం, పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణ, కీలక ప్రాజెక్టుల కొనసాగింపు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని సాయిప్రసాద్ నియామకం చేపట్టినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ నియామకం రాష్ట్ర పరిపాలనలో ఒక కీలక మలుపుగా నిలుస్తుందని, రాబోయే కాలంలో ప్రభుత్వం చేపట్టబోయే విస్తృత అభివృద్ధి కార్యాచరణకు ఆయన నాయకత్వం బలాన్నిచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఉర్దూ అకాడమీకి పునర్వైభవం తెస్తాం

- భాషాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా
- ఉర్దూ అకాడమీ చైర్మన్ మొహమ్మద్ ఫరూక్ షుబ్లి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఉర్దూ అకాడమీలో ఉద్యోగం చేసి జీతాలు తీసుకునే వారికి ప్రాధాన్యం ఇస్తామని, పని చేయకుండా కేవలం గౌరవ వేతనాలు, పెన్షన్ మాదిరిగా జీతాలు పొందే వారిని ఉపేక్షించబోమని ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ చైర్మన్ మొహమ్మద్ ఫరూక్ షుబ్లి స్పష్టం చేశారు. విజయవాడలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన బాధ్యతాయుతమైన చైర్మన్ పదవికి పూర్తి న్యాయం చేస్తానన్నారు. గతంలో ఏడాదిపాటు జీతాలు పెండింగ్లో ఉండేవని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో సకాలంలో ఉద్యోగులందరికీ జీతాలు అందుతున్నాయని, కాబట్టి ఉద్యోగులు తీసుకునే జీతానికి తగ్గట్టుగా పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు. తన హయాంలో ఉద్యోగులను పరిగెత్తిస్తానని, తను పని చేసిన కాలం అకాడమీ చరిత్రలో స్వర్ణ యుగంలా ఉండబోతుందని పేర్కొన్నారు. గతంలో ఎవరూ అడగలేదు కాబట్టి, పని చేయలేదని చెబితే ఊరుకునేది లేదని, ఏ విభాగంలో లేని విధంగా 159 మంది ఉద్యోగులు ఉర్దూ అకాడమీలో ఉన్నారని, వీరందరినీ సద్వినియోగం చేసుకునేలా శ్రమిస్తానని పేర్కొన్నారు. పని చేసిన వారికి గుర్తింపు కూడా అదే విధంగా లభిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం ఉర్దూ రెండో అధికార భాషగా ఉన్నందున ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసే బోర్డుల్లో ఉర్దూ వినియోగం ఉండేలా చూస్తామన్నారు. ఆయా నగరాల్లో తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో కనిపించే 'ఐ లవ్ ఆంధ్రప్రదేశ్' వంటి బోర్డులను ఉర్దూ పదాల్లో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరాన్ని బట్టి ఉర్దూ అనువాదకులను అందుబాటులో ఉంచుతామని షుబ్లి పేర్కొన్నారు. మదరసా మోడరనైజేషన్ కింద ఉర్దూ భాష అభివృద్ధికి అకాడమీ కృషి చేస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కింద ఉర్దూలో డీటీపీ నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తామని షుబ్లి వివరించారు.


## AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
| --- | --- | --- |
| (Loan A/C No.) 22660001209812, వేమ భద్రయ్య, వేమ రమాదేవి | 28-Feb-25 Rs. 9,26,330/- 24-ఫిబ్రవరి-25 నాటికి తొమ్మిది లక్షల ఇరవై ఆరు వేల మూడు వందల ముప్పై రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా మార్కాపురం రోడ్డు దర్శి వీధి తాళ్లూరు మండలం తూర్పు గంగవరం గ్రామం సోమవరప్పాడు గ్రామం S నెం 156 అసెస్‌మెంట్ నం 1979 సరిహద్దుల లోపల ఉన్న ఇల్లు మరియు స్థలం 96.8 చదరపు గజాలు లేదా 80.93 చదరపు మీటర్ల స్థలంలో 520 చదరపు అడుగుల స్థలం అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన ఇల్లు తూర్పు: పంచాయతీ బజార్, పశ్చిమం: పాలెపోగు సరస్వతి ఆస్తి, ఉత్తరం: కటకంశెట్టి గురవయ్య ఆస్తి, దక్షిణం: కోసన గురుబ్రహ్మం ఆస్తి | | |
| (Loan A/C No.) 22660001137626 & 23660001583473, పులి సుధా, పులి అంకయ్య | 28-Feb-25 Rs. 11,10,741/- 24-ఫిబ్రవరి-25 నాటికి పదకొండు లక్షల పది వేల ఏడు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా చిమకుర్తి సీనియర్ చిమకుర్తి మండలం పి నాయుడుపాలెం గ్రామ పంచాయతీ పి నాయుడుపాలెం గ్రామ సర్వే నం. 102/1 240 చదరపు గజాల విస్తీర్ణంలో డోర్ నెం. 2-63 ఆస్తి సరిహద్దుల్లో సరిహద్దులుగా ఉంది. 30 గజాల విస్తీర్ణం లేదా 240 చదరపు గజాల విస్తీర్ణం లేదా అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన 201.6 చదరపు మీటర్ల స్థలం తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: పాచా శ్రీను ఇల్లు, ఉత్తరం: పాచా చిన్న వెంకటేశ్వరలు ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్డు | | |
| (Loan A/C No.) 22660000956332 & 24660000639805, పుట్టా అంజమ్మ, పుట్టా వెంకటరావు | 30-Sep-24 Rs. 10,05,392/- 13-సెప్టెంబర్-24 నాటికి పది లక్షల ఐదు వేల మూడు వందల తొంబై రెండు రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా మార్కాపురం రోడ్డు దర్శి వీధి తాళ్లూరు మండలం తూర్పు గంగవరం గ్రామ పంచాయతీ ప్రాంతం సోమవరప్పాడు గ్రామ పంచాయతీ నం. 156 అసెస్‌మెంట్ నం. 781 ఇల్లు మరియు స్థలం సరిహద్దుల లోపల 121 చదరపు గజాలు లేదా 101.16 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న 380 చదరపు అడుగుల స్థలం, అన్ని సౌకర్యాలు మరియు సౌకర్య స్థలాలతో కూడిన ఇల్లు తూర్పు: మిలిటరీ వాలి ఆస్తి, పశ్చిమం: పుట్టా వెంకట సుబ్బయ్య ఆస్తి, ఉత్తరం: చందోలు పుల్లు రావు ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజార్ | | |
| (Loan A/C No.) 22660000878968, పుంబ యేడుకొండలు, పుంబ శివ | 04-Apr-25 Rs. 8,93,732/- 26-మార్చి-25 నాటికి ఎనిమిది లక్షల తొంబై మూడు వేల ఏడు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా చీమకుర్తి ఎస్ ఆర్ చీమకుర్తి మండలం పడమటి నాయుడుపాలెం గ్రామ పంచాయతీ పరిధి పడమటి నాయుడుపాలెం గ్రామ సర్వే నెం. 154/1 ఎసి 1-92 సెంట్ల విస్తీర్ణంలో 160 చదరపు గజాల స్థలంలో 160 చదరపు గజాల స్థలం 210 చదరపు గజాల పరిధిలో 210 గజాల స్థలం 133.8 చదరపు మీటర్ల స్థలం అన్ని పాసేజ్ మరియు సౌలభ్యం హక్కులు తూర్పు: భట్టు కోటమ్మ మరియు ఇతరుల స్థలం , పశ్చిమం: పంబ తిరుమలరావు స్థలం , ఉత్తరం: రోడ్డు , దక్షిణం: దాసరి పెద్ద జలయ్య ఇల్లు | | |
| (Loan A/C No.) 22660001144172, తొలుచూరి మహాలక్ష్మీ, తొలిచూరి చిరంజీవి | 25-Jun-24 Rs. 7,20,115/- 20-జూన్-24 నాటికి ఏడు లక్షల ఇరవై వేల నూట పదిహేను రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా మార్కాపురం ఆర్ డి దర్శి ఎస్ డి తాళ్లూరు మండలం - తూర్పు గంగవరం గ్రామం సోమవరప్పాడు గ్రామం ఎస్. నెం. 156 అసెస్‌మెంట్ నెం. 2013 ఇల్లు మరియు స్థలం. సరిహద్దుల లోపల 96.8 చదరపు గజాలు లేదా 80.93 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 300 చదరపు అడుగుల అకౌంటెంట్ ఇల్లు అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో ఉంటుంది. తూర్పు: తోలుసూరి మహాలక్ష్మి ఆస్తి, పశ్చిమం: గవల్ల వెంకటేశ్వర్లు ఆస్తి, ఉత్తరం: 12 అడుగుల వెడల్పు ప్రవేశం మరియు నిష్క్రమణకు మార్గం, దక్షిణం: కటకంశెట్టి బంగారయ్య ఆస్తి | | |
| (Loan A/C No.) 24660001069510, చెన్న హేమలత, ఉమ్మిడి మహేష్ | 28-Nov-24 Rs. 11,39,536/- 13-నవంబర్-24 నాటికి పదకొండు లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే | 24-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఐటెమ్ నెం-1 32.00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. ఇది S. No. 1435 బ్లాక్ నం. 16, డోర్ నం. 15-16-54 మున్సిపల్ వార్డ్ నం. 23 రెవెన్యూ వార్డ్ నం. 1 సమీపంలో శ్రీ శ్రీ నూకలమ్మ గుడి వీధి (కొత్తపేట) వార్డ్ నం. 3 GVMC భీమునిపట్నం 288 చదరపు అడుగుల RCC భవనంతో కూడి ఉంది. ఐటెమ్ నెం. 2లో 17.77 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. ఇది S. No. 1435 బ్లాక్ నం. 16 మున్సిపల్ వార్డ్ నం. 23 రెవెన్యూ వార్డ్ నం. 1 సమీపంలో శ్రీ శ్రీ నూకలమ్మ గుడి వీధి (కొత్తపేట) వార్డ్ నం. 3 GVMC భీమునిపట్నం RCC స్లాబ్ గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడి ఉంది. ఇది 160 చదరపు అడుగుల స్నానపు గదులతో ఉంటుంది. రెండు వస్తువులు కలిసి 49.77 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నాయి. గజాలు లేదా 448 చదరపు అడుగులు. సరిహద్దు ఈ క్రింది విధంగా ఉంది. తూర్పు:Rcc తెడ్డు పెప్పమ్మ స్లాబ్ ఇల్లు, పశ్చిమం: Rcc స్లాబ్ శ్రీ వాసుపల్లి సత్యారావు ఇల్లు, ఉత్తరం: Rcc ఇల్లు శ్రీ కాసారపు పేర్రాజుకు చెందినది, దక్షిణం: మున్సిపల్ రోడ్డు | | |
| (Loan A/C No.) 24660001069520, వసుపల్లి సూర్యకళ, వసుపల్లి సత్యారావు | 28-Nov-24 Rs. 11,39,060/- 13-నవంబర్-24 నాటికి పదకొండు లక్షల ముప్పై తొమ్మిది వేల అరవై రూపాయలు మాత్రమే | 24-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఆ 2 వస్తువులన్నీ 44.43 చదరపు గజాలు లేదా 37.32 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలం RCC పైకప్పు గల నివాస భవనం గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియాతో 340 చదరపు అడుగుల బాత్రూమ్ నిర్మించబడింది మరియు RCC పైకప్పు గల స్లాబ్ ఇల్లు పక్కనే ఉంది ప్లింత్ ఏరియాతో 60 చదరపు అడుగుల బేరింగ్ డో. నం. 15-16-54/2 టాక్స్ అసిస్టెంట్ నం. 1089001335 మరియు ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నం. 116680Boo5006805 సర్వే నం. 1435 బ్లాక్ నం. 16 వార్డ్ నం. 23 రెవెన్యూ వార్డ్ నం. 1 ద్వారా కవర్ చేయబడింది ఎగువావోటి శ్రీ శ్రీ శ్రీ నూకలమ్మ టెంపుల్ స్ట్రీట్ (కొత్తపేట) భీమునిపట్నం గ్రామం GVMC భీమిలి (జోన్-8) పరిమితుల్లో ఉంది. విశాఖపట్నం జిల్లాలోని Sro భీమునిపట్నం మొత్తం ఆస్తి ఈ క్రింది విధంగా సరిహద్దు చేయబడింది. ఐటెమ్ నంబర్ 1 ఆస్తి మొత్తం 37.77 చదరపు గజాలు లేదా 31.72 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. తోగెతార్ 13 సంవత్సరాల పాత ఆర్‌సిసి పైకప్పు నివాస భవనం గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియాతో 340 చదరపు అడుగుల బేరింగ్ డి.నెం. 15-16-54/2, టాక్స్ అసిస్టెంట్ నెం. 1089001335 మరియు ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం. : 1166806005006805 సర్వే నెం. 1435 బ్లాక్ నెం. 16 వార్డ్ నెం. 23 రెవెన్యూ వార్డ్ నెం. 1 ఎగువపేట శ్రీ శ్రీ శ్రీ నూకలమ్మ టెంపుల్ స్ట్రీట్ (కొత్తపేట) వద్ద ఉంది. భీమమునిపట్నం గ్రామం జివిఎంసి భీమిలి (జోన్-8) పరిధిలో ఉంది. విశాఖపట్నం జిల్లా Sro విశాఖపట్నం జిల్లాలో భీమునిపట్నం ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్న మొత్తం ఆస్తి తూర్పు విభాగం: 17.00 చదరపు అడుగులు లేదా 05.185 చదరపు అడుగులు సౌత్ వింగ్ : 20.00 చదరపు అడుగులు లేదా 06.10 చదరపు అడుగులు వెస్ట్ వింగ్ : 17.00 చదరపు అడుగులు లేదా 05.185 చదరపు అడుగులు ఉత్తర వింగ్: 20.00 చదరపు అడుగులు లేదా 06.10 చదరపు అడుగులు ఐటెమ్ నెం. 2 ఆస్తి మొత్తం 06.66 చదరపు అడుగులు. గజాలు కలిసి బాత్రూమ్ నిర్మించబడింది మరియు RCC పైకప్పు స్లాబ్ ఇల్లు ఒలింత్ ఏరియాతో 60 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది సర్వే నెం. 1435 బ్లాక్ నెం. 16 వార్డ్ నెం. 23 రెవెన్యూ వార్డ్ నెం. 1 ఎగువపేట శ్రీ శ్రీ శ్రీ నూకలమ్మ టెంపుల్ స్ట్రీట్ (కొత్తపేట) వద్ద ఉంది భీమునిపట్నం గ్రామం GVMC భీమి (జోన్-8) పరిమితిలో ఉంది విశాఖపట్నం జిల్లా S R O విశాఖపట్నం జిల్లాలో భీమునిపట్నం మొత్తం ఆస్తి తూర్పు విభాగం: 06.00 చ. అడుగులు లేదా 01.83 చదరపు అడుగులు సౌత్ వింగ్ : 10.00 చదరపు అడుగులు లేదా 03.05 చదరపు అడుగులు వెస్ట్ వింగ్ : 06.00 చదరపు అడుగులు లేదా 01.83 చదరపు అడుగులు ఉత్తర వింగ్ : 10.00 చదరపు అడుగులు లేదా 03.05 చదరపు అడుగులు పైన పేర్కొన్న 2 రెట్లు ఆస్తి మొత్తం విస్తీర్ణం 44.43 చదరపు గజాలు లేదా 37.32 చదరపు అడుగులు తూర్పు: ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు ఉమ్మడి హేమలతకు చెందినది, పశ్చిమం: ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు వాసుపల్లి శ్రీనివాసరావుకు చెందినది, ఉత్తరం: ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు కాసారపు పెరరాజుకు చెందినది, దక్షిణం: మున్సిపల్ సి సి రోడ్డు | | |
| (Loan A/C No.) 23250000016314, లవేటి మురళి, లవేటి లక్ష్మీ | 08-May-25 Rs. 12,42,380/- 08-మే-25 నాటికి పన్నెండు లక్షల నలభై రెండు వేల మూడు వందల ఎనభై రూపాయలు మాత్రమే | 24-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 28.125 చదరపు గజాల విస్తీర్ణం 1/4 వంతు, మొత్తం 112.5 చదరపు గజాల విస్తీర్ణం పట్టా నెం. 10 వద్ద ఉన్న వి.ఆర్. రెసిడెన్సీ రెసిడెన్షియల్ భవనంలో మూడవ అంతస్తు మొత్తం గోపాలపట్నం ప్రాంతంలో ఉంది. జివిఎంసి పరిమితులు గోపాలపట్నం స్రో సరిహద్దులో ఉంది. తూర్పు: 1) వతడ సూర్యకాంతం ఇల్లు 2) ఓపెన్ స్కై, పశ్చిమం: 1) పివిఆర్ నాయుడు ఇల్లు 2) ఓపెన్ స్కై, ఉత్తరం: 1) 25 అడుగుల రోడ్డు 2) కారిడార్ & స్టైకేస్, దక్షిణం: 1) కటడ సదైవ రావు ఇల్లు 2) ఓపెన్ స్కై | | |
| (Loan A/C No.) 24660001438856, బోను సంతోష్, రుంజల గంగ భవానీ, బోని వేనమ్మ | 11-Jun-25 Rs. 14,99,851/- 04-జూన్-25 నాటికి పద్నాలుగు లక్షల తొంబై తొమ్మిది వేల ఎనిమిది వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే | 24-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 35 చదరపు గజాల స్థలం (50 చదరపు గజాలు = 35 చదరపు గజాలు డాక్యుమెంట్ నెం. 4682/2012 ద్వారా అమ్మకానికి ఉంది) 444 చదరపు అడుగులు మరియు టైల్డ్ హౌస్ బేరింగ్ డోర్ నెం. 50-2-17తో కలిపి, VMC విశాఖపట్నం జిల్లా తూర్పు సరిహద్దులో ఉన్న రేసపువానిపాలెం గ్రామం యొక్క S. No. 40 వార్డ్ నెం. 27 పట్టా నెం. 1326 ద్వారా కప్పబడి ఉంది: ఈ ఆస్తి మరియు డోనార్ యొక్క మిగిలిన ఆస్తి మధ్య ఉమ్మడి గోడ, పశ్చిమం: మునాస జయమ్మ యొక్క Acc షీట్ హౌస్, ఉత్తరం: సిమెంట్ రోడ్, దక్షిణం: వోమ్మి అప్పారావు యొక్క డాబా హౌస్ | | |
| (Loan A/C No.) 22660000140137, గేదెల చంద్ర మౌళి, గేదెల ఉమా మహేశ్వరి | 13-Nov-24 Rs. 37,74,846/- 14-అక్టోబర్-24 నాటికి ముప్పై ఏడు లక్షల డెబ్బై నాలుగు వేల ఎనిమిది వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే | 24-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 70 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం, RCC భవనంతో కలిపి 630 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ బేరింగ్ D. నెం:9-11-7/4/2, అసిస్టెంట్ నెం. 1086127550, శివాజీ పాలెం గ్రామం వాల్టెయిర్ వార్డ్ విశాఖపట్నం సబ్ రిజిస్ట్రార్ విశాఖపట్నం జిల్లా GVMC పరిమితుల S. నెం. 47/2A9A ద్వారా కవర్ చేయబడింది. విశాఖపట్నం. తూర్పు: గోకడ లక్ష్మణ్ రావు కాంపౌండ్ వాల్, పశ్చిమం: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: యరబర్ల రామ మోహన్ రావు కాంపౌండ్ వాల్, దక్షిణం: మున్సిపల్ రోడ్డు | | |
| (Loan A/C No.) 23660002069464, మహమ్మద్ అబ్దుల్ ఫైజాన్ బేగం, మొహమ్మద్ అబ్దుల్ ఖలీం | 15-Mar-25 Rs. 10,30,882/- 24-ఫిబ్రవరి-25 నాటికి పది లక్షల ముప్పై వేల ఎనిమిది వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే | 24-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: బేరింగ్ నెం. 6261/2023 62.00 చదరపు గజాల విస్తీర్ణంలో 51.839 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలం RCC పైకప్పు గల నివాస గృహం, గ్రౌండ్ ఫ్లోర్, ప్లింత్ ఏరియాతో 100 చదరపు అడుగుల బేరింగ్ డోర్ నెం. 3-406 టాక్స్ అసిస్టెంట్ నెం. 406 ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్‌తో 1164252251000348 వద్ద ఉంది. S. నెం. 8/6 గుర్రంపాలెం గ్రామం మరియు గుర్రంపాలెం పంచాయతీ పెందుర్తి మండలం, గుర్రంపాలెం పంచాయితీ విశాఖపట్నం జిల్లా మరియు స్రో పెందుర్తి విశాఖపట్నం మరియు జిల్లా కొలతలు తూర్పు విభాగం 18.00 చదరపు అడుగులు లేదా 05.48 చదరపు అడుగులు దక్షిణ విభాగం 31.00 చదరపు అడుగులు లేదా 09.44 చదరపు అడుగులు పశ్చిమ విభాగం 18.00 చదరపు అడుగులు లేదా 05.48 చదరపు అడుగులు ఉత్తర విభాగం 31.00 చదరపు అడుగులు లేదా 09.44 చదరపు మీటర్లు తూర్పు: స్లాబ్ ఇల్లు మన్నం సత్యవతికి చెందినది, పశ్చిమం: సిసి రోడ్, ఉత్తరం: స్లాబ్ ఇల్లు కింగు శైలజకి చెందినది, దక్షిణం: స్లాబ్ ఇల్లు కలూరు భారతికి చెందినది | | |
| (Loan A/C No.) 23250000013660, జగ్గారావు గోరోసు, గోరోసు స్వాతి | 07-Mar-25 Rs. 16,85,671/- 24-ఫిబ్రవరి-25 నాటికి పదహారు లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే | 26-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 124.22 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC ఇల్లు డో. నం. 9-11 పంచాయితీ అస్తిమెంట్ నంబర్ 3799 కవర్ చేయబడింది S. నం. 321/5 వార్డు నం. 9 రామభద్రపురం గ్రామం రామభద్రపురం పంచాయతీ మండలం సాలూర్ సరో & విజినాగ్రామ్ జిల్లా తూర్పు: ఖాళీ స్థలం PF ఇతర, పశ్చిమం: ఖాళీ స్థలం గోరిల ప్రసాద్, ఉత్తరం: మడటి రమణయ్య భూమి, దక్షిణం: రాస్తా C C రోడ్డు | | |
| (Loan A/C No.) 23660002055121, రౌతు ఈశ్వర రావు, రౌతు వెంకట లక్ష్మీ | 25-Feb-25 Rs. 8,49,960/- 24-ఫిబ్రవరి-25 నాటికి ఎనిమిది లక్షల నలభై తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై రూపాయలు మాత్రమే | 26-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఆ భూమి మరియు భవనం యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్, రామభద్రపురం మండలం, బుసాయవలస గ్రామం & పోస్ట్ వద్ద ఉంది. విజయనగరం జిల్లా, S.No.23లో ఉంది, 43.33 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి, స్తంభం వైశాల్యం 390 చదరపు అడుగులు మరియు కొలత తూర్పు నుండి పడమర: 7.5 అడుగులు & ఉత్తరం నుండి దక్షిణం: 52 అడుగులు మొత్తం 43.33 చదరపు గజాలు. పైన పేర్కొన్న ఆస్తులు విజయనగరం రిజిస్ట్రేషన్ జిల్లాలో మరియు గజపతినగరం రిజిస్ట్రేషన్ ఉప జిల్లాలో ఉన్నాయి. సాక్షిలో ఇక్కడ రుణగ్రహీతలు టైటిల్ డీడ్‌ల డిపాజిట్ మెమోరాండంను అమలు చేసి, పైన మొదట వ్రాసిన రోజు, నెల మరియు సంవత్సరంలో సంతకం చేశారు. తూర్పు: RCC ఒమ్మిరెడ్డి లక్ష్మణ ఇల్లు, పశ్చిమం: RCC దాసరి పైడిరాజు ఇల్లు, ఉత్తరం: CC రోడ్, దక్షిణం: Rcc రౌతు సింహాచలం ఇల్లు | | |
| (Loan A/C No.) 23630000060645, ముగడ పంచముఖేశ్వరరావు, ముగడ వెంకటరమణ | 28-May-25 Rs. 6,87,810/- 27-మే-25 నాటికి ఆరు లక్షల ఎనభై ఏడు వేల ఎనిమిది వందల పది రూపాయలు మాత్రమే | 26-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 13-06-2023 తేదీతో రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ కింద, బేరింగ్ డాక్యుమెంట్ రిస్ట్రేషన్ నం. 2729/2023, 388.88 చదరపు గజాలు లేదా 832.50 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి స్లాబ్ హౌస్, పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు మునిసిపాలిటీ, సాలూరు గ్రామంలోని సర్వే నెం. 82 భాగం ద్వారా కప్పబడి ఉంది. తూర్పు: కూర్మరాజుపేట గ్రామానికి వెళ్లే రోడ్డు, పశ్చిమం: ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు బట్టి రామమ్మకు చెందినది, ఉత్తరం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: కూర్మరాజుపేట గ్రామానికి వెళ్లే రోడ్డు | | |
| (Loan A/C No.) 24660000527046, గెడ్డ గౌరీనాయుడు, కామందుల దేవి | 11-Jun-25 Rs. 6,28,482/- 04-జూన్-25 నాటికి ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే | 26-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: విజయనగరం జిల్లా. గజపతినగరం మండలం గజపతినగరం Sro సీతారాంపురం గ్రామ పంచాయతీ సీతారాంపురం గ్రామ రెవెన్యూ గ్రామఖాతం సర్వే నంబర్ 79 పంచాయతీ అసెస్‌మెంట్ నంబర్ 318 ఖాళీ స్థలం 43.55 చ. Rcc స్లాబ్ హౌస్‌లో గజాలు 392 చదరపు. అడుగులు తూర్పు: గెడ్డ తత్తినాయుడు స్లాబెడ్ హౌస్, పశ్చిమం: బడిగంటి నారాయణమ్మ టైల్డ్ హౌస్, ఉత్తరం: గెడ్డ చిన్నయ్య Rcc ఇల్లు, దక్షిణం: దాత ఖాళీ స్థలం మరియు CC రోడ్ | | |
| (Loan A/C No.) 23660001693206, తెండు శేఖర్, తెండు సంయుక్త | 04-Apr-25 Rs. 9,81,703/- 26-మార్చి-25 నాటికి తొమ్మిది లక్షల ఎనభై ఒక్క వేల ఏడు వందల మూడు రూపాయలు మాత్రమే | 26-Nov-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: విజయనగరం రోడ్డు సర్వే నెం. 333.4A పశ్చిమ వరుసలో డోర్ నెం. 3-139 వార్డ్ నెం. 3 రామభద్రపురం గ్రామం మరియు పంచాయతీ మరియు మండలం విజయనగరం జిల్లా సాలూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా కింది కొలతలు మరియు సరిహద్దులను కలిగి ఉంది. కొలతలు: తూర్పు నుండి పడమర 21 అడుగులు (6.40 మీటర్లు) ఉత్తరం నుండి దక్షిణం 55 అడుగులు (16.77 మీటర్లు) మొత్తం విస్తీర్ణం 128.33 చదరపు గజాలు (107.32 చదరపు మీటర్లు) తూర్పు: ఖాళీ స్థలం పెదిరెడ్ల శ్రీనుకు చెందినది, పశ్చిమం: బోలపురెడ్డి దశరథ స్లాబ్ ఇల్లు, ఉత్తరం: చప్ప సూర్యనారాయణ స్లాబ్ ఇల్లు, దక్షిణం: 12 అడుగులు రాస్తా | | |

తేది : 29/11/2025
స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

సూర్య
విజయవాడ
ఆదివారం
30 నవంబర్ 2025


# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## పుతిన్ పర్యటనతో రక్షణ బంధం

భారతదేశం, రష్యా మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసే లక్ష్యంతో, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ నెలలో భారతదేశంలో పర్యటించనున్నారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు అత్యంత కీలకమైనదిగా భావిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచ భౌగోళిక-రాజకీయ పరిస్థితులు క్లిష్టంగా ఉన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా రక్షణ రంగంలో ద్వైపాక్షిక సహకారంపై ఇరువురు నేతలు దృష్టి సారించనున్నారు. సాంప్రదాయకంగా రష్యానే భారతదేశానికి ప్రధాన ఆయుధ సరఫరాదారుగా ఉన్నందున, ఈ పర్యటనలో అనేక కీలకమైన రక్షణ ఒప్పందాలు ఖరారయ్యే అవకాశం ఉంది.

ఈ పర్యటనలో భారతదేశం దృష్టి సారించే ప్రధాన అంశాలలో రష్యా నుంచి అధునాతన క్షిపణి రక్షణ వ్యవస్థల కొనుగోలు ఒకటి. ఇప్పటికే రష్యా నుంచి భారత్ ఎస్ -400 'ట్రయంఫ్' ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్స్‌ను విజయవంతంగా కొనుగోలు చేసి, వాటిని మోహరించడం ప్రారంభించింది. ఈ వ్యవస్థ పాకిస్తాన్, చైనాల వైపు నుంచి వచ్చే వైమానిక బెదిరింపుల నుంచి దేశానికి బలమైన రక్షణను అందిస్తోంది. పుతిన్ పర్యటన సందర్భంగా, మిగిలిన ఎస్-400 వ్యవస్థల సరఫరాలో వేగం పెంచడం, అలాగే వాటి నిర్వహణ, విడిభాగాల సరఫరాకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంపై చర్చ జరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా, భారతదేశం రష్యా నుంచి మరింత అత్యాధునికమైన ఎస్-500 'ప్రొమెథియస్' ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ లేదా దాని సాంకేతికతను పొందడం గురించి కూడా చర్చించే అవకాశం ఉంది. ఎస్-500 అనేది అంతరిక్ష దాడులను కూడా ఎదుర్కోగల సామర్థ్యం ఉన్న, ఎస్-400 కంటే చాలా మెరుగైన తరం వ్యవస్థ.

ఎస్-400, ఎస్-500 వ్యవస్థలే కాకుండా, ఇరు దేశాల మధ్య నౌకాదళం, వాయుసేనలకు సంబంధించిన ఇతర రక్షణ పరికరాల కొనుగోళ్లపై కూడా చర్చలు జరగవచ్చు. ఇందులో అత్యాధునిక యుద్ధ విమానాల కొనుగోలు, ఇప్పటికే ఉన్న యుద్ధ విమానాలను ఆధునీకరించడం, సాంకేతికత బదిలీ, మరియు ఉమ్మడి ఉత్పత్తి వంటి అంశాలు ఉంటాయి. రక్షణ పరికరాలను భారత్‌లోనే 'మేక్ ఇన్ ఇండియా' చొరవ కింద ఉమ్మడిగా తయారు చేయడానికి సంబంధించిన ఒప్పందాలు కూడా కుదిరే అవకాశం ఉంది. ఈ తరహా సహకారం భారతదేశానికి కేవలం ఆయుధాలు మాత్రమే కాకుండా, వాటిని స్వయంగా తయారు చేయగలిగే సాంకేతిక సామర్థ్యాన్ని (టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్) కూడా అందిస్తుంది.

మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, ఆయుధాల సరఫరాకు సంబంధించి చెల్లింపుల విషయంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడం. ఉక్రెయిన్ సంక్షోభం తర్వాత రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించడం వలన, డాలర్‌కు బదులుగా రూబుల్-రూపాయి రూపంలో చెల్లింపుల విధానాన్ని మరింత సులభతరం చేసేందుకు ఇరు దేశాలు ఒక కొత్త ఆర్థిక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకోవచ్చు. ఈ పర్యటన కేవలం రక్షణకు మాత్రమే పరిమితం కాకుండా, ఇంధన రంగం (ముఖ్యంగా చమురు, గ్యాస్), అణు ఇంధనం, అంతరిక్ష పరిశోధన మరియు వాణిజ్య భాగస్వామ్యాల విస్తరణకు కూడా వేదిక కానుంది. ఈ సమావేశం ద్వారా, భారతదేశం తన రక్షణ అవసరాలను తీర్చుకోవడంతో పాటు, ప్రపంచ వేదికపై తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని నిలబెట్టుకోగలుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ పర్యటన కేవలం ఆయుధాల కొనుగోలుకు మాత్రమే కాకుండా, భారతదేశానికి భవిష్యత్తులో ఎదురయ్యే రక్షణ సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలు కల్పించే వ్యూహాత్మక సహకారానికి దారితీస్తుంది. ఉదాహరణకు, రష్యా నుంచి భారతదేశం అణు జలాంతర్గాముల లీజింగ్‌ను పొందే ఒప్పందాలను పొడిగించడం లేదా మరింత ఆధునిక జలాంతర్గామి తరగతిని అద్దెకు తీసుకునేందుకు చర్చిస్తోంది. ఈ అణు జలాంతర్గాములు భారత నౌకాదళానికి కీలకమైన సామర్థ్యాలను అందిస్తాయి. అంతేకాక, భారత వైమానిక దళానికి వెన్నెముకగా ఉన్న సుఖోయ్ (%వం% యు -30 ఎం కె ఐ ) మరియు మిగ్ ఫైటర్ జెట్‌ల విడిభాగాలు, మరమ్మతులు మరియు వాటి సాంకేతిక మద్దతు సరఫరాలో జాప్యాన్ని తగ్గించడంపై ఇరువురు అగ్రనేతలు దృష్టి సారించనున్నారు. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యా ఆయుధ పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లు, భారతదేశానికి విడిభాగాల సరఫరాలో అంతరాయం కలిగించకుండా చూడటం ఈ చర్చల్లో ప్రధాన ఎజెండాగా ఉంది. ఇదిలా ఉండగా, చైనా ఆక్రమణను ఎదుర్కొనేందుకు సరిహద్దుల్లో వ్యూహాత్మక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి అవసరమైన అధునాతన క్షిపణులు, యుద్ధ ట్యాంకులు మరియు ఇతర సైనిక వాహనాలను సత్వరంగా సరఫరా చేసే అంశంపై కూడా ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. ఈ పరికరాలలో టీ-90 భీష్మ ట్యాంకుల ఉత్పత్తిని వేగవంతం చేయడం మరియు కొత్త తరం ఆయుధ వ్యవస్థలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడి పరిశోధన, అభివృద్ధిప్రాజెక్టులను ప్రారంభించడం వంటివి ఉన్నాయి. రష్యా నుంచి పొందుతున్న రక్షణ సాంకేతికతను భారత ప్రైవేట్ రంగ సంస్థలు ఉపయోగించుకునేందుకు వీలు కల్పించడం ద్వారా, భారతదేశం రక్షణ ఉత్పాదక రంగంలో స్వావలంబన సాధించాలనే లక్ష్యాన్ని బలోపేతం చేసుకోవాలని చూస్తోంది. అంతర్జాతీయ వేదికలపై, ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి మరియు బ్రిక్స్ వంటి బహుపాక్షిక వేదికలలో ఇరు దేశాలు తమ సహకారాన్ని పెంచుకోవడానికి కూడా ఈ పర్యటన దోహదపడుతుంది. రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించినప్పటికీ, భారతదేశం తటస్థ వైఖరిని కొనసాగిస్తూ రష్యాతో తన సంబంధాలను కొనసాగించడం అంతర్జాతీయ సమాజంలో భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని స్పష్టం చేస్తుంది. మొత్తంగా, పుతిన్ పర్యటన భారతదేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత పటిష్టం చేయడమే కాకుండా, పెరుగుతున్న ప్రపంచ రాజకీయ అనిశ్చితి మధ్య తమ దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి మరింత విశ్వాసాన్ని, స్థిరత్వాన్ని అందించడానికి ఉపయోగపడుతుంది. పుతిన్ పర్యటన భారతదేశానికి బహుముఖ ప్రయోజనాలను చేకూర్చనుంది. రక్షణ రంగంలో ఎస్ -400 వ్యవస్థల డెలివరీ వేగవంతం కావడం, ఎస్ -500 వ్యవస్థలను ఉమ్మడిగా తయారు చేసే ప్రతిపాదన, మరియు ఎస్ యు -57 వంటి అత్యాధునిక సాంకేతికత బదిలీ వంటి అంశాలు భారత రక్షణ సామర్థ్యాన్ని పటిష్టం చేస్తాయి. అంతేకాకుండా, ఆయుధాల సరఫరా చెల్లింపుల కోసం రూపాయి-రూబుల్ లావాదేవీల విధానాన్ని సులభతరం చేయడం ద్వారా పశ్చిమ దేశాల ఆంక్షల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. ఈ పర్యటన కేవలం రక్షణకు మాత్రమే పరిమితం కాకుండా, ఇంధన రంగం (ముఖ్యంగా చమురు, గ్యాస్), అణు ఇంధనం మరియు అంతరిక్ష పరిశోధన వంటి రంగాలలో కూడా సహకారాన్ని పెంచుతుంది. ప్రపంచ రాజకీయ అనిశ్చితి మధ్య, రష్యాతో తన చారిత్రక సంబంధాలను కొనసాగించడం ద్వారా, భారతదేశం తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని గట్టిగా నిలబెట్టుకోగలుగుతుంది. ఈ శిఖరాగ్ర సమావేశం, రెండు దేశాల భాగస్వామ్యానికి కొత్త దిశానిర్దేశం చేసి, భవిష్యత్తు సవాళ్లను కలిసి ఎదుర్కోవడానికి బలమైన వేదికను నిర్మిస్తుందని చెప్పవచ్చు.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**

**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## మావోయిస్టుల సిద్ధాంతాలు- వ్యవస్థీకృత నేరాలు



- ఆధునిక సాంకేతిక యుగంలోనూ సాగుతున్న వైనం
- అటవీ సంపదకు రక్షణ, ఆదివాసీలకు అండగా ఉద్యమాలు
- గ్లోబలైజేషన్ లోకి తేవాలనుకునే స్వార్థపూరిత ఆలోచనలకు దూరం.
- ఒకప్పుడు వ్యవస్థీకృత నేరాలపై మావోయిస్టులు యుద్ధం
- నేడు గ్లోబల్ మార్కెట్ తో ఆదివాసీలను ముడి పెట్టాలనుకోవడం ఘోరం

పట్ట. హరి ప్రసాద్
8790 84 3009

మావోయిస్టు అంటే... కొనసాగుతున్న ఆధునిక సాంకేతిక యుగంలో దాని అర్థం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.. వ్యవస్థలో జరిగే లోపాలను సరిదిద్దే సిద్ధాంతాలను అనుసరించే కార్యకర్త. ఈ మావో సిద్ధాంతం చైనా నుంచి వచ్చి భారత్ లో కమ్యూనిస్టుగా, నక్సలైట్స్ గా బలపడింది. వీరు సిద్ధాంతాన్ని మోసి వ్యవస్థలోకి బలంగా తీసుకువెళ్లే కార్యకర్తలు. సాయుధ తిరుగుబాటు, సామూహిక సమీకరణ, వ్యూహాత్మక పొత్తులు, ప్రచారంతో కొనసాగే విధానం. మన దేశంలో మావోయిజం.. నక్సలైట్ ఉద్యమాలకు దగ్గరా ఉంటుంది.

మన దేశంలో మావోయిస్టులు అటవీ సంపదకు రక్షణ, ఆదివాసీలకు అండగా ఉండటంలో ప్రాముఖ్యులు. వ్యవస్థలో జీవన విధానంపై, బడుగు, పేదలపై నేరాలు అరికట్టేందుకు ఎక్కువగా మావోయిస్టులు పనిచేస్తుంటారని అటవీ జాతుల అపారమైన నమ్మకం. సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ముందుకెళ్లడంలో ధైర్య సాహసాలు చేస్తున్నారంటే దానికి మూలం మావోయిస్టులే. నాణ్యమైన పకృతి పరివార్ నుంచి గ్లోబల్ సొసైటీలోకి వచ్చి జీవించడం అటవీ జాతులు, ఆదివాసీలకు సాధ్యం కానిదే. వాళ్ల అవసరాలు, జీవనం అడవితో ముడిపడే ఉంటుంది. తరతరాలు సంపదను రక్షించుకోవడమే తప్పితే దాన్ని సంపాదించుకోవడం గ్లోబలైజేషన్ లోకి తేవాలనుకునే స్వార్థపూరిత ఆలోచనలకు దూరం. కాగా నేరంగా భావిస్తారు. అలాంటి ఆదివాసీలను గ్లోబల్ మార్కెట్ తో ముడి పెట్టాలనుకోవడం సరికాదు. అలాంటి జీవనాన్ని ముందుకు తీసుకెళ్లడము మావో యిస్టు సిద్ధాంతాలు భాగమే. అయితే మావోయిస్టులో నమ్ముకున్న సిద్ధాంతాల ప్రభావం ... వ్యవస్థలో జరిగి నటువంటి నేరాలు, పేదలపై అరాచక ధోరణలపై మండి వ్యతిరేకంగా పుట్టు కొచ్చే పకృతి ప్రక్రియే మావోయిస్టు, నక్సలైట్ గా పరిగణించి... యువత, ప్రభావిత వ్యక్తులు ఆకర్షితులయ్యావారు. వ్యవస్థలో నేరాలకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం, మార్పు కోసం ప్రణాళికలు వేసుకొని వ్యవస్థకు, సమాజా నికి దూరంగా ఉంటూ ఒక రకంగా పరిష్కార మార్గం కనిపెట్టుకునే వాళ్ళు. అడవిలో ఉన్న మావోయిస్టులో సిద్ధాంతానికి కట్టుబడి అపారమైన నమ్మకంతో కొన్ని మాసాలకు గురైన అవకాశాలు ఉన్నాయి. మావోయిస్టు సిద్ధాంతాన్ని దైవంగా భావించే ఆదివాసీలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి.

ప్రస్తుతం మావోయిస్టులకు కాలం కలిసి రాలేదు. యువత ను ఆకర్షించి బలగాన్ని తయారు చేసుకోవడంలో విఫలం కనిపిస్తోంది. వ్యవస్థీకృత నేరాలపై యుద్ధం చేయాల్సిన మావోయిస్టులు ఇప్పుడు మావోయిస్టు సిద్ధాంతాలపైనే యుద్ధం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. సాధారణంగా పేదరికం నుంచి వచ్చిన యువత విద్య విషయంలోనూ, ఆర్థికపరమైన విషయంలోనూ, మానవతా విషయంలోనూ అన్యాయానికి గురైతే... పరిష్కార మార్గంగా మావోయిస్టులుగా, నక్సలైట్స్ గా ఆకర్షితులై ఉండేవాళ్ళు. కానీ ఇప్పుడు ఆర్థిక బలం కోసం పాటుపడాలనే ఆలోచననే పదిలంగా పెట్టుకున్న పరిస్థితి. అడవిలో సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న మావోయిస్టులు అడవి నుంచి పోరాటం కొనసాగిస్తూ ఉంటే... మరో పక్క సిద్ధాంతాలను మోసుకెళ్లాల్సిన కార్యకర్తలు.. ఆర్థిక స్థితిని, సౌకర్యాలను, సంపన్న జీవనాన్ని అనుభవిస్తున్నారు. అనేక పదవుల్లో కొనసాగుతున్నారు. అడవుల్లో నిజమైన నక్సల్స్ పోరాటంతో సతమతమవుతుంటే అర్బన్ నక్సలైట్లుగా చలామణి అవుతున్న కొందరు సిద్ధాంతాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. అందుపుచ్చుకుంటున్నా ఆధునిక టెక్నాలజీ యుగంలో మావోయిస్టులు అడవి లోనే ఉంటూ దోపిడీ వ్యవస్థపై యుద్ధం చేయాలని అంటే ప్రస్తుత పరిస్థితుల్లో కష్టమే. పైగా మావోయిజం బలహీనతను పసిగట్టిన ఆయా ప్రభుత్వాలు లక్ష్యంగా చేసుకుంటున్నారు. మావోయిస్టులుగా చేరిన యువత సరైన దృక్పథం తో ముందుకెళ్ల కపోవడం, సిద్ధాంతంలోని నిలకడతనాన్ని గమనించకపోవడం మావోయిస్టులకు ఎదురుదెబ్బనే చెప్పాలి. మావోయిస్టులు అడవిని వీడి... జనం లోనికి వచ్చి ప్రత్యక్షంగా పోరాటాన్ని ప్రదర్శించినట్లయితే... సిద్ధాంతాన్ని నిల బెట్టుకోవాల్సిన వాళ్ళు అవుతారు. మరో మారు యువతకు ఆకర్షితులుగా ఉంటారు.

ప్రస్తుతం యువత మావోయిస్టులుగా నక్సలైట్లుగా చలామణి అవ్వాలని ఉద్దేశంలో ఉండటం లేదు. ఆర్థికంగా సంపాదనను పెంచుకోవాలన్న తపన బలంగా పెట్టుకుంటున్నారు. మానవతా దృక్పథాన్ని సైతం తాకట్టు పెట్టినా సరే ఆర్థిక నేరానికి దగ్గరవుతున్నారు. సిద్ధాంతానికి ఉన్న బలం వ్యవస్థలోని ఆర్థిక నేరంతో పోటీపడే బలం లేకుండా ఉంది. మరోవైపు కేంద్రం 2026 మార్చి నాటికి మావోయిస్టులను అంతం చేస్తామని బహిరంగ ప్రకటన చేస్తోంది. ఇప్పటివరకు కొందరిని అనుమానాస్పద ఎన్కౌంటర్లతో మట్టుపెట్టినా... అందులో అమాయకమైన ప్రాణాలు ఎన్నో ఉన్నాయి. వాళ్ళెవ్వరూ మావోయిస్టులు కారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం వెనుక ఆంతర్యం మాత్రం మావోయిజం ఏమాత్రం కాదు. ఆదివాసులను అడవికి దూరం చేయాలనే లక్ష్యమే ప్రథమంగా ఉంది. మావోయిస్టుల పేరుతో ఆదివాసీలకు ఉన్న ధైర్యాన్ని నిర్వీర్యం చేసేలా పన్నాగాలు రచిస్తున్నారు. పేరుకు మాత్రం మావోయిజమే కానీ... అటవీ సంపదను కార్పొరేట్లకు దగ్గర చేసేందుకు ఆదివాసీలను టార్గెట్ చేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను టార్గెట్ చేస్తున్న కేంద్రం.... ఆదివాసీలు, మావోల మధ్య పరోక్ష యుద్ధం చేయిస్తోంది.

అనుమానాస్పద ఎన్కౌంటర్లలో ఒక పక్క రాలిపో తుంటే.. మరోపక్క మావోయిస్టు సిద్ధాంతాన్ని నమ్ముకున్న ఆదివాసీలతోనే మావోయిస్టుల జాడను దొరకపట్టే పన్నాగాలను ప్రయోగిస్తోంది. అవసరమైన చోట ఆదివాసీ అమాయకులనే మావోయిస్టులుగా చిత్రీకరిస్తోంది. కేంద్రం నిజమైన లక్ష్యం కార్పొరేట్లకు భూములను కట్టబెట్టి ఇవ్వడం.. దీనికోసం అటవీ ప్రాంత ఏరియాలను లక్ష్యంగా చేసుకొని అక్కడ జీవన విధాన మూలాలు గుర్తించి ఓ అడుగు ముందుకేస్తోంది. అడగని స్వాధీనం చేసుకుని భూములను కట్టబెట్టాలి అంటే ప్రజానీకాన్ని తరలించాల్సిందే... అలా చేయాలి అంటే మూలమైన మావోయిస్టు సిద్ధాంతాన్ని నిర్వీర్యంచేయాల్సిందే

అందుకే పలు రకాల ఆపరేషన్ల పేరుతో అమాయకులను ఆదివాసీలను టార్గెట్ చేస్తోంది కేంద్రం. మావోయిస్టులు తమ నాణ్యమైన సిద్ధాంతంలోకి చచ్చుకుచ్చిన నాసి రకపు ఆలోచనలను పసిగట్టి... సిద్ధాంతాన్ని మోసే కార్యకర్తల జీవన విధానా లను గమనించి... స్వయంగా జనంలోకి రావాల్సిందే. ఆర్థిక, వ్యవస్థీకృత నేరాలు, లోపాలపై ప్రత్యక్షంగా పోరాటం చేస్తే ప్రస్తుత యుగంలో మావోయి స్టుల మనుగడ ఉంటుంది. దేశంలో దూసుకునేందుకు వచ్చిన బ్రిటిష్ వాళ్లపై చేసే పోరాటం, కాకతీయ, నిజాం పాలనపై చేసే పోరాటం మాదిరి కేంద్రం కొమ్ముకోస్తున్న ప్రధాని అంబానీలపై మావోయిస్టుల ప్రత్యక్ష యుద్ధం చేయాలి. అప్పుడే సమ సమాజంలో యువత, ఇతర వ్యక్తులను తమ వైపు ఆకర్షితులను చేసుకునే ఛాన్స్ ఉంటుంది.

## అజేయ ఆర్థిక శక్తితో 'తెలంగాణ రైజింగ్ 2047'




తేజస్వి
హైదరాబాద్

- 2047 నాటికి %వి%3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చాలని లక్ష్యం
- అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించి విప్లవాత్మక మార్పులు అత్యంత కీలకం
- పరిశ్రమలు, విద్యా సంస్థలు మరియు పౌరులందరి భాగస్వామ్యంతోనే సాకారం
- స్థూల దేశీయోత్పత్తి వృద్ధిలో కీలకపాత్ర వహించే రంగాలపై ప్రభుత్వం దృష్టి
- ఐటీ పరిశ్రమలను విస్తరించడానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి

(నిన్నటి సంచిక తరువాయి)

పెద్ద సంస్థలతో పాటు, రక్షణ మరియు ఏరోస్పేస్ ఉత్పత్తులకు అవసరమైన చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించాలి. ఈ చిన్న పరిశ్రమలు పెద్ద తయారీ సంస్థలకు కీలకమైన విడిభాగాలను సరఫరా చేసే అనుబంధ కేంద్రాలుగా పనిచేయడానికి మద్దతు ఇవ్వాలి. ఇందుకోసం ప్రత్యేక వ్యాపార భాగస్వామ్య వేదికలను ఏర్పాటు చేయాలి. ఈ హై-టెక్ రంగాలకు అవసరమైన నిపుణులను తయారు చేయడానికి, ఇంజనీరింగ్ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో ఏరోస్పేస్ టెక్నాలజీ మరియు రక్షణ వ్యవస్థలపై ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టాలి. పరిశ్రమల భాగస్వామ్యంతో యువతకు అడ్వాన్స్ శిక్షణ ఇవ్వడం ద్వారా, ఈ కీలక రంగాల అవసరాలను తీర్చగలిగే సమర్థవంతమైన మానవ వనరులను అభివృద్ధి చేయవచ్చు. ఈ చర్యలన్నీ 2047 నాటికి తెలంగాణను దేశంలోనే ప్రముఖ రక్షణ మరియు ఏరోస్పేస్ హబ్గా మారుస్తాయి.

**మూలధన వ్యయం - మౌలిక సదుపాయాలు** $3 ట్రిలియన్ ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోవడంలో మూలధన వ్యయం యొక్క పాత్ర అత్యంత కీలకం , దీనిని ప్రభుత్వం వ్యూహాత్మకంగా పెంచాలి. అధిక మూలధన వ్యయం అనేది కేవలం నిర్మాణాలకు సంబంధించినది కాదుబీ ఇది రాష్ట్ర భవిష్యత్తు ఉత్పత్తి సామర్థ్యాన్ని మరియు ఆర్థిక వృద్ధి రేటును పెంచే ప్రధాన పెట్టుబడి. ఈ వ్యయాన్ని పెంచడం ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలు, మెరుగైన ఉపాధి మరియు జీవన ప్రమాణాలు సాధ్యమవుతాయి. ముఖ్యంగా రవాణా నెట్వర్క్‌ను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలి. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రోడ్లు, ఆధునిక రైల్వే నెట్వర్క్, మరియు ఉన్న విమానాశ్రయాల సామర్థ్యాన్ని పెంచడం, కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు అవసరం. ఈ మెరుగైన రవాణా మౌలిక సదుపాయాలు పారిశ్రామిక ఉత్పత్తుల రవాణాను వేగవంతం చేసి, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తాయి. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలను వేగంగా అనుసంధానించడం ఆర్థిక కార్యకలాపాలను పెంచుతుంది. సుస్థిరత లక్ష్యాలతో కూడిన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి. గ్రీన్ ఎనర్జీ మరియు పునరుత్పాదక ఇంధన వనరులలో పెట్టుబడులు పెట్టడం ద్వారా పరిశ్రమలకు నిరంతరాయంగా మరియు పర్యావరణ అనుకూలమైన విద్యుత్ సరఫరాను అందించవచ్చు. అలాగే, నీటి పారుదల ప్రాజెక్టులు మరియు పట్టణ అభివృద్ధి ప్రాజెక్టులలో ఆధునిక సాంకేతికతలను ఉపయోగించడం ద్వారా వనరుల వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి. పెట్టుబడిదారులకు మూలధన వ్యయం యొక్క పూర్తి ప్రయోజనాలు చేరాలంటే, భూసేకరణ మరియు అనుమతుల ప్రక్రియను డిజిటలైజ్ చేయాలి. ఒకే విండో పద్ధతిని మరింత పటిష్టం చేయడం ద్వారా, పరిశ్రమల స్థాపనకు పట్టే సమయాన్ని గణనీయంగా తగ్గించాలి. ఈ విధంగా, పెరిగిన మూలధన వ్యయం ద్వారా ఏర్పడిన మెరుగైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి, తెలంగాణ %వి%3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి శక్తినిస్తాయి.

**మౌలిక సదుపాయాలు-ప్రాజెక్టులు:** 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యాలను చేరుకోవడానికి రాష్ట్రంలోని భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు అత్యంత కీలకమైన పాత్ర పోషించబోతున్నాయి. ఈ ప్రాజెక్టులలో ముఖ్యంగా ప్రాంతీయ రింగ్ రోడ్డు, ఇప్పటికే ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయాలు ఆర్థిక వృద్ధికి అవసరమైన రవాణా శక్తిని అందిస్తాయి. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారానే పారిశ్రామిక విస్తరణ సాధ్యమవుతుంది మరియు పెట్టుబడులు రాష్ట్రంలోకి సులభంగా తరలివస్తాయి. ఔటర్ రింగ్ రోడ్డు ఇప్పటికే హైదరాబాద్ నగరంలోని ట్రాఫిక్ను క్రమబద్ధీకరించడంలో మరియు నగరానికి చుట్టూ ఉన్న ఐటీ, ఫార్మా, మరియు పారిశ్రామిక క్లస్టర్లను అనుసంధానించడంలో అద్భుతంగా పనిచేస్తోంది. ఓ.ఆర్.ఆర్. వెంట అభివృద్ధి చెందిన బయోటెక్ పార్కులు, ఐటీ కారిడార్లు మరియు లాజిస్టిక్స్ కేంద్రాలు కేవలం నగరానికి మాత్రమే కాకుండా, దేశానికే ఆర్థిక శక్తిగా మారాయి. ఈ రింగ్ రోడ్డు పరిశ్రమలకు వేగవంతమైన రవాణా సౌకర్యాన్ని కల్పించడం ద్వారా ఉత్పత్తి సమయాన్ని తగ్గిస్తుంది మరియు అంతర్జాతీయ ఎగుమతుల కోసం విమానాశ్రయానికి సరుకులను చేర్చడంలో కీలకమైన లింక్గా పనిచేస్తుంది. ఈ ఓ.ఆర్.ఆర్. విజయవంతమైన నమూనాను అనుసరించి, రాష్ట్ర ఆర్థిక వృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రాంతీయ రింగ్ రోడ్డు ఆవశ్యకత ఏర్పడింది. రీజినల్ రింగ్ రోడ్డు అనేది హైదరాబాద్ను దాటి, చుట్టూ ఉన్న జిల్లా కేంద్రాలను, పారిశ్రామిక నగరాలను కలుపుతూ విస్తరించబోయే భారీ ప్రాజెక్టు. ఈ ఆర్.ఆర్.ఆర్. నిర్మాణం పూర్తయితే, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ వంటి ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలను ఆకర్షించే అవకాశం ఏర్పడుతుంది. ఇది కేవలం రవాణా మార్గం మాత్రమే కాదు, దీని చుట్టూ కొత్త ఆర్థిక కారిడార్లు ఏర్పడతాయి. ఈ కారి డార్లలో ఫార్మా, రక్షణ, మరియు తయారీ రంగాలకు సంబంధించిన కొత్త పారిశ్రామిక పార్కులు, లాజిస్టిక్స్ హబ్లు మరియు వేర్హౌస్లను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సమాన ఆర్థిక వృద్ధిని సాధించవచ్చు. ఆర్.ఆర్.ఆర్. యొక్క వ్యూహాత్మక స్థానం, దేశంలోని ఇతర ప్రధాన నగరాల నుండి సరుకుల రవాణాను వేగవంతం చేస్తుంది. రీజినల్ రింగ్ రోడ్డు పూర్తి చేయడం వలన భూముల విలువలు పెరుగుతాయి, రాష్ట్ర ఆస్తుల విలువ కూడా పెరుగుతుంది. ఈ రహదారి రాష్ట్రంలో పారిశ్రామిక విస్తరణకు, పట్టణీకరణకు దోహదపడుతుంది. చిన్న పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం లభించడం వలన, స్థానిక ఉత్పత్తులు మరియు సేవలు సులభంగా మార్కెట్లను చేరుకోగలుగుతాయి. ఈ విధంగా ఆర్.ఆర్.ఆర్. ఆర్థిక కార్యకలాపాలను కేంద్రం నుండి రాష్ట్రంలోని అన్ని మూలలకు విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది మూలధన వ్యయం యొక్క అత్యంత ముఖ్యమైన భాగం. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో తెలంగాణను అనుసంధానించడంలో అంతర్జాతీయ విమానాశ్రయాలు అత్యంత కీలకమైన పాత్ర వహిస్తాయి. హైదరాబాద్లోని అంతర్జాతీయ విమానాశ్రయం ఇప్పటికే సరుకు రవాణా మరియు ప్రయాణీకుల విషయంలో అగ్రగామిగా ఉంది. ఈ విమానాశ్రయం యొక్క సామర్థ్యాన్ని మరింత పెంచడం ద్వారా, ఫార్మా మరియు ఏరోస్పేస్ రంగాలలో తయారు చేసిన విలువైన ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్లకు వేగంగా ఎగుమతి చేయవచ్చు. ఫార్మా ఉత్పత్తులు, ముఖ్యంగా వ్యాక్సిన్లు మరియు ఔషధాల రవాణాకు వేగం, కచ్చితత్వం చాలా అవసరం. విమానాశ్రయం ఈ అవసరాలను తీర్చగలదు. భవిష్యత్తులో, రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసంధానిస్తూ, అంతర్జాతీయ సరుకు రవాణా విమానాశ్రయాలను అభివృద్ధి చేయడం ద్వారా లాజిస్టిక్స్ రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలపవచ్చు. ఈ విమానాశ్రయాలు కేవలం ఎగుమతులకే కాకుండా, ప్రపంచం నలుమూలల నుండి పెట్టుబడిదారులను, సాంకేతిక నిపుణులను సులభంగా తెలంగాణకు రప్పించడానికి కూడా తోడ్పడతాయి. విమానాశ్రయ కనెక్టివిటీ మెరుగైతే, అంతర్జాతీయ సంస్థలు తమ కార్యకలాపాలను తెలంగాణలో స్థాపించడానికి మొగ్గు చూపుతాయి. మొత్తంగా, ఈ భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు %వి%3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో ముఖ్యమైన పెట్టుబడి వనరులుగా పనిచేస్తాయి. ప్రాంతీయ రింగ్ రోడ్డు ద్వారా ఏర్పడే కొత్త ఆర్థిక కారిడార్లు, ఓ.ఆర్.ఆర్. యొక్క కొనసాగింపుగా పనిచేసి, పారిశ్రామిక కేంద్రాలను విమానాశ్రయాలతో అనుసంధానిస్తాయి. ఇది తయారీ వ్యయాన్ని తగ్గిస్తుంది, ఎగుమతులను పెంచుతుంది, మరియు రాష్ట్రంలోని వ్యాపార నిర్వహణ సౌలభ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ మౌలిక సదుపాయాల బలం ఆధారంగానే తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక కేంద్రంగా ఎదగాలనే లక్ష్యం సాకారం అవుతుంది.

కేవలం మౌలిక సదుపాయాలు మరియు పరిశ్రమలపై పెట్టుబడులు పెట్టడం మాత్రమే సరిపోదు. అంతకంటే ముఖ్యంగా, ఆయా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులను సృష్టించడం అత్యంత కీలకం. విద్య మరియు నైపుణ్య అభివృద్ధి రంగాలలో సమూలమైన సంస్కరణలు తీసుకురావడం ద్వారానే ఈ లక్ష్యం సాకారం అవుతుంది. ఈ సంస్కరణలు యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అందించి, వారిని ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దాలి. ప్రభుత్వం విద్యా విధానంలో కీలక మార్పులు తీసుకురావాలి. ఇంజనీరింగ్ మరియు సాంకేతిక విద్యను పరిశ్రమల నిజ అవసరాలకు అనుగుణంగా మార్చాలి. ఐటీ, ఏరోస్పేస్, రక్షణ మరియు ఫార్మా వంటి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో అవసరమయ్యే ప్రత్యేక కోర్సులను, ప్రాక్టికల్ శిక్షణను పాఠ్యాంశాలలో భాగం చేయాలి. విశ్వవిద్యాలయాలు మరియు పరిశోధన సంస్థలు పరిశ్రమలతో బలమైన భాగస్వామ్యాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యార్థులు తమ విద్యాభ్యాస సమయంలోనే పరిశ్రమల పనితీరు, సమస్యల పరిష్కార పద్ధతులపై అవగాహన పెంచుకోగలుగుతారు.

నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలపై భారీగా పెట్టుబడి పెట్టడం తక్షణావసరం. రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఈ కేంద్రాలు కేవలం నూతన పట్టభద్రులకే కాకుండా, ఇప్పటికే పనిచేస్తున్న కార్మికులకు కూడా ఉన్నత నైపుణ్యాలను పెంచుకోవడానికి వీలుగా రీ-స్కిల్లింగ్ మరియు అప్-స్కిల్లింగ్ కార్యక్రమాలను నిర్వహించాలి. ఉదాహరణకు, కృత్రిమ మేధస్సు మరియు రోబోటిక్స్ వంటి అధునాతన సాంకేతికతలలో యువతకు శిక్షణ ఇవ్వడం ద్వారా వారు ఐటీ మరియు తయారీ రంగాలలో అధిక వేతన ఉద్యోగాలను పొందగలుగుతారు. ముఖ్యంగా, ద్వితీయ శ్రేణి నగరాలలో మరియు గ్రామీణ ప్రాంతాలలో నివసించే యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సమ్మిళిత వృద్ధిని సాధించవచ్చు. ఈ ప్రాంతాల యువతకు నైపుణ్యం అందించి, స్థానికంగా ఏర్పాటు చేయబడే ప్రాంతీయ రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న పారిశ్రామిక కేంద్రాలలో ఉద్యోగాలు పొందేలా ప్రోత్సహించాలి. విద్య, శిక్షణ మరియు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం ద్వారా రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తగ్గి, వృద్ధి ఫలాలు అందరికీ అందుతాయి. యువతలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సంస్కృతిని ప్రోత్సహించడం ద్వారా, వారు స్వయంగా ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ఎదగడానికి అవసరమైన ఆర్థిక సహాయం మరియు మార్గదర్శకత్వాన్ని ప్రభుత్వం అందించాలి. విద్య మరియు నైపుణ్యాల రంగంలో ఈ వ్యూహాత్మక పెట్టుబడి, 2047 నాటికి %వి%3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు అవసరమైన జ్ఞాన ఆధారిత శ్రామిక శక్తిని సృష్టించడంలో కీలకమైన పునాదిగా పనిచేస్తుంది. నిస్సందేహంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనికత కేవలం %వి%3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యాన్ని మాత్రమే కాకుండా, రాష్ట్రం యొక్క సంపూర్ణ ఆర్థిక సామర్థ్యాన్ని ఆవిష్కరించేందుకు ఒక బలమైన మార్గసూచిని అందిస్తోంది. ఐటీ, ఫార్మా, రక్షణ మరియు ఏరోస్పేస్ వంటి కీలక రంగాలపై వ్యూహాత్మకంగా దృష్టి సారించడం, మూలధన వ్యయం పెంచడం, ప్రాంతీయ రింగ్ రోడ్డు వంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలను నిర్మించడం, మరియు నైపుణ్యం కలిగిన మానవ వనరులపై పెట్టుబడులు పెట్టడం వంటి అంశాలన్నీ కలిపి ఈ లక్ష్యాన్ని చేరుకునే శక్తిని తెలంగాణకు ఇస్తున్నాయి. పారదర్శక పాలన, సులభతర వాణిజ్యం మరియు నిరంతర సాంకేతిక ఆవిష్కరణలను కొనసాగిస్తే, 2047 నాటికి %వి%3 ట్రిలియన్ లక్ష్యం అనేది కేవలం తొలి మెట్టు మాత్రమే అవుతుంది. తెలంగాణ తన పూర్తి సామర్థ్యాన్ని, ముఖ్యంగా యువత మరియు భౌగోళిక ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకుంటే, సమీప భవిష్యత్తులో %వి%4 ట్రిలియన్ లేదా %వి%5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా కూడా ఎదిగే అపారమైన సామర్థ్యం రాష్ట్రానికి ఉందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఈ దార్శనిక ప్రణాళిక, తెలంగాణను దేశంలోనే కాక, ప్రపంచ పటంలోనే ఒక అగ్రగామి ఆర్థిక శక్తిగా నిలబెట్టడానికి గట్టి పునాది వేస్తుంది.

## మానవ హక్కుల హనన కేంద్రంగా పాలస్తీనా !

29 నవంబర్ 1947 రోజు ఐరాస చేసిన పాలస్తీనా విభజనపై తీర్మానం ఆమోదించిన సందర్భానికి గుర్తుగా ప్రతి ఏట 29 నవంబర్ రోజు ప్రపంచ దేశాలు "పాలస్తీనా ప్రజల పట్ల అంతర్జాతీయ సంఘీభావ దినోత్సవం" పాటించాలని 1978లో సూచించింది. పాలస్తీనా భూభాగంపై చట్టవిరుద్ధమైన ఆక్రమణలను ముగించాలని కోరడంతో పాటు పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా నిలవాలని కోరడం అయినది. గత ఏడు దశాబ్దాలుగా పలు ప్రయత్నాలు జరిగినప్పటికీ మధ్యప్రాచ్యంలో శాశ్వత శాంతి అస్పష్టంగానే ఉన్నదని, తక్షణ పరిష్కారం జరగాలని ప్రపంచ మానవాళి కోరుకుంటున్నది. పాలస్తీనియన్ల హక్కుల కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. ఇజ్రాయిల్ దాడులతో గాజాలో నేడు మానవతా సంక్షోభం ఏర్పడింది.

1947లో పాలస్తీనాను యూదు, అరబ్ దేశాలుగా విభజించాలనా ఐరాస ప్రతిపాదించింది. పాలస్తీనా స్వయం నిర్ణయాధికారం, హక్కుల పరిరక్షణ, న్యాయం, గౌరవం కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. 07 అక్టోబర్ 2023 రోజు హమాస్ దాడులతో ప్రారంభమైన ఇజ్రాయిల్ - పాలస్తీనా యుద్ధం నేడు తీవ్ర రూపం దాల్చి గాజును నేల మట్టం చేయడం, ప్రజలు దీనంగా ప్రాణాలను అరచేతుల్లా పెట్టుకొని వలసలు వెళ్లడం జరుగుతోంది. ఈ యుద్ధంలో దాదాపు 80 శాతం పాలస్తీనియన్ పౌరులు (మహిళలు, పిల్లలతో సహా) మరణించి ఉంటారని అంచనా వేస్తున్నారు. గత 25 మాసాలుగాజరుగుతున్న దాడులతో 72,500లకు పైగా (70,525 పాలస్తీనా పౌరులు, 2,109 ఇజ్రాయిల్ పౌరులు) ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగినట్లు స్పష్టం అవుతోంది. చనిపోయిన అభాగ్యుల్లో దాదాపు 33 శాతం మంది 18 ఏండ్ల లోపు వారే ఉండడం విచారకరం. దీనికి తోడుగా దాదాపు 2.3 మిలియన్ల వలసలు కూడా జరిగినట్లు తెలుస్తున్నది. వలసదారుల ఆకలి కేకలు వినే నాధుడే కరువైన దుస్థితి ఏర్పడింది. ఇజ్రాయిలీ బాంబు దాడులకు గాజా గజగజ వణుకుతోంది. శాశ్వత యుద్ధ విరమణ చర్యలు ముందుకు సాగడం లేదు. 2025 తొలి రోజుల్లో 32,000 మంది పాలస్తీనా ప్రజలను ఇజ్రాయిల్ వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలో ఇంట్లోంచి గెంటేసి తిరిగి రాకుండా అడ్డుకట్ట వేయడం ప్రపంచం చూస్తూ నివ్వెరపోయిందే కాని ఏ సంస్థ లేదా దేశం కూడా అడ్డుపడలేదు.

ఇజ్రాయిలీ ప్రధాని నేతన్యాహూ దాహానికి సమాధానం లేదు. ఇజ్రాయిలీ బాంబులకు విశ్రాంతి లేదు. పాలస్తీనా ప్రజలకు కంటి మీద కునుకు లేదు. గాజాలో నేల మట్టం కాని భవనాలు లేవు. వలసదారులకు ఆకలి తీర్చే హస్తాలు లేవు. మానవ హక్కుల పరిరక్షణ చర్యలు అసలే లేవు. ఇజ్రాయిల్ రక్త దాహం తీరడం లేదు. ప్రాణాలంటే లెక్కల లేదు. మానవత్వం మరణించింది. రాక్షస దాడులు ఆగడం లేదు. పాలస్తీనా నామ-రూపాలు లేకుండా పోయింది. శరనార్థులకు చేయూత నిచ్చిన చేతులను సహితం తెగకోసే దారుణాలు జరుగుతున్నాయి. ప్రాణాలున్న పాలస్తీనా ప్రజలు పలుచబడ్డారు. శవాల కుప్పలను చూసిన నాధుడే లేదు. ట్రంప్ మధ్యవర్తిత్వ మాటలకు అర్థాలు వేరుగా కనిపిస్తున్నాయి. కాల్పుల విరమణ వాగ్దానాలు క్షణాల్లో ఆవిరవుతున్నది. ప్రపంచ మానవాళి సంఘీభావంతో పాలస్తీనాకు ఒరిగిందేమీ లేదు. సానుభూతి వరదలు ఏరులై పారినా, పాలస్తీనా ప్రజలకు గుక్కెడు నీళ్లు కూడా అందడం లేదు. నేడు మానవాళి సంఘీభావ శక్తి ఇజ్రాయిల్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి. ఐరాస తన సత్తా చాటాలి. శాశ్వత శాంతి స్థాపనకు ఐరాసతో పాటు అగ్ర రాజ్యాలు కూడా నడుం బిగించాలని కోరుకుందాం.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఇండియాలో ఐరన్ అప్! ఉక్కు లోప నివారణ

దానోన్ ఇండియా ప్రపంచ ఉక్కు లోప తక్కువతనం దినోత్సవానికి ముందు 'ఐరన్ అప్!' అనే జాతీయ స్థాయి ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. ఈ పథకం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున స్క్రీనింగ్, ఆరోగ్య నిపుణుల పాల్గొనడం, డిజిటల్ విద్య మరియు సామాజిక భాగస్వామ్యాలను కేంద్రీకరించి ఉక్కు లోప అణిమియా (ఐడిఎ) గుర్తింపు, నివారణకు వేగాన్ని ఇవ్వడానికి లక్ష్యంగా పెట్టుకుంది. దానోన్ ఇప్పటికే 8 లక్షల కంటే ఎక్కువ పిల్లల స్క్రీనింగ్‌లు అనేక రాష్ట్రాల్లో నిర్వహించింది, తద్వారా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ముందస్తుగా చర్యలు తీసుకోవడానికి అవగాహన పొందుతున్నారు.

మెడికల్ అహ్వానం కోసం ఐడిఎ ప్రతిజ్ఞ ప్రచారం ప్రారంభించి, డాక్టర్లు, నర్సులు, ఆరోగ్య నిపుణులు దేశవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించడానికి, సకాలంలో నిర్ధారణ చేయడానికి మరియు నివారణ పోషణను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉండమని కోరారు. దీని ద్వారా వైద్య సమూహంలో శక్తివంతమైన, సమగ్రమైన ఉద్యమాన్ని నిర్మించి, కుటుంబాలకు ఉక్కు లోప సమస్యను ప్రతిరోజూ గుర్తించి, సరైన చర్యలు తీసుకోవడానికి సహాయపడుతుంది.

డిజిటల్ ప్రచార భాగంగా 'అదృశ్యమైన ఎరుపు' ను ప్రారంభించి, 2.5 కోట్ల ప్రజలను సోషల్ మీడియా ద్వారా చేరుస్తుంది. ఉక్కు లోపం మానసిక పనితీరు, దైనందిన ఉత్పాదకతను ఎలా ప్రభావితం చేస్తుందో చూపించే శక్తివంతమైన విజువల్ కథనం ద్వారా, ముందస్తు స్క్రీనింగ్ మరియు సరైన పోషకాహారం స్వీకరణను ప్రోత్సహిస్తోంది. గ్రామీణ స్థాయిలో పాఠశాలలు, సామాజిక కేంద్రాల్లో అవగాహన శిబిరాలు నిర్వహించి, ముఖ్యంగా పిల్లలు, మహిళలలో ఐడిఎ సమస్యను గుర్తించడం, నివారణ చర్యలు తీసుకోవడం మరియు పోషకాహార లోపాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.

IRON UP! Fighting together for an iron strong generation

## జీ తెలుగు ఆట ఆడిషన్స్ హన్మకొండలో ఘన ప్రారంభం




తెలుగు టెలివిజన్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన నృత్య కార్యక్రమం 'ఆట' కొత్త సీజన్‌గా 'ఆట 2.0' పేరుతో మళ్లీ ప్రారంభమవుతూ, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో విస్తృత స్థాయిలో ఆడిషన్లు నిర్వహిస్తోంది. నృత్యం పట్ల ఆసక్తి ఉన్న 5 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతిభకులకి ఈ ఆడిషన్లలో పాల్గొనే అవకాశం ఉండగా, నవంబర్ ముప్పై తేదీ ఆదివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు హన్మకొండలోని హోటల్ హరిత కాకతీయ వద్ద ఆడిషన్లు జరుగుతున్నాయి. ప్రత్యక్షంగా రావడానికి వీలు కానివారు వాట్సాప్ ద్వారా సందేశం పంపడం లేదా అధికారిక వెబ్‌సైట్‌లో తమ నృత్య వీడియోను పంపడం ద్వారా డిజిటల్ ఆడిషన్లలో కూడా పాల్గొనవచ్చు. ప్రతిభను ప్రదర్శించేందుకు ఇది అరుదైన అవకాశం కావడంతో, అన్ని నృత్యాభిమానులు తప్పక ఆడిషన్లలో పాల్గొని 'ఆట 2.0' టైటిల్ కోసం పోటీ పడాలని జీ తెలుగు సూచిస్తోంది.

## ఈ ఆదివారం జీతెలుగులో బ్లాక్‌బస్టర్ మామన్ సినిమా




తెలుగు ప్రేక్షకులకు వినోదాన్ని అందిస్తున్న జీ తెలుగు ఈ ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు కోలీవుడ్ నటుడు సూరి, ఐశ్వర్య లక్ష్మి జంటగా నటించిన భావోద్వేగ ప్రధాన ఫ్యామిలీ చిత్రం 'మామన్'ను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం చేయనున్నది. ఇన్బా, రేఖ, లడ్డు మధ్య సంబంధాల చుట్టూ తిరిగే ఈ కథలో కుటుంబ బంధాలు, అపార్థాలు, ప్రేమ, భావోద్వేగాలు ఆకట్టుకునేలా చూపించబడగా, పెళ్లి తర్వాత లడ్డు కారణంగా ఇన్బా–రేఖల జీవితంలో కలిగిన సమస్యలను ఇన్బా ఎలా పరిష్కరించాడు, రేఖ ఆ బంధాన్ని ఎలా అర్థం చేసుకుంది అన్న దానిపై కథ సాగుతుంది. ప్రశాంత్ పాండియరాజ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో స్వాసిక, బ్రిగిడా శివన్, రాజ్‌కిరణ్, విజి చంద్రశేఖర్, బాబా మాస్టర్ వంటి నటులు ముఖ్య పాత్రల్లో కనిపిస్తారు. భావోద్వేగాలు, కుటుంబ అనుబంధం, హృదయాన్ని తాకే కథతో కూడిన ఈ సినిమాను తప్పక చూడాల్సిన అనుభూతిగా జీ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది.

## తెలంగాణ లీడర్ షిప్ అవార్డు దక్కించుకున్న నందిత




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ లీడర్ షిప్ అవార్డ్స్ 2025 లో భాగంగా గ్లోబల్ మార్కెటింగ్ అడ్వర్టైజింగ్ (గ్రూప్ నాయకులు) నందిత కు అవార్డు వరించింది. ఈ నెల 27న తాజ్‌డెక్కన్ హైదరాబాద్ లో జరిగిన ఈవెంట్ లో ఆమెకు అవార్డును బహూకరించారు. వివిధ విభాగాల్లో అవార్డులు అందిస్తున్న క్రమంలో ప్రత్యేకంగా ఆమె స్ట్రాటజిక్ విజనరీ (గ్రోత్ ఓరియెంటెడ్ బిజినెస్ లీడర్ విభాగంలో అందించారు. మార్కెటింగ్, పరిశోధన బ్రాండ్ బిల్డింగ్‌లో రెండు దశాబ్దాల అనుభవంతో నందిత తన వ్యూహాత్మక భాగస్వామ్యాలను పొందుతూ డేటా–ఆధారిత అంచనాలతో, సృజనాత్మకతను చూపుతూ వస్తోంది. ఆనాటి కాకుండా వ్యాపార వృద్ధిని పెంపొందించేందుకు అనేక సూచనలు చేస్తు వచ్చింది. ముఖ్యంగా ఆమె ట్రాక్ రికార్డ్ బీ2బీ, మరియు బీ2 సీ డొమైన్‌లను విస్తరించే కొత్త బ్రాండ్ గురించి తెలియజేస్తు వచ్చింది. తద్వారా వ్యాపారాలు తమ ఉత్పత్తులను ప్రారంభించడం, స్కేలింగ్ చేయడం, రాబడి పెరుగుతూ, వారి మార్కెట్ విస్తరణ కు తీసుకోవాల్సిన అంశాలను తెలియజేస్తు వచ్చింది. ఆ విధంగా "మార్కెటింగ్‌లో లీడర్‌షిప్" పొందేలా తెలియజేస్తు ఒక ప్రత్యేకమైన నామినీగా నందిత నిలిచింది. వ్యాపార ఫలితాలకు మాత్రమే పరిమితం కాకుండా సమాజ హితానికి చేయాల్సిన కార్యక్రమాల గురించి కూడా వివరిస్తు వస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ లీడర్ షిప్ అవార్డ్స్ 2025 లో కు ఎంపిక కావడం విశేషం.

## భారత క్రికెట్ కలర్ పార్ట్‌నర్‌గా ఏషియన్ పెయింట్స్

**పురుషులు, మహిళల దేశీయ క్రికెట్‌తో ఒప్పందం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేశవ్యాప్తంగా క్రికెట్ జోష్ శిఖరాలను తాకుతున్న వేళ ఏషియన్ పెయింట్స్, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారత క్రికెట్‌కు అధికారిక కలర్ పార్ట్‌నర్గా ఏషియన్ పెయింట్స్ ఎంపికైంది. మూడేళ్ల ఈ భాగస్వామ్యంలో భాగంగా భారత్‌లో జరిగే పురుషుల, మహిళల దేశీయ క్రికెట్ సిరీస్‌లన్నీ కలిపి 110 పైగా మ్యాచ్‌లను కవర్ చేయనుంది. ఈ భాగస్వామ్యంతో ఏషియన్ పెయింట్స్ తన క్రికెట్ యాత్రను మరింత బలపరుస్తోంది. దశాబ్దాలుగా భారతీయుల ఇళ్లలోని రంగులు సృజనాత్మకత, భావోద్వేగాలను ప్రతిబింబిస్తూ వేడుకగా మారుస్తున్న ఏషియన్ పెయింట్స్ తన రంగుల ప్రస్థానాన్ని మరింతగా క్రికెట్‌కు విస్తరిస్తోంది. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ ఎండీ, సీఈఓ అమిత్ సింగిల్ మాట్లాడుతూ క్రికెట్ వన్ బిలియన్ హృదయాలను ఒకే చేస్తుందన్నారు. ఈ స్ఫూర్తి సెలబ్రేషన్ ఉండేలా బీసీసీఐతో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ విధంగా బీసీసీఐతో మా భాగస్వామ్యం ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తోందన్నారు. భారతీయుల క్రికెట్ హృదయాల్లోకి రంగుల ప్రపంచాన్ని తీసుకు రావడానికి, అధికారిక కలర్ పార్ట్‌నర్‌గా చేరడం మరువలేని అనుభూతి అని తెలిపారు. ఆ విధంగా క్రీడాభిమానులకు, వినియోగదారులకు మరింత అర్థవంతమైన అనుభవాలను సృష్టించడానికి ఎదురు చూస్తున్నామన్నారు.

## సుస్థిర ఆస్తుల కోసం జాతీయ, అంతర్జాతీయ భాగస్వామ్యం



భారత పరిశ్రమ సంఘం ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (సీఐఐ–ఐజీబీసీ) మరియు గ్లోబల్ రియల్ ఎస్టేట్ సస్టైనబిలిటీ బెంచ్‌మార్క్ (జీఆర్ఈఎస్బీ) ఆందోళనలో ఉన్న ఆకుపచ్చ ఆస్తుల విభాగాన్ని వేగవంతం చేయడానికి కీలక ఒప్పందం చేసుకున్నాయి. 23వ గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్ 2025లో సంతకం చేసిన ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఆస్తి అభివృద్ధిదారులు, ఆర్థిక సంస్థలకు ఆకుపచ్చ రుణాలు, పర్యావరణ, సామాజిక, పాలన ప్రమాణాల ఆధారిత ఆర్థిక సాధనాలు అందించడానికి మార్గం సుగమం చేయబడింది. జీబీ డబ్ల్యూ కాన్ఫెన్స్ సెంటర్ ముంబైలో జరిగిన ముఖ్య ఉత్పత్తి అధికారి రొక్సానా వాన్ డెన్ బెర్గ్ మరియు సీఐఐ–గ్రీన్ బిజినెస్ సెంటర్ కార్యనిర్వాహకుడు కె.ఎస్. వెంకటగిరి సంతకం చేశారు. ఈ భాగస్వామ్యం ద్వారా పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యాలు, ఆకుపచ్చ పెట్టుబడులు, నెట్ జీరో భవనాల నిర్మాణానికి మౌలిక సౌకర్యాలు సృష్టించడం ముఖ్యంగా క్రమంగా కొనసాగుతుంది. ఇప్పటికే సేవలో హౌసింగ్ బ్యాంక్ ₹2,200 కోట్లతో ఆకుపచ్చ గృహ ప్రాజెక్టులను ప్రోత్సహిస్తోంది, ప్రధాన ఆర్థిక సంస్థలు ఆకుపచ్చ రుణాలు, ఆకుపచ్చ బాండ్లను అభివృద్ధి చేస్తున్నారు, మరియు జీబీసీ సర్టిఫికేషన్ల అంతర్జాతీయ గుర్తింపు పొందినాయి.

# హైదరాబాద్ అంకురా ఆసుపత్రి, నివారణ ఆరోగ్య సిపిడి

హైదరాబాద్, నవంబర్ 29, 2025: అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ &చిల్డ్రన్, అసోసియేషన్ ఫర్ ఆక్యుపేషనల్ హెల్త్ – ఆంధ్రప్రదేశ్ బ్రాంచ్ సహకారంతో "గర్భం నుండి పనిప్రదేశానికి: నివారణ ఆరోగ్య సంస్కృతిని నిర్మించడం" అనే కార్పొరేట్ నిరంతర వృత్తిపర అభివృద్ధి (సిపిడి) కార్యక్రమాన్ని బంజారా హిల్స్, మెర్క్యూర్ హైదరాబాద్ కెసిపిలో విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం తల్లి, శిశు ఆరోగ్యం నుండి కార్యాలయ భద్రత మరియు ఉద్యోగుల ఆరోగ్యం వరకు నివారణ ఆరోగ్య సంరక్షణలో ముఖ్య పాత్రను వివరించింది. ముఖ్య వృత్తిపర నిపుణులు, ఆసుపత్రి సిబ్బంది, మరియు పరిశ్రమ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్టరీల డైరెక్టర్ శ్రీ వై. మోహన్ బాబు కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ప్రతి జీవిత దశలో మరియు పనిప్రదేశంలో నివారణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం అవసరమని పేర్కొన్నారు. ఎన్ఎఫ్సి & ఐఎఓహెచ్ జాతీయ వైద్య విభాగం మాజీ అధిపతి డాక్టర్ జె. విజయ్ రావు, హైదరాబాద్ బిర్లాను హెచ్ఎస్ఇ అధిపతి డాక్టర్ ఎస్.పి. వివేక్ చంద్రరావు, అంకురా హాస్పిటల్స్ క్లస్టర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా ప్రసాద్ వంటి ప్రత్యేక అతిథులు తమ అనుభవాలను మరియు పరిశ్రమలో ఉత్తమ పద్ధతులను పంచుకున్నారు.

ప్రధాన సెషన్లలో డాక్టర్ అంజుల్ దయాల్, డాక్టర్ పారిజాత్ రామ్ త్రిపాఠి, డాక్టర్ కవిత సకమురి, డాక్టర్ బి.వి. లత మరియు డాక్టర్ దుర్గా ప్రసాద్ కె.కె. కీలక శిక్షణా అంశాలను అందించారు. ఎఓహెచ్–ఎపి బ్రాంచ్ స్పీకర్లు కూడా వర్క్‌ప్లేస్ హెల్త్ మేనేజ్‌మెంట్, కెమికల్ ఇంజురీల నివారణ, ఉద్యోగుల వైద్య పరీక్షల సవాళ్లు వంటి వివిధ



అంశాలను వివరించారు. హాజరైనవారు తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ద్వారా 1 సిపిడి క్రెడిట్ పాయింట్ పొందారు. అంకురా హాస్పిటల్స్ గ్రూప్ హెడ్ & వీపీ మార్కెటింగ్ శ్రీ అజయ్ రావత్, కార్యక్రమం ద్వారా నివారణ ఆరోగ్యాన్ని సమగ్రంగా ప్రోత్సహించడం, ఉద్యోగులు మరియు వారి కుటుంబ శ్రేయస్సును మెరుగుపరచడం లక్ష్యంగా ఉందని తెలిపారు.

# హిందుపూర్ థింక్ గ్యాస్ పైప్‌లైన్ సురక్షిత పునరుద్ధరణ



హిందుపూర్, నవంబర్ 2025: వీవర్స్ కాలనీ, కిరికేరా పంచాయతీ ప్రాంతంలో నీటి పైప్‌లైన్ కనెక్టివిటీ కోసం తెలియని జెసీబీ తవ్వకా పనుల కారణంగా థింక్ గ్యాస్ (మునుపటి ఏజీ%ఏ%పి ప్రథమ్) పైప్‌లైన్ హానిగ్రస్తం అయింది. థింక్ గ్యాస్ అత్యవసర ప్రతిస్పందన బృందం తక్షణమే స్పందించి, ప్రభావిత ప్రాంతాన్ని వేరుచేసి, గ్యాస్ సరఫరాను త్వరగా పునరుద్ధరించింది. దీని ద్వారా ప్రజల భద్రతను రక్షిస్తూ, నివాసుల అసౌకర్యాన్ని తగ్గించడానికి చర్యలు చేపట్టబడ్డాయి.

థింక్ గ్యాస్ శ్రీ సత్య సాయి జిల్లాలో పిఎన్‌జి (హౌస్‌హోల్డ్) మరియు సిఎన్‌జి (రవాణా) కోసం బలమైన పైప్‌లైన్ మౌలిక సదుపాయాలను ఏర్పరచింది. పైప్‌లైన్ మార్గంలో స్పష్టమైన సూచికలు, హెచ్చరికల బోర్డులు మరియు అత్యవసర సంప్రదింపు సమాచారం ఉన్నప్పటికీ, తవ్వకా పనులు చేపట్టిన కాంట్రాక్టర్ థింక్ గ్యాస్‌కి ముందుగా సమాచారం ఇవ్వలేదు మరియు ఘటన తర్వాత రిపోర్ట్ సమర్పించలేదు.

ప్రభుత్వ నియమాల ప్రకారం, ఏదైనా తవ్వకా పని చేసే ఏకైక వ్యక్తి లేదా సంస్థ సిటీ మ్యూనిసిపల్ లేదా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీకి 'డయల్ బిఫోర్ యువ్ డిగ్' నంబర్ ద్వారా సమాచారం ఇవ్వాలి. ఈ నియమాన్ని ఉల్లంఘించగా థింక్ గ్యాస్ అధికారిక ఫిర్యాదు దాఖలు చేసింది. ఐపిసి సెక్షన్స్ 285 మరియు 336 ప్రకారం, ఇలాంటి అనధికార హాని 3 సంవత్సరాల జైలుకాలం మరియు ₹25 కోట్ల వరకు జరిమానా విధించబడుతుంది. థింక్ గ్యాస్ అన్ని కాంట్రాక్టర్లు, ఏజెన్సీలు, వ్యక్తులను ఈ భద్రతా చర్యలను పాటించాలని పిలుపునిచ్చిందిబీ ఫోన్ నంబర్ 1800 2022 999.

# జైడస్‌కు యుఎస్ఎఫ్డీఏ నుండి వెరాపమిల్ ఆమోదం

జైడస్ లైఫ్‌సైన్సెస్ లిమిటెడ్, భారతదేశంలోని అహ్మదాబాద్ కేంద్రంగా, యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యుఎస్ఎఫ్డీఏ) నుండి వెరాపమిల్ హైడ్రోక్లోరైడ్ విస్తృత విడుదల టాబ్లెట్‌లకు తుది ఆమోదం పొందింది. ఈ టాబ్లెట్లు 120 మి.గ్రా., 180 మి.గ్రా., 240 మి.గ్రా. డోసుల్లో లభిస్తాయి. వీటి ప్రధాన ఉపయోగం రక్తపోటును తగ్గించడం, అలాగే స్ట్రోక్‌లు, హృద్రోగ సమస్యలు వంటి తీవ్రమైన హృదయ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది.

జైడస్ సంస్థ ఈ వెరాపమిల్ టాబ్లెట్ల ఉత్పత్తిని హిమాచల్‌ప్రదేశు, బద్దీలోని ఫాక్టరీలో నిర్వహిస్తుంది. యునైటెడ్ స్టేట్స్‌లో ఈ టాబ్లెట్ల వార్షిక అమ్మకాలు 24.5 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. సంస్థ ఇప్పటికే 428 ఆమోదాలను పొందినట్లు, 2003–04 నుండి మొత్తం 487 అండా ఫైలింగ్స్ చేశారు.

ఈ వెరాపమిల్ ఆమోదం ద్వారా జైడస్ అంతర్జాతీయ మార్కెట్‌లో తన ఉత్పత్తుల విస్తరణను మరింత బలోపేతం చేసుకుంది. వ్యాధుల నివారణ, హృద్రోగ రిస్క్ తగ్గింపు వంటి వైద్య అవసరాలను సమర్థవంతంగా తీర్చడం ద్వారా ప్రజలకు అధిక నాణ్యత గల ఔషధాలు అందించడం జైడస్ ప్రధాన లక్ష్యంగా ఉంది.

zydus Dedicated To Life

# క్రెడిట్ స్కోరు పెరుగితే భారత్ బలవంతం అవుతుంది




యస్ బ్యాంక్ 'స్కోరుకియా హుఆ అనే జాతీయ సిఎస్ఆర్ ఉద్యమాన్ని ప్రారంభించింది, దీని లక్ష్యం ప్రతి భారతీయుడికి క్రెడిట్ స్కోరు అవగాహన అందించడం మరియు ఆర్థికంగా ధృడంగా తీర్చిదిద్దడం. ఈ కార్యక్రమం ద్వారా యువ వ్యాపారవేత్తల నుండి మొదటి క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసే ఉద్యోగులు, మొదటి ఇల్లు కొనుగోలు చేయాలనుకునే జంటల వరకు అన్ని వయసుల వ్యక్తులు తమ ఆర్థిక పరిష్కారాలను మెరుగుపరచే మార్గాలు తెలుసుకోగలుగుతారు.

ఈ కార్యక్రమానికి ScoreKyaHua.bank.in అనే ప్రత్యేక మైక్రోసైట్ రూపొందించబడింది, దీని ద్వారా ఉచిత క్రెడిట్ స్కోరు తనిఖీలు, సరళమైన విద్యాసంబంధి సమాచారం, మొదటి సారి క్రెడిట్ పొందే వారికి దశలవారీ మార్గదర్శకాలు అందజేయబడతాయి. ఇప్పటికే ఉన్న రుణదారులు తమ రోజువారీ ఆర్థిక ప్రవర్తనలు స్కోరును ఎలా ప్రభావితం చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. సిఆర్ఐఎఫ్ హై మార్క్ ఈ మైక్రోసైట్ కు జ్ఞాన భాగస్వామిగా వ్యవహరిస్తోంది.

యస్ బ్యాంక్ నాలుగు టెలివిజన్ కమర్షియల్స్ ద్వారా క్రెడిట్ విద్యను సులభంగా ప్రజలకు చేరువ చేస్తోంది. సైట్‌లో బ్లాగులు, సమాచార వీడియోలు, మిథ్ బస్టర్స్, ఇంటరాక్టివ్ క్రెడిట్ సిమ్యులేటర్ వంటివి ఉన్నాయి, ఇవి వ్యక్తుల ఆర్థిక నిర్ణయాలు స్కోరుపై ప్రభావం చూపుతాయో చూపుతాయి. ఈ సిఎస్ఆర్ ప్రయత్నం ద్వారా యస్ బ్యాంక్ భారతదేశంలో ఆర్థిక సాక్షరతను ప్రోత్సహించి, ప్రజలను తమ క్రెడిట్ రైట్స్ మరియు ఆర్థిక భవిష్యత్తును సుస్పష్టంగా అర్థం చేసుకునేలా చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# భారతదేశంలో భీమ్ యాప్‌లో యుపిఐ సర్కిల్ పూర్తి

ఎన్‌పిసిఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్బిఎస్ఎల్) భీమ్ యాప్‌లో కొత్త ఫీచర్ యుపిఐ సర్కిల్ ఫుల్ డెలిగేషన్‌ను ప్రారంభించింది. ఈ ఫీచర్ ద్వారా యూజర్లు తమ ఖాతా నుండి నెలకు ₹15,000 వరకు చెల్లింపులను నమ్మకమైన వ్యక్తులకు ఆమోదం ఇవ్వగలుగుతారు. ప్రధాన యూజర్ పూర్తి నియంత్రణ మరియు నిజసమయ లావాదేవీల వీక్షణతో డెలిగేషన్‌ను సెట్ చేయవచ్చు. దీని ద్వారా కుటుంబ, ఆధీనులు మరియు సిబ్బంది మధ్య డిజిటల్ చెల్లింపులు సులభంగా మరియు భద్రంగా నిర్వహించవచ్చు.

ప్రధాన యూజర్ నెలవారీ ఖర్చు పరిమితిని మరియు గడువు వ్యవధిని 1 నెల నుంచి 5 సంవత్సరాల వరకు సెట్ చేయవచ్చు. సెకండరీ యూజర్ తమ స్వంత బ్యాంక్ ఖాతా లేకుండా కూడా ప్రధాన యూజర్ ఖాతా నుండి యుపిఐ చెల్లింపులు ప్రారంభించి పూర్తి చేయగలడు. ఇది భద్రత, విశ్వసనీయత, మరియు ఖర్చులపై స్పష్టమైన ఆధిపత్యాన్ని అందిస్తుంది. ఈ ఫీచర్ వృద్ధులు, యువత, చిన్న వ్యాపారాలు మరియు డిజిటల్ అనుభవం తక్కువ ఉన్న వాడుకరుల కోసం ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది.

ప్రధాన ఉపయోగకర సందర్భాలలో వృద్ధుల చెల్లింపులు, యువత దినచర్య ఖర్చులు, చిన్న వ్యాపార సిబ్బంది ఆపరేషనల్ ఖర్చులు, మరియు డిజిటల్ అనుభవం తక్కువ ఉన్న వ్యక్తుల కోసం సులభమైన, భద్రతా విధానాలతో చెల్లింపులను నిర్వహించడం ఉన్నాయి. యుపిఐ సర్కిల్ కుటుంబ, వ్యాపార, మరియు సామూహిక అవసరాలకు సరిపడే విధంగా రూపొంది ఉంది. ఇది డిజిటల్ లావాదేవీలలో నమ్మకం, జవాబుదారీ, మరియు సౌకర్యాన్ని పెంచుతుంది.

NPCI ALWAYS FORWARD BHIM

యుపిఐ సర్కిల్ భీమ్ యాప్ కొత్త వెర్షన్ 4.0.10 లో అందుబాటులో ఉంది. స్ప్లిట్ ఎక్స్‌పెన్సెస్, ఫ్యామిలీ మోడ్, ఖర్చుల విశ్లేషణ, బహుభాషా మద్దతు మరియు యూజర్ అనుభవంలో మెరుగుదల వంటి ఫీచర్స్ కూడా ఉన్నారు. యాప్‌లో హోమ్ స్క్రీన్ నుండి 'యుపిఐ సర్కిల్' సెక్షన్‌లోకి వెళ్లి, 'సర్కిల్‌కు ఆహ్వానించండి' ద్వారా వ్యక్తిని ఆహ్వానించి, నెలవారీ పరిమితి, సంబంధం, బ్యాంక్ ఖాతా, యుపిఐ పిన్ ద్వారా డెలిగేషన్‌ను సృష్టించవచ్చు. సెకండరీ యూజర్ ఆమోదం తర్వాత తక్షణమే చెల్లింపులు ప్రారంభించవచ్చు.

# ఏక్వ్ లిమిటెడ్ ప్రారంభ పబ్లిక్ ఆఫర్ వివరాలు




ఏక్వ్ లిమిటెడ్ తన ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌ను 2025 డిసెంబర్ 03 నుండి ప్రారంభించనుంది. ఈ షేర్ల ధర పరిధి ₹118 నుండి ₹124 వరకు నిర్ణయించబడింది. షేర్ల కనిష్ఠ కొలత 120 షేర్లుగా నిర్ణయించబడింది. ఆఫర్‌లో కొత్త షేర్ల విడుదల మరియు అమ్మకపు షేర్ల ద్వారా మొత్తం ₹670 కోట్లు వరకు ఫండ్లు సమీకరించనున్నాయి.

ఆఫర్‌లో భాగంగా ఆంకర్ ఇన్వెస్టర్లు డిసెంబర్ 02న ప్రత్యేకంగా పాల్గొనగలరు. సాధారణ బిడ్డర్లు డిసెంబర్ 03 నుండి 05 వరకు బిడ్ చేయవచ్చు. షేర్లు బీఎస్ఈ మరియు ఎన్ఎస్ఇ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ కోసం ప్రతిపాదించబడ్డాయి. ఈ ఆఫర్‌కి జెఎమ్ ఫైనాన్షియల్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్, కోటక్ మహీంద్రా క్యాపిటల్ లీడింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు.

ఆఫర్ సెబీ నియమావళి ప్రకారం బుక్ బిల్డింగ్ పద్ధతిలో నిర్వహించబడుతుంది. కనీసం 75% షేర్లు క్వాలిఫైడ్ ఇన్స్టిట్యూషనల్ బైయర్స్‌కి కేటాయించబడతాయి. ఆంకర్ ఇన్వెస్టర్లకు క్యూఐబి కేటాయింపు నుండి 60% వరకు ప్రత్యేక కేటాయింపు ఉంటుంది. మిగతా షేర్లు నాన్–ఇన్స్టిట్యూషనల్ మరియు రిటైల్ ఇన్వెస్టర్లకు నిష్పత్తి విధానంలో కేటాయించబడతాయి.

ఏక్వ్ లిమిటెడ్ ప్రధానంగా ఎయిరోస్పేస్ సెక్టార్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. కంపెనీ వినియోగదారుల ఇలక్ట్రానిక్స్, ప్లాస్టిక్స్, వినియోగ వస్తువుల రంగాలలోనూ విస్తరించింది. ముఖ్యమైన క్లయింట్లు ఎయిర్‌బస్, బోయింగ్, హనీవెల్, హాస్ర్బో, వండర్‌చెఫ్ వంటి ప్రముఖ కంపెనీలతో ఉంటాయి.

# మీషో లిమిటెడ్ ప్రారంభ పబ్లిక్ ఆఫర్ వివరాలు

మీషో లిమిటెడ్ తన ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌ను 2025 డిసెంబర్ 03 నుండి ప్రారంభించనుంది. షేర్ల ధర పరిధి ₹105 నుండి ₹111 వరకు నిర్ణయించబడింది. కనీసం 135 షేర్ల బిడ్ ఇవ్వవలసి ఉంటుంది. ఆఫర్‌లో కొత్త షేర్ల విడుదల ద్వారా ₹42,500 మిలియన్ల వరకు నిధులు సమీకరించబడతాయి, అలాగే ప్రోమోటర్స్, సంస్థల మరియు వ్యక్తిగత షేర్‌హోల్డర్స్ వాటాల ఫర్ సేల్ ద్వారా షేర్లు అమ్ముతారు. ఆంకర్ ఇన్వెస్టర్ల బిడ్ డేట్ డిసెంబర్ 02, 2025 గా ఉంది.

ఆఫర్ సెబీ నియమావళి ప్రకారం బుక్ బిల్డింగ్ పద్ధతిలో జరుగుతుంది, కనీసం 75% షేర్లు క్వాలిఫైడ్ ఇన్స్టిట్యూషనల్ బైయర్స్‌కి కేటాయించబడతాయి. ఆంకర్ ఇన్వెస్టర్లకు క్యూఐబి కేటాయింపు నుండి 60% వరకు ప్రత్యేక కేటాయింపు ఉంటుంది.

మిగతా షేర్లు నాన్–ఇన్స్టిట్యూషనల్ మరియు రిటైల్ ఇన్వెస్టర్లకు నిష్పత్తి విధానంలో కేటాయించబడతాయి.

షేర్లు బీఎస్ఈ మరియు ఎన్ఎస్ఇలో లిస్టింగ్ కోసం ప్రతిపాదించబడ్డాయి. అన్ని బిడ్లు ఎఎస్బిఎ పద్ధతిలో చేయవలసి ఉంటుంది, బ్యాంక్ ఖాతా




లేదా యుపిఐ ఐడీ ద్వారా బిడ్ మొత్తాన్ని బ్లాక్ చేయడం తప్పనిసరి. ఆంకర్ ఇన్వెస్టర్లు ఎఎస్బిఎలో పాల్గొనరు. ఆఫర్‌కు కోటక్ మహీంద్రా క్యాపిటల్, జె.పి.మార్గన్ ఇండియా, మోర్గాన్ స్టాన్లీ ఇండియా, అక్సిస్ క్యాపిటల్, సిటిగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా లీడింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు.

## నాగర్కుల్ పాఠశాలలో డాబర్ చ్యవన్ ప్రాశ్ ఆరోగ్య కార్యక్రమం



శీతాకాలంలో పెరిగే జలుబు, దగ్గు, శ్వాసకోశ సమస్యలను ఎదుర్కొనే రోగనిరోధక శక్తి ప్రాముఖ్యతను తెలియజేయడానికి డాబర్ చ్యవన్ ప్రాశ్ దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి, హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాగర్‌కుల్ ఎంపీపీఎస్ పాఠశాలలో 250 మంది పిల్లలకు ప్రత్యేక సెషన్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డాబర్ ప్రతినిధులు పాల్గొని పిల్లలకు శుభ్రత, పోషకాహారం ప్రాముఖ్యతను వివరించగా, డాబర్ హెల్త్‌కేర్ డైరెక్టర్ శ్రీరామ్ పద్మనాభన్ మరియు డాక్టర్ ప్రసాద్ వాతావరణ మార్పులు, రోగనిరోధక శక్తి అవసరం, చ్యవన్ ప్రాశ్ ప్రయోజనాలను వివరిస్తూ పిల్లలకు ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పించారు. దేశవ్యాప్తంగా 21 నగరాల్లో ఎన్‌జీఓలతో కలిసి ఈ కార్యక్రమాన్ని విస్తరించిన డాబర్, అసమర్థులైన పిల్లలకు రోగనిరోధక శక్తి పెంపు సందేశాన్ని చేరవేసి, వారిని ఆరోగ్య పరిరక్షణ దిశగా ప్రోత్సహించడంలో కృషి చేస్తోంది.

## వేవ్స్ ఫిల్మ్ బజార్ 2025లో దక్షిణాసియా చిత్రాలకు పెద్ద గుర్తింపు



56వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం సందర్భంగా నిర్వహించిన ఎన్ఎఫ్‌డిసి వేవ్స్ ఫిల్మ్ బజార్ 2025 ఐదు రోజులపాటు చిత్రనిర్మాతలు, నిర్మాతలు, అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొన్న సృజనాత్మక కార్యక్రమాలతో విజయవంతంగా ముగిసింది. కో–ప్రొడక్షన్ మార్కెట్, వర్క్–ఇన్–ప్రోగ్రెస్ ల్యాబ్, స్క్రిప్ట్ ల్యాబ్, వ్యూయింగ్ రూమ్, వివిధ పరిశ్రమ సమావేశాలు ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయి. ప్రముఖ నటుడు ధర్మేంద్రకు నివాళులు అర్పించిన అనంతరం అవార్డులు ప్రకటించగా, స్టెంజిన్ టాంకోంగ్ దర్శకత్వం వహించిన "కక్తేత్"కు 10,000 డాలర్లు, పరమిత ధర్ దర్శకత్వంలోని "ఉల్టా"కు 5,000 డాలర్లు ప్రధానం అయ్యాయి. "సింహస్థ కుంభ్"కు నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ గ్రాంట్, "ద్ మేనేజర్", "అజీ", "ఉస్తాద్ బంటూ" చిత్రాలకు రెడ్ సీ ఫండ్ సహకారం లభించాయి. "నజ్మా కా తడ్కా" స్క్రిప్ట్‌కు ప్లూటూన్ వన్ గ్రాంట్, "టీచర్స్ పెట్", "వైట్ గై" చిత్రాలకు నటన సహకారం లభించాయి. యూసీసీఎన్ సిటీ ఆఫ్ ఫిల్మ్ అవార్డు "7 టు 7" చిత్రానికి లభించగా, న్యూబే స్టూడియోస్, ప్రసాద్ కార్పొరేషన్, మూవీబఫ్ సంస్థలు "ఖోరియా", "ఖామోష్ నజర్ ఆతే హై", "బోర్న్ యెస్టర్‌డే", "చేవిట్టోర్మా", "యార్సా గాంబు", "ఆక్కట్టి"తో పాటు పలు చిత్రాలకు పోస్ట్–ప్రొడక్షన్ మద్దతు ప్రకటించాయి. దక్షిణాసియా కొత్త తరపు చిత్రకారులకు గ్లోబల్ స్థాయిలో అవకాశాలు పెంచిన ఏడాదిగా ఈ ఫిల్మ్ బజార్ నిలిచింది.

## అమృతాంజన్ యెల్లో బామ్ పునరావిష్కరణతో నాస్టాల్జియా తిరిగి




130 ఏళ్లకు పైగా భారతీయుల ఇంటింటా నమ్మకంగా ఉపయోగించబడుతున్న అమృతాంజన్ యెల్లో బామ్‌ను సంస్థ మళ్లీ క్లాసిక్ గ్లాస్ బాటిల్ రూపంలో పునరావిష్కరించి, కుటుంబాలకు మరింత విలువగా 25 శాతం అదనంగా అందిస్తోంది. స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త, ఆంధ్ర పత్రిక స్థాపకుడు కాశినాథుని నాగేశ్వరరావు పంతులు గారి చేత 1893లో ప్రారంభమైన ఈ బామ్ కాలగమనంలో తలదన్నే గుర్తింపుతో ఉపశమనానికి చిహ్నంగా నిలిచింది. ఆధునికతను అనుసరిస్తూ "హర్ దర్□ద్మిటాయే" ప్రచారంతో రెండు కొత్త టీవీసీలు విడుదల చేసిన సంస్థ, పని మధ్యలో గానీ, ప్రయాణంలో గానీ, రోజువారీ జీవితంలో వచ్చే నొప్పులను వేగంగా తగ్గించే సహజ ఉపశమనాన్ని చూపిస్తోంది. పర్యావరణహితమైన గ్లాస్ బాటిల్ ప్యాకేజింగ్‌తో పాటు నమ్మకాన్ని, బాధ్యతను ప్రతిబింబించే ఈ పునరావిష్కరణ ద్వారా అమృతాంజన్ యెల్లో బామ్ తరతరాలకు ఉపశమనాన్ని అందించే కుటుంబ సహచరంగా తన వారసత్వాన్ని మరింత బలోపేతం చేస్తోంది.

# అమెజాన్ బ్లాక్ ఫ్రైడే సేల్ భారీ ఆఫర్ల సందడి




అమెజాన్ ఇండియా నవంబర్ 28 నుంచి డిసెంబర్ 1 వరకు బ్లాక్ ఫ్రైడే సేల్‌ను ప్రకటించి, స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, ఫ్యాషన్, బ్యూటీ, కిడ్స్, గ్రాసరీస్ తదితర విభాగాల్లో లక్షలాది ఆఫర్లను అందిస్తోంది. ఆపిల్, శాంసంగ్, వన్‌ప్లస్, హెచ్‌పీ, బోట్, ప్యూమా, లోరియల్ వంటి ప్రముఖ బ్రాండ్లపై భారీ తగ్గింపులు, కొత్త ఉత్పత్తులు, ప్రత్యేక లాంచ్‌లు, డోర్‌బస్టర్ డీల్స్, ట్రెండింగ్ ఆఫర్లు, కేటగిరీ ఆధారిత కరేటెడ్ స్టోర్ల ద్వారా వినియోగదారులకు విస్తృత ఎంపికలను అందిస్తోంది. రుఫస్, లెన్స్‌ఏఐ, ఏఐ రివ్యూ హైలైట్స్, వ్యూ–ఇన్–యోర్–రూమ్ వంటి ఏఐ సాధనాల ద్వారా షాపింగ్‌ను మరింత వ్యక్తిగతీకరించి సులభతరం చేస్తోంది. ప్రీమియం మరియు బడ్జెట్ స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, హెడ్‌ఫోన్లు, క్యామెరాలు, స్మార్ట్‌వాచ్‌లు, టీవీలు, వాషింగ్ మెషీన్లు, ఫ్రిజ్‌లు, ఏసీలు, డిష్‌వాషర్లు, కిచెన్ అప్లయెన్సులు వంటి పలు ఉత్పత్తులపై 80% వరకు తగ్గింపులు లభించగా, ఫ్యాషన్, బ్యూటీ, హోం డెకర్, వింటర్ వేర్, అవుట్‌డోర్ గేర్, ఫిట్‌నెస్ ఉత్పత్తులు, పెట్ కేర్, బేబీ కేర్, గృహోపయోగ వస్తువులపై ప్రత్యేక రాయితీలు అందుబాటులో ఉన్నాయి. అమెజాన్ ఫ్రెష్‌లో గ్రాసరీస్‌పై 50% వరకు ఆఫర్లు, అలాగే ఎకో స్మార్ట్ స్పీకర్లు, ఫైర్ టీవీ పరికరాలపై ఆకర్షణీయ–ంమైన తగ్గింపులు అందిస్తూ, అమెజాన్ పే ద్వారా క్రెడిట్ కార్డ్ లావాదేవీలపై 10% వరకు సేవింగ్స్, క్యాష్‌బ్యాక్‌లు, ట్రావెల్ ఆఫర్లు వంటి అదనపు ప్రయోజనాలు అందిస్తోంది.

# స్లీప్‌వెల్ అక్రమ దోమ అగరబత్తిపై ప్రభుత్వ సీజ్




రాష్ట్ర ప్రభుత్వం 'స్లీప్‌వెల్' పేరుతో విక్రయిస్తున్న చట్టవిరుద్ధ దోమనిరోధక అగరబత్తులపై కఠిన చర్యలు ప్రారంభించి, విజయవాడలోని గోదాంల నుంచి ₹69.24 లక్షల విలువైన ప్రమాదకర సరుకును స్వాధీనం చేసుకుంది. ప్రయోగశాల పరీక్షల్లో సి.ఐ.బి.ఆర్.సి. (సెంట్రల్ ఇన్సెక్టిసైడ్స్ బోర్డు) అనుమతి లేని మెపర్ఫ్లూత్రిన్ అనే రసాయనం ఈ అగరబత్తుల్లో ఉపయోగించినట్టు నిర్ధారణ కావడంతో, వాటి విక్రయాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో కూడా తనిఖీలను వేగవంతం చేస్తూ, ప్రజలు చట్టబద్ధమైన 'సి.ఐ.ఆర్.' రిజిస్ట్రేషన్ నంబర్ ఉన్న ఉత్పత్తులనే వినియోగించాలని హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉండగా, అక్రమ దోమ నివారణ ఉత్పత్తుల విస్తరణపై ముందుగా ఆందోళన వ్యక్తం చేసిన హోమ్ ఇన్సెక్ట్ కంట్రోల్ అసోసియేషన్ (హెచ్.ఐ.సి.ఎ.) ఈ చర్యలను స్వాగతిస్తూ, స్లీప్‌వెల్‌తో పాటు ఐటెక్స్, హంటింగ్ టైగర్, సుబనిద్ర వంటి నకిలీ బ్రాండ్లపై నిరంతర దర్యాప్తు కొనసాగాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సంస్థ గౌరవ కార్యదర్శి జయంత్ దేశ్‌పాండే, మెపర్ఫ్లూత్రిన్ వంటి అనుమతి లేని రసాయనాలు ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమని హెచ్చరిస్తూ, ఆంధ్రప్రదేశ్%–%తెలంగాణ ప్రాంతాల్లోనే అక్రమ అగరబత్తుల మార్కెట్ దాదాపు ₹100 కోట్లు, దక్షిణ భారతంలో మొత్తం ₹370 కోట్ల పరిమాణం ఉన్నదని వెల్లడించారు.

## టైర్ పట్టణాల్లో ఎంఎస్ఎంఈ రుణాల్లో శ్రీరామ్ ఫైనాన్స్ పురోగతి

SHRIRAM Finance

టైర్–2, టైర్–3 పట్టణాల్లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల విస్తరణతో ఎంఎస్ఎంఈ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న వేళ, శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈ రుణ ప్రాప్యతను బలోపేతం చేస్తూ సెప్టెంబర్ 2025 నాటికి తన ఎంఎస్ఎంఈ పోర్ట్‌ఫోలియోను ₹5,640 కోట్లకు పెంచుకుంది, అలాగే దేశవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ అసెట్స్ అండర్ మేనేజ్మెంట్ ₹40,635 కోట్లకు చేరుకుంది. డిజిటల్–ఫస్ట్ లెండింగ్, స్థానిక అవసరాలకు అనుగుణంగా రూపొందించిన సేవలు, వ్యాపారాల పెరుగుతున్న రుణ డిమాండ్‌కు బలంగా తోడ్పడుతున్నాయని కంపెనీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. శ్రీనివాస్ వెల్లడించగా, భవిష్యత్తులో మరింత వినూత్నమైన, అనుకూలీకరించిన ఎంఎస్ఎంఈ ఫైనాన్సింగ్ ప్రోడక్టులు, స్మార్ట్ ఇంటెలిజెన్స్ ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, సౌకర్యవంతమైన తిరిగి చెల్లింపు విధానాలతో తెలంగాణ వ్యాప్తంగా తన సేవలను విస్తరించిప్రత్యేకంగా టైర్2 మరియు గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపార వృద్ధి, ఆర్థిక చేరిక, వ్యవస్థాపకతకు మరింత తోడ్పడాలని సంస్థ లక్ష్యం.



"మీరు మీ లక్ష్యాన్ని కనుగొనలేరుబీ మీరు దానిని నిర్మిస్తారు, ఒకేసారి ఒక ధైర్యమైన ఎంపిక."
థాలియా ఓరిన్



"కాలం అన్ని గాయాలను నయం చేయదు, కానీ వాటిని ఎలా మోయాలో అది మనకు నేర్పుతుంది."
ఫెన్రిక్ హేల్



"ప్రపంచం రెండుసార్లు మారుతుంది: మొదట మీ ఊహలో, తరువాత మీ చర్యలలో."
నెరి కాసెల్

# రేపటి నుంచి పార్లమెంటు శీతాకాల సమావేశాలు



● 10 కీలక బిల్లుల ఆమోదానికి అవకాశం ● పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం ● సభ ముందుకు రానున్న 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'

న్యూఢిల్లీ: పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి.

**బిల్లులు ఇవే..**

పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉండనున్నాయి.

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం-1992, డిపాజిటరీస్ చట్టం-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం-1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపుకోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలేయేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకురానుంది. కాగా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని అనుకున్నప్పటికీ అలాంటి ఆలోచన ఏదీ లేదని ఇటీవల కేంద్రం ప్రకటించింది. కాగా, ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. ప్రధానంగా ఎస్ఐఆర్ ఓటర్ల సవరణ జాబితా, అదానీ అంశం, ఢిల్లీ పొల్యూషన్ వంటి అంశాలను లేవనెత్తే అవకాశాలున్నాయి.

## శ్రీలంకలో దిత్వా తుపాను దెబ్బ

● 123 మంది బలి,జాడతెలియని 130మంది 35శాతం గృహాలకు నో కరెంట్ ● 43వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు ● ఆపరేషన్ సాగర్ బంధుతో భారత్ సాయం



సిలోన్ : దిత్వా తుపాను శ్రీలంకలో బీభత్సం సృష్టించింది. అతి భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు సహా కొండచరియలు విరిగిపడ్డాయి. ఫలితంగా ఇప్పటివరకు 123 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 34 మంది ఆచూకీ గల్లంతైంది. 35 శాతం గృహాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విపత్తు నిర్వహణ కేంద్రం శనివారం ఓ ప్రకటనలో ఈ విషయాలు వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయని వివరించింది. ఈ క్రమంలో 43వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు డీఎంసీ జనరల్ డైరెక్టర్ సంపత్ చెప్పారు. రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉందని తెలిపారు. శుక్రవారం కెలని నది ఒడ్డు మునిగిపోయిందని, వందల మందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని పేర్కొన్నారు. వారితో పాటు అక్కడ ఉన్న మిగిలినవారిని కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించడంపై కసరత్తు చేస్తున్నట్లు వివరించారు.

ఆపరేషన్ సాగర్ బంధుతో భారత్ సాయం : మరోవైపు వరదలతో అతలాకుతలమైన శ్రీలంకకు భారత్ ఆపన్న హస్తం అందించింది. ఆపరేషన్ సాగర్ బంధు పేరుతో ఆహార పదార్థాలు సహా ఇతర సహాయ సామగ్రిని కొలంబోకు తరలించింది. వాయుసేనకు చెందిన సీ130 సైనిక రవాణా విమానంతో పాటు నావికా దళానికి చెందిన ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ ఉదయగిరి ఇందులో పాలుపంచుకుంటున్నాయి. సీ130 సైనిక రవాణా విమానంలో 21 టన్నుల సామగ్రిని కొలంబోకు తరలించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యలు చేపట్టేందుకు 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా భారత్, శ్రీలంకకు తరలించింది.

# మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు

● భవిష్యత్తులో కూడా ఉండవ్' సీఎం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ● పార్టీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా తామిద్దరం గౌరవిస్తాం ● కాంగ్రెస్‌ను మరోసారి రాష్ట్రంలో అధికారంలోకి తిరిగి తీసుకురావడం లక్ష్యం ● బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో కీలక వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య



బెంగళూరు : కర్ణాటకలో సీఎం సీటుపై రగడ కొనసాగుతున్న వేళ కీలక పరిణామం జరిగింది. పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో పాల్గొన్న సీఎం సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ నాయకత్వ మార్పునకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. నాయకత్వ మార్పు అంశంపై పార్టీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా తామిద్దరం గౌరవిస్తామని ప్రకటించారు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని పేర్కొన్నారు. ఈ మేరకు సంయుక్త మీడియా సమావేశంలో వ్యాఖ్యానించారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తన మధ్య ఎటువంటి విభేదాలు లేవని కర్ణాటక ముఖ్యమంత్రి సీఎం సిద్ధరామయ్య స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా తమ ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు ఉండవని తెలిపారు. 2028లో జరగబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి తేవడం గురించి ఇద్దరం చర్చించుకున్నామని పేర్కొన్నారు. అలాగే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి కూడా మాట్లాడుకున్నామని అన్నారు. డీకే శివకుమార్తో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ అనంతరం సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు."అల్పాహారం బాగుంది. ఇక్కడ మేము ఏమీ మాట్లాడలేదు. డీకేసీ ఈరోజు మా ఇంటికి వచ్చారు. నన్ను తన ఇంటికి ఆహ్వానించారు. డీకే శివకుమార్, నా ప్రధాన అజెండా 2028 అసెంబ్లీ ఎన్నికలే. అలాగే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ముఖ్యమైనవి. వాటి గురించి చర్చించాం. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్ను మరోసారి రాష్ట్రంలో అధికారంలోకి తిరిగి తీసుకురావడం గురించి కూడా చర్చలు జరిపాం. ఇద్దరం కలిసి పనిచేస్తాం. డీకే శివకుమార్, నా మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు, ఇకముందూ ఉండబోవు." అని కర్ణాటక సీఎం - సిద్ధరామయ్య, అన్నారు.

'కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవిస్తాం' : నాయకత్వ మార్పు విషయంలో కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా డీకే శివకుమార్, తాను దానిని పాటించాలని నిర్ణయం చుకున్నామని సిద్ధరామయ్య తెలిపారు. రేపటి నుంచి ఎటువంటి గందరగోళం ఉండదని అన్నారు. ఇప్పటికీ ఎటువంటి గందరగోళం లేదని, కొంతమంది మీడియా రిపోర్టర్లు గందరగోళం సృష్టించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణు గోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్ ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని స్పష్టం చేశారు. 2023 శాసనసభ ఎన్నికల మాదిరిగానే 2028 ఎన్నికల్లోనూ తామిద్దరం కలిసి వెళ్లాలని నిర్ణయించుకున్నా మని వెల్లడించారు. డీకేతో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. "బీజేపీ, జేడీఎస్‌లు తప్పుడు ఆరోపణలు చేయడం అలవాటు. ఆ రెండు పార్టీలు మా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెడతామని ప్రకటనలు చేశాయి. బీజేపీకి 60, జేడీఎస్ 18 సీట్లు ఉన్నాయి. వారు మా ఎమ్మెల్యే సీట్లు 140కి దరిదాపుల్లో లేరు. విపక్షాల తప్పుడు ఆరోపణలకు ధీటుగా బదులిస్తాం. నాకు తెలిసినంత వరకు కొంతమంది ఎమ్మెల్యేలు మంత్రులు కావాలని కోరుకుంటున్నారు. వారు హైకమాండ్ను కలవడానికి వెళ్లి ఉండొచ్చు. అంటే వారు నాయకత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని కాదు. వారితో కొందరు నాతో మాట్లాడారు. ఢిల్లీకి ఎందుకు వెళ్లారో చెప్పారు. హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా మేము దానికి కట్టుబడి ఉంటాం" అని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు.

ఫలప్రదంగా సాగిన చర్చలు : డీకే శివకుమార్ సీఎం సిద్ధరామయ్యతో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ ఫలప్రదంగా జరిగిందని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. నాయకత్వ మార్పుపై హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా తాను, సిద్ధరామయ్య గౌరవిస్తామని పేర్కొన్నారు. ఇద్దరం కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. సిద్ధరామయ్యతో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ అనంతరం డీకే శివకుమార్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు."నాయకత్వ మార్పు విషయంలో పార్టీ హైకమాండ్ను ఏ నిర్ణయం తీసుకున్నా ఇద్దరం గౌరవిస్తాం. మేము పార్టీకి నమ్మకమైన సైనికులం. 2028లో మేము కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్ను మరోసారి అధికారంలోకి తీసుకొస్తాం. 2029 పార్లమెంట్ ఎన్నికల్లో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నాయకత్వంలో ముందుకు సాగుతాం. మేము గతంలో కలిసి పనిచేశాం. అందుకే కర్ణాటక ప్రజలు 2023లో మాకు భారీ మెజారిటీ ఇచ్చారు. కర్ణాటక ప్రజలకు మేము ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడం మా బాధ్యత. ఈరోజు బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో 2028 అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతిపక్షాలను ఎలా ఎదుర్కోవాలో చర్చించాం. అందరి సమ్మతంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. కాంగ్రెస్ లో ఎలాంటి గ్రూప్ రాజకీయాలు లేవు. సీఎం ఏ నిర్ణయం తీసుకున్నా ఆయన వెంట నేనున్నా" అని డీకే శివకుమార్ తెలిపారు.

## మావోయిస్టు పార్టీకి దెబ్బ మీద దెబ్బ

● వరుసగా లొంగిపోతున్న కీలక నేతలు ● ఇప్పటికే జనవరి 1వ తేదీన అందరం లొంగిపోతామని లేఖ ● తాజా లొంగుబాటులో ఎంఎంసీ ఇంచార్జి విస్తార్ మూడో ప్లాటూన్ కమాండర్ సురేంద్ర ఎలియాస్ మధ్య సీమ



రాయ్పూర్ : మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు నేత, ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ ఎలియాస్ వికాస్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆయన సహా 15 మంది మావోయిస్టులు ఆయుధాలతో మహారాష్ట్రలోని గోండియా జిల్లాలో దారేక్ష పోలీస్ట్ స్టేషన్లో లొంగిపోయారు. వచ్చే ఏడాది జనవరి 1వ తేదీన అందరం లొంగిపోతామని లేఖ విడుదల చేసిన రోజే సరెండర్ అయ్యారు. అనంత్ పై 5 రాష్ట్రాల్లో కలిపి కోటి రివార్డు ఉంది.లొంగిపోయిన వారిలో ఎంఎంసీ ఇంఛార్జి, విస్తార్ మూడో ప్లాటూన్ కమాండర్ సురేంద్ర ఎలియాస్ మధ్య సీమ సైతం ఉన్నారు. ఈయనపై 60 లక్షల రివార్డు ఉంది. 15 మంది మావోయిస్టుల పేరుపై మూడురాష్ట్రాల్లో మొత్తం 2 కోట్ల రివార్డు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. వీరి వద్ద నుంచి ఏకే 47, ఎస్ఎల్ఆర్ రైఫిల్, ఇన్సాస్ రైఫిల్, 303 రైఫిల్, సింగిల్ షాట్ ఆయుధాలు, డిటోనేటర్లు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టులను జనజీ వన స్రవంతిలో కలిపేందుకు ప్రభుత్వం తరఫున సహకరిస్తామని చెప్పారు. జనవరి 1న అందరం లొంగిపోతాం. మని గురువారం నాడు లేఖను విడుదల చేసిన అనంత్.. అదే రోజు లొంగిపోవడం వెనుక కారణాలు ఏమై ఉంటాయనే చర్చ జరుగుతోంది.ఇటు ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో వరంగల్ జిల్లాకు చెందిన శ్యాందాదా అలియాస్ పాపన్న పోలీసుల ఎదుట లొంగిపోయారు. జగదల్ పూర్లో పోలీసులు, సీఆర్పీఎఫ్ ఎదుట శ్యాం దాదా సహా 10 మంది నక్సలైట్లు సరెండర్ అయ్యారు. వీరిపై మొత్తంగా 66 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు మహిళలు ఉన్నారని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలియజేశారు.స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు పైనకు 25 లక్షల రివార్డు ప్రకటించారు. పైన ప్రధానంగా జిరామ్ లోయ దాడికి ప్రధాన సూత్రధారిగా వ్యవహరించారు. చాలా కాలంగా దర్భా డివిజన్కు బాధ్యత వహించారు. నక్సలైట్ వ్యతిరేక కార్యకలాపాలలో దళాల నుండి పెరుగుతున్న ఒత్తిడితో పాటు సీనియర్ మావోయిస్టు నాయకులు నిరంతరం లొంగిపోవడం.. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోవాలని నిరంతరం విజ్ఞప్తి చేయడంతో నక్సలైట్లు లొంగిపోయారు.అంతకుముందు మావోయిస్టు పార్టీ సంచలన ప్రకటన చేసింది. జనవరి 1న సాయుధ కార్యలు విరమిస్తామంటూ.. జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో ప్రకటన విడుదల చేశారు. ఒక్కొక్కరుగా లొంగిపోయే బదులు అంతా కలిసి లొంగిపోతామని లేఖలో పేర్కొన్నారు. కమ్యూనికేషన్ కోసం ఓపెన్ ఫ్రీక్వెన్సీ నెంబర్ కూడా విడుదల చేశారు. అయితే అధిక ప్రాధాన్యతిచ్చే సర్కార్లో వెల్లువలా మావోయిస్టుల చేరుతున్నారు. కాగా.. ఇప్పటికే అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగిపోయారు. అటు హిడ్మా ఎన్ కౌంటర్లో మావోయిస్టు పార్టీ మరింత బలహీనమైంది. వరుస ఎన్కౌంటర్లు, లొంగుబాటుతో మావోయిస్టు మనుగడకు ముప్పుగా మారింది.



# శాటిలైట్ల సమాచారానికి ఏఐ

● ప్రకృతి వైపరీత్యాల పైనా భవిష్య వాణి ● ఇస్రో మాజీ చైర్మన్ ఎస్.సోమనాథ్ ● విశ్వంలో రేపు ఏం జరగబోతోందో అంచనా వేయొచ్చు' ● టెక్టోనిక్ ప్లేట్ల నుంచి భూగర్భ జలాల దాకా అన్నింటి చిట్టా ● ఇస్రో చేతిలో చాలా రకాల ఏఐ మోడల్స్ ఉన్నాయని వెల్లడి

న్యూఢిల్లీ : ప్రకృతి వైపరీత్యాలు ఎప్పుడు సంభవిస్తాయి? ఎక్కడ సంభవిస్తాయి? అనేది ముందస్తుగా గుర్తించేందుకు శాటిలైట్లు అందించే సమాచారాన్ని ఉపయోగించొచ్చని ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ తెలిపారు. చాలా ఏళ్లుగా ఏఐ టెక్నాలజీని ఇస్రో వినియోగిస్తోందని, ఇందుకోసం ప్రత్యేక టీమ్స్ పనిచేస్తున్నాయని ఆయన చెప్పారు. ఇస్రో తన ప్రత్యేక టీమ్స్ ద్వారా వివిధ అవసరాల కోసం ఏఐ మోడల్స్, ల్యాంగ్వేజ్ మోడల్స్, డాటా డ్రివెన్ మోడల్స్, ఏఐఆధారిత మోడల్స్ను అభివృద్ధి చేయించిందని వెల్లడించారు. శాటిలైట్లు పంపే విలువైన సమాచారాన్ని వీటితో విశ్లేషణ చేయిస్తే ప్రకృతి వైపరీత్యాలను ముందస్తుగా అంచనా వేయొచ్చన్నారు. ఉత్తరాఖండ్లోని డెహ్రాడూన్లో ఏబీవీపీ 71వ జాతీయ సదస్సులో ఎస్.సోమనాథ్ ప్రసంగించారు.

**ప్రకృతి వైపరీత్యాలపైనా భవిష్య వాణి** : "శాటిలైట్లు నిత్యం భూమిపై, విశ్వంపై ఓ కన్నేసి ఉంచుతాయి. ఈ పర్యవేక్షణ ద్వారా సేకరించిన సమాచారాన్ని అవి కమాండ్ కంట్రోల్ సెంటర్లకు పంపుతుంటాయి. దీన్ని చాలా రంగాల్లో వినియోగిస్తుంటారు. ప్రకృతి వైపరీత్యాలపై ముందస్తు అంచనాలు వచ్చేందుకూ ఈ విలువైన సమాచారం దోహదపడుతుంది. ఉదాహరణకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఎలా చాలాచోట్ల, చాలాసార్లు కొండచరియలు విరిగి పడుతుంటాయి. ఇస్రో ప్రయోగించిన శాటిలైట్లు సేకరించి పంపే సమాచారాన్ని ఏఐ మోడల్స్ విశ్లేషణ చేయించి, ప్రకృతి వైపరీత్యాలపై ముందుగా అంచనాలను పొందొచ్చు. ఇందుకోసం ఇప్పటికే ఇస్రో ఒక మ్యాపు తయారు చేసింది. కొండచరియలు విరిగి పడే అవకాశాలున్న సున్నిత ప్రదేశాలు ఆ మ్యాప్లో ఉన్నాయి. ఆయా ప్రదేశాల్లో కొండచరియలు విరిగిపడొచ్చని ఏఐ మోడల్స్ గుర్తించిన వెంటనే రాష్ట్ర వాతావరణ విభాగాలకు అలర్ట్ జారీ అవుతాయి. ఈ అలర్ట్ సమాచారాన్ని పూర్తి ధ్రువీకరణ కోసం తాజా వర్షపాత సమాచారం, గ్రౌండ్ రిపోర్ట్, వర్షపాత నమూనాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి చాలా ప్రాజెక్టులను ఇస్రో అమలు చేస్తోంది" అని ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ తెలిపారు.

'శాటిలైట్ల నుంచి అందే అబ్జర్వేషన్ సమాచారాన్ని ప్రధానంగా మ్యాపింగ్ కోసం, వాతావరణ మార్పులను తెలుసుకునేందుకు, సర్వైలెన్స్ ఎజెన్సీ, వ్యూహాత్మక అవసరాలు, విద్యా సంబంధ కమ్యూనికేషన్ కోసం వినియోగిస్తుంటారు. విశ్వంలో చోటుచేసుకునే కీలక మార్పులనూ ఉపగ్రహాలు ట్రాక్ చేస్తాయి. ఆ సమాచారంతో విశ్వంలో రేపు ఏం జరగబోతోంది అనే దానిపై ఒక అంచనాకు రావొచ్చు' అని డాక్టర్ ఎస్.సోమనాథ్ వివరించారు.'శాటిలైట్లు సేకరించే జియో స్పేషియల్ డాటాలోనే ఆప్టికల్ డాటా, రాడార్ డాటా, థర్మల్ డాటా ఒక భాగంగా ఉంటాయి. ఇటీవలే ఎన్ఐఎస్ఆర్ శాటిలైట్ను ఇస్రో ప్రయోగించింది. అతిక డ్యూయల్ బ్యాండ్ రాడార్ శాటిలైట్. ఇది ప్రతి 12 రోజులకోసారి భూమికి చెందిన ఒక డీటెయిల్ ఫొటోను తీసి పంపుతుంది. ఇందులో చాలా సవివర సమాచారం దాగి ఉంటుంది. భూమిపై ఎలాంటి టెక్టోనిక్ ప్లేట్లు కదలికలు ఎలా ఉన్నాయి? భూగర్భ జలాల ఒత్తిడి ఎక్కడెక్కడ ఎంతమేర ఉంది? ఏయే చోట్ల వాతావరణ మార్పులు ఎలా జరుగుతున్నాయి? అనే ముఖ్య సమాచారాన్ని ఈ ఫొటో ద్వారా మనం గుర్తించొచ్చు. ఏఐ టెక్నాలజీ, అడ్వాన్స్ టూల్స్ ఈ ఫొటోను అధ్యయనం చేయడం చాలా ఈజీ. ఆ ఫొటోలో దాగిన అన్ని రకాల సమాచారాన్ని సేకరించి, వర్గీకరించి అందించే కెపాసిటీ ఏఐ టెక్నాలజీకి ఉంది. శాటిలైట్లు అందించే ఈ సమాచారాన్ని సమర్థంగా వినియోగిస్తే, ప్రకృతి వైపరీత్యాలు, పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు మనం ముందస్తుగా సమాయత్తం కావచ్చు. అన్ని ప్రాణ నష్టాన్ని వీలైనంత మేరకు తగ్గించేలా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టొచ్చు. చివరకు వ్యవసాయ రంగానికి కూడా ఈ సమాచారం దోహదపడుతుంది. శాటిలైట్లు ఇచ్చే సమాచారం ప్రకారం పంటలసాగు ట్రెండ్ మార్చుకోవాలి. కాలానుగుణంగా వేసే పంటల్లో మార్పులు చేసుకోవాలి' అని ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ వివరించారు.

## ఎర్రకోట నిందితులకు 10రోజులు కస్టడీ



న్యూఢిల్లీ : ఎర్రకోట పేలుడు కేసులో అరెస్టైన ముగ్గురు వైద్యులు, మత ప్రబోధకుడికి ఢిల్లీ కోర్టు 10 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించింది. ఈ ఆత్మాహుతి పేలుడుకు పాల్పడిన వ్యక్తితో సంబంధాలున్న వైద్యులు-ముజమ్మిల్ గనయి, అదీల్ రథేర్, షాహీనా సయీద్‌సహా ఇర్ఫాన్ అహ్మద్ వగాయ్ అనే మత ప్రబోధకుడిని ప్రిన్సిపల్, సెషన్స్ జడ్జి అంజు బజాజ్ చంద్నా ముందు హాజరుపరిచారు. దీనిపై విచారణ చేపట్టిన జడ్జి వారిని 10 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అప్పగిస్తూ ఢిల్లీలోని న్యాయస్థానం ఆదేశాలిచ్చింది.అంతకుముందు డాక్టర్లు ముజమ్మిల్ గనయి, అదీల్ రాథర్, షాహీనా సయీద్తో పాటు మౌల్వీ ఇర్ఫాన్ అహ్మద్ వాగేయ్లు జమ్మూకాశ్మీర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత వీరిని జాతీయ దర్యాప్తు సంస్థ కస్టడీలోకి తీసుకుంది. ఆ నలుగురు కూడా ఎర్రకోట పేలుడు కుట్రలో ప్రముఖ పాత్ర పోషించినట్టు కేంద్ర ఏజెన్సీ ఆరోపిస్తోంది. ఇప్పటివరకు ఈ కేసులో మొత్తం ఏడుగురిని అరెస్ట్ చేసినట్టు %దీనిరా% తెలిపింది. "ఆత్మాహుతి బాంబు దాడికి సంబంధించి వివిధ ఆధారాల కోసం ఏజెన్సీ అన్వేషణ కొనసాగిస్తోంది. ఈ దారుణ దాడిలో పాల్గొన్న ఇతరులను గుర్తించడానికి సంబంధిత పోలీసు దళాలతో సమన్వయంతో రాష్ట్రాల్లో సోదాలు నిర్వహిస్తోంది." అని ఒక ప్రకటనలో తెలిపింది.

# మళ్లీ భారత్‌తో నేపాల్ సరిహద్దు కయ్యం

### కొత్త రూ.100 నోటు మ్యాప్‌లో భారత భూభాగాలు





న్యూఢిల్లీ: భారత్తో మరోసారి నేపాల్ కయ్యానికి కాలుదువ్వుతోంది. గతంలో భారత్తోని భూభాగాలను కలుపుతూ మ్యాప్ విడుదల చేసిన నేపాల్.. తాజాగా రూ.100 నోటుపై భారత భూభాగాలను.. తమ భూభాగాలు అంటూ చూపిస్తూ విడుదల చేయడం తీవ్ర దుమారానికి కారణం అయింది. భారత్లో అంతర్భాగంగా ఉన్న లిపులేఖ్, కాలాపానీ, లింపియాధురా ప్రాంతాలను కలుపుతున్నట్లుగా ఉన్న మ్యాప్ను తమ కరెన్సీ నోటుపై నేపాల్ ముద్రించడంతో.. రెండు దేశాల మధ్య మరోసారి దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నాయి. నేపాల్ కొత్త రూ.100 నోటు మ్యాప్లో భారత భూభాగాలు(ఫోటో)లు- నేపాల్ దేశపు కేంద్ర బ్యాంకు తాజాగా విడుదల చేసిన రూ.100 కొత్త కరెన్సీ నోటు.. భారత్, నేపాల్ మధ్య ఉన్న సరిహద్దు వివాదాన్ని మరోసారి తెరపైకి తీసుకువచ్చింది. ఈ కొత్త రూ.100 నోటుపై ముద్రించిన నేపాల్ మ్యాప్లో భారత్ తన భూభాగాలుగా చెబుతున్న కాలాపానీ, లిపులేఖ్, లింపియాధురా ప్రాంతాలను నేపాల్ తనవిగా చూపించడం గమనార్హం. గతంలో 2020లోనే ఇదే రకమైన మ్యాప్ను విడుదల చేసిన నేపాల్.. భారత్ నుంచి తీవ్ర విమర్శలు, వ్యతిరేకతను ఎదుర్కొంది. ఇప్పుడు మరోసారి కూడా అలాంటి పనే చేయడం భారత్కు తీవ్ర ఆగ్రహం తెప్పిస్తోంది. అయితే దీనిపై నేపాల్ కేంద్ర బ్యాంకు వివరణ ఇచ్చింది.

మ్యాప్ మార్పు, భారత్ అభ్యంతరం : 2020లో అప్పటి నేపాల్ ప్రభుత్వం.. ఈ వివాదాస్పద లిపులేఖ్, కాలాపానీ, లింపియాధురా ప్రాంతాలను కలుపుతూ జాతీయ మ్యాప్ను సవరించింది. ఆ సమయంలో కేపీ శర్మ ఓలీ నేతృత్వంలోని ప్రభుత్వం రూపొందించిన ఆ మ్యాప్ నేపాల్ పార్లమెంట్లో ఆమోదం పొందింది. అయితే నేపాల్ ఇలా చేయడంపై భారత్ వెంటనే తీవ్రంగా వ్యతిరేకిస్తూ.. అభ్యంతరం వ్యక్తం చేసింది. నేపాల్ విడుదల చేసిన మ్యాప్ను ఏకపక్ష నిర్ణయమని పేర్కొన్న భారత్.. సరిహద్దు వివాదాలను ఇలా కృత్రిమంగా విస్తరించుకోవడం ఆమోదయోగ్యం కాదని తీవ్ర హెచ్చరికలు చేసింది.ఉత్తరాఖండ్లోని పిథోరాగఢ్ జిల్లాలో కాలాపానీ ప్రాంతం భాగమని భారత్ చెబుతా వస్తోంది. కానీ నేపాల్లోని ధార్చులా జిల్లాకు చెందిందని ఆ దేశం వితండ వాదన చేస్తోంది. లిపులేఖ్ పాస్ ఫార్-వెస్ట్రన్ ప్రాంతంలో కాలాపానీ ప్రాంతానికి దగ్గర్లో ఉంటుంది.

నేపాల్ కొత్త రూ.100 నోటులోని అంశాలు : ఈ కొత్త రూ.100 నోటు ముందు భాగంలో.. ఎడమ వైపున ఎవరెస్ట్ పర్వతం, కుడి వైపున ఆ దేశ జాతీయ పుష్పమైన రోడోడెండ్రాన్ వాటర్మార్క్.. మధ్యలో నేపాల్ మ్యాప్.. బుద్ధుడు జన్మస్థలమైన లుంబిని అనే పదంగా ఉన్న అశోక స్తంభం ఉండేలా ముద్రించారు. ఇక వెనుక భాగంలో.. ఒక కొమ్ము కలిగిన ఖడ్గమృగం చిత్రం, సెక్యూరిటీ థ్రెడ్, దృష్టి లోపం ఉన్నవారు గుర్తించడానికి ఒక ఉబ్బెత్తు నల్లటి చుక్కను ఏర్పాటు చేశారు.

నేపాల్ రాష్ట్ర బ్యాంక్ వివరణ : కొత్త రూ.100 నోటులో మ్యాపు మార్చడంపై నేపాల్ కేంద్ర బ్యాంక్ ప్రతినిధి స్పందించారు. నేపాల్ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా పాత రూ. 100 నోటులో ఉన్న మ్యాప్ను కొత్తగా అప్డేట్ చేసినట్టు వెల్లడించారు. నేపాల్లో చలామణిలో ఉన్న అన్ని కరెన్సీల్లో రూ.100 నోటుపై మాత్రమే ఆ దేశ మ్యాప్ను ముద్రిస్తారు. మిగతా ఏ కరెన్సీపైనా ఈ నేపాల్ మ్యాప్ ఉండదు.



"సహనం అనేది కనిపించని వాటిని విశ్వసించే కళ."
- అర్వెన్ లైస్మర్



"గొప్పతనం చాలా అరుదుగా బిగ్గరగా ఉంటుంది. అది స్థిరత్వం ద్వారా గుసగుసలాడుతుంది."
- కేల్ డర్నిన్



"ఒక కల మీరు దానిని మసకబారడానికి నిరాకరించిన క్షణంలోనే నిజమవుతుంది."
- ఎలిరా మోండిస్

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- మంత్రి పొంగులేటికి ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత
- త్వరలో సంఘాలతో సమావేశమై పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మంత్రి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూకే.ఎఫ్) రాష్ట్ర కమిటీ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం మంత్రి చాంబర్లో టీడబ్ల్యూజేఎఫ్ సీనియర్ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అడ్ హాక్ కమిటీ కన్వీనర్ పి.రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య, ఉపాధ్యక్షులు పి. రాధిక, గుడిగ రఘు, బి.రాజశేఖర్, కార్యదర్శి ఈ చంద్రశేఖర్, హెచ్ యూ జే అధ్యక్షులు బి అరుణ్ కుమార్, నాయకులు అచ్చిన ప్రశాంత్ తదితరులు మంత్రిని కలిశారు. దాదాపు గంటపాటు జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. వెంటనే అక్రిడిటేషన్లు ఇవ్వాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో కొత్త ఆరోగ్య కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇండ్లస్థలాల విషయంలో కొత్త విధానం తీసుకురావాలని మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఇండ్లస్థలాల సమస్యలతో జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టుతో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు రూ. 20 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని సూచించారు. మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట పనిచేసే చోట నుంచి ఇంటివరకు రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ వసతిని ప్రవేశపెట్టాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమటీలు ఏర్పాటు చేయాలనీ, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి అటాక్స్



కమిటీని నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి త్వరలో జర్నలిస్టుల సంఘాలతో సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అంతకుముందు సమాచార శాఖ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డిఎస్ జగన్‌కు సైతం వినతి పత్రాలు అందజేశారు.

## ఎమ్మిగనూరు రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు విచారం

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద రెండు కార్లు ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. హృదయ విదారక ఘటనపై స్పందించిన సీఎం చంద్రబాబు..మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరో ముగ్గురికి అత్యవసర వైద్య సహాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీ లు హుటాహుటిన ఘటనా స్థలికి వెళ్లారు. మృతి చెందిన ఐదుగురు కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్టు అధికారులు సీఎంకు తెలియచేశారు.

## రాజ్యాంగ హక్కుల బాధ్యతలు తెలుసుకోవాలి

**హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయ చాన్సలర్ జస్టిస్ ఎల్.నరసింహ రెడ్డి**




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : రాజ్యాంగ హక్కుల బాధ్యతలు తెలుసుకున్న రోజున వాటి ప్రాధాన్యత తెలుస్తుందని హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయ చాన్సలర్ జస్టిస్ ఎల్.నరసింహ రెడ్డి తెలిపారు. కేంద్ర సమాచార శాఖ నేతృత్వంలో హైదరాబాద్ నారాయణ గూడ లోని కేశవ్ మెమోరియల్ కళాశాల లో రాజ్యాంగం పై ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈనెల 30 వరకు జరగనున్న ఈ ప్రదర్శన జరగనుంది. జంట నగరాల్లోని వివిధ లా కళాశాల లకు చెందిన విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జస్టిస్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం పై ప్రతి ఒక్కరికి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత అని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కలిగి ఉన్నారని అన్నారు.

సిబిసి సహాయ సంచాలకులు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పోటో ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు.ఈనెల 30 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందన్నారు.గత 4రోజులుగా అనేక మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నారని అన్నారు.విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు.

# వేగంగా కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ పనులు

**యూనిట్‌ని తనిఖీ చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాజీపేటలో రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం నాడు ఆయన కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను తనిఖీ చేశారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఇతర సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రి రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ నిర్మాణంలోనున్న ప్రదేశాలను సందర్శించి , కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. పని ప్రదేశాలలో తీసుకుంటున్న భద్రతా చర్యలను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మీడియా ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం త్వరలో సాకారమవ్వబోతోందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2023లో కాజీపేటలో రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని, పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 521 కోట్ల వ్యయంతో రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్‌ఎల్) నిర్మాణం చేపట్టిందని ఆయన తెలియజేశారు. రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ లో ప్రధాన షాప్, టెస్ట్ షాప్, పెయింట్ షాప్, స్టోర్ వార్డ్, అడ్మినిస్ట్రేషన్ బ్లాక్, రెస్ట్ హౌస్, సెక్యూరిటీ, టాయిలెట్ బ్లాక్‌లు, సరిహద్దు గోడ, ఆర్.యు.బి, అంతర్గత రైల్వే ట్రాక్, రోడ్లు, ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ మరియు క్యాంటీన్‌లను నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా, 1 మెగావాట్ల పైకప్పు సోలార్ ప్లాంట్, పగటిపూట సహజంగా గాలి వెలుతురు అందే విధంగా ఏర్పాటు, ఎల్.ఇ.డి లైటింగ్, మురుగునీటి శుద్ధి కర్మాగారం, వ్యర్థ జలాల రీసైక్లింగ్ ప్లాంట్, ఇంకుడుగుంతల ఏర్పాటు ద్వారా నీటి పొదుపు మొదలైన పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికీ 75 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని, వచ్చే ఏడాది నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలియజేశారు. ఆర్.ఎం.యులో 16 కోచ్ల మెము రేక్‌లను తయారు చేయాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. రాబోయే రైల్వే



మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టు లో ఈ ప్రాంతంలోని యువతకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. గౌరవ ప్రధానమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలు అపూర్వమైన అభివృద్ధిని సాధిస్తున్నాయని, అది వందే భారత్ రైళ్లు, విద్యుదీకరణ, కొత్త రైళ్లు, అమృత్ స్టేష న్లు, కవచ్ మొదలైనవి ఉన్నాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ముందుగా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్వాగతోపన్యాసం చేశారు. ఆర్.వి.ఎన్.ఎల్. చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ పి.వి.సాయిప్రసాద్ ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్యాంశాలను మీడియాకు వివరించారు. ముందుగా శనివారం ఉదయాన జి. కిషన్ రెడ్డి వరంగల్ రైల్వే స్టేషన్‌ను పరిశీలించారు. రైలు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం మరియు ప్రయాణీకుల అనుభూతిని పెంపొందించడం అనే లక్ష్యంగా వరంగల్ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసినట్లు మరియు ప్రయాణీకుల సౌకర్యాలు మరియు వసతులను ఆయన సమీక్షించారు. ఈ సమీక్షలో వారితోపాటు దక్షిణ మధ్య రైల్వే సీనియర్ అధికారులు హాజరయ్యారు.

## నిజమైన శ్రీవారి భక్తుడు వైవి సుబ్బారెడ్డి



విజయవాడ : ఈరోజు విజయవాడ సిట్ కార్యాలయానికి విచ్చేసిన అనంతరం తాడేపల్లిలోని వారి నివాసంలో రాజ్యసభ సభ్యులు టిటిడి మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేతివృత్తుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్.ఈ సందర్భంగా తోలేటి శ్రీకాంత్ మాట్లాడుతూ కల్తీ నెయ్యి పేరుతో కూటమి ప్రభుత్వం నిజమైన శ్రీవారి భక్తుడు వైవి సుబ్బారెడ్డి పైన ఆరోపణలు నిందలు వేయటం చాలా బాధాకరం అని అన్నారు.ఉదయం గోపూజతో దినచర్య ప్రారంభించే వైవి సుబ్బారెడ్డి దంపతులు, నిరంతరం భక్తి మార్గంలో ఉండే వైవి సుబ్బారెడ్డి పై ఇటువంటి ఆరోపణలు చేసి వారిని ఇబ్బందులు గురిచేయాలని చూడటం చాలా దారుణం అని అన్నారు.రెండుసార్లు టీటీడీ చైర్మన్ గా వచ్చిన అవకాశాన్ని ఆ దేవదేవుడు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఇచ్చినటువంటి అవకాశంగా భావించి హెూదాతో కాకుండా సేవాభావంతో టీటీడీ అభివృద్ధికి నిరంతర కృషి చేసిన వైవి సుబ్బారెడ్డి పట్ల ఈరోజు కూటమి ప్రభుత్వం ప్రవర్తిస్తున్న తీరు చాలా దారుణం.వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రెండుసార్లు చైర్మన్గా పనిచేసిన వై. వి సుబ్బారెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు.ఇప్పటికీ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న శ్రీవాణి టికెట్లు గాని దేశవ్యాప్తంగా శ్రీవారి దేవాలయాలు నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుంది.

ఆయన హయాంలో ఎటువంటి వివాదా లకు తావు లేకుండా భక్తులకు శ్రీవారి దర్శనం, సౌకర్యాలు అందించడంలో వారు ఎంతగానో సఫలీకృతమయ్యారు. అటువంటి వారిపైన ఇటువంటి ఆరోపణలు చేసి ఇబ్బంది పెట్టడం చాలా దారుణం. దీన్ని శ్రీవారి భక్తులే కాకుండా యావత్తు హిందూ భక్తులు అందరూ ఖండించాల్సినటువంటి అవసరం ఉందని తెలిపారు. నిజమైన శ్రీవారి భక్తున్ని ఇబ్బంది పెడుతున్నా వారు తప్పక తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు.

## ఫలించిన ఎంపీ గడ్డం వంశీ పోరాటం

**రామగుండం-మణుగూరు రైల్వే లైన్‌కు గ్రీన్ సిగ్నల్..**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దాదాపు పదేళ్లకుగా పెండింగ్‌లో ఉన్న రామగుండం%-%మణుగూరు కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర రైల్వే శాఖ నుండి ఇన్-ప్రిన్సిపల్ అప్రూవల్ (సూత్రప్రాయ ఆమోదం) లభించింది. ఎంపీ గడ్డం వంశీకృష్ణ పోరాట ఫలితంగానే రైల్వే సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు పెద్దపల్లి ప్రజలు. ఈ సందర్భంగా ఎంపీ వంశీ మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మక రామగుండం%-%మణుగూరు కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ఇప్పటికే సిద్ధమైందని, సుమారు రూ4 వేల కోట్ల వ్యయంతో ఈ కొత్త రైల్వే మార్గాన్ని త్వరలో ప్రారంభించేందుకు రైల్వే శాఖ ముందుకు రావడం చారిత్రక పరిణామమని హర్షం వ్యక్తం చేశారు. ఈ రైల్వే లైన్ సింగరేణి కార్మికులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు, బొగ్గు రవాణాకు ఎంతో ఉపయోగపడటమే కాకుండా ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద పండగ అయిన సమ్మక్క సారక్క జాతరకు వెళ్ళే వేలాదిమంది ప్రయాణికులకు ఈ రైల్వే లైన్ గొప్ప అవకాశమని తెలిపారు. దీంతో మంథని, మేడారం భక్తులకు ప్రత్యేక కనెక్టివిటీ పెరుగుతుందని చెప్పారు. గత పదేళ్లలో వెనుకబడిన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంలో భాగంగానే తాను ఈ ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టానని స్పష్టం చేశారు. పెద్దపల్లి%-%మంచిర్యాల ప్రాంతాల్లో రైల్వే లైన్స్, రోడ్లు, ఎన్ హెచ్ -63 అభివృద్ధి తమ ఇవన్నీ మా ప్రధాన అజెండా తెలిపారు.

# కవిత మాట్లాడేది ప్రజలు లేవనెత్తిన అంశాలే

- వేముల ప్రశాంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా?
- తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ జగృతి జనం బాటలో భాగంగా తమ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిజామాబాద్ జిల్లాలో ఇటీవల పర్యటించారని, అక్కడ ప్రజలు లేవనెత్తిన సమస్యలు, అంశాల గురించే కవిత మాట్లాడితే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిలో ఎందుకు అసహనం వస్తోందని జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ అన్నారు. జిల్లాల్లో కవిత పర్యటిస్తు అక్కడి నేతలపై మాట్లాడాల్సి వస్తుందని, దీంతో బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు నాయకులు తట్టుకోవటం లేదని మండిపడ్డారు. కవిత ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా తిరిగి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. శనివారం నాడు జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పీఆర్వో కామెర నవీన్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ తదితరులతో కలిసి మాట్లాడుతూ వనపర్తిలో రెండు రోజుల పర్యటనలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆగడాలను కవిత వద్ద ప్రజలు తమ గోడు వెళ్లబోసుకున్నారన్నారు. బినామీ పేర్లతో లావణీ పట్టాలు ఉన్న భూములు కూడా కొనుగోలు చేసిన విషయాన్ని చెప్పారని, అక్కడి నదిని ఆనుకొని ఉన్న భూమిని కూడా కబ్జా చేశారని చెప్పారన్నారు. .. కేవలం ఆ సంవత్సరం యాసంగి సీజన్ పంటలను కాపాడేందుకు మాత్రమే ఆ నీటిని ఉపయోగించారు. ఆ తర్వాత వరుసగా భారీ వర్షాలు కురవడంతో ఎప్పుడూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నిజాం సాగర్ కు నీటిని




తరలించాల్సిన అవసరం రాలేదు. 2023 జూలైలో ఎస్ఆర్ఎస్ పీ పునరుజ్జీవం ప్రాజెక్టు ద్వారా 2.50 టీఎంసీల నీటిని ఎస్ఆర్ఎస్పీలోకి ఎత్తిపోశారు.. ఆ తర్వాత ఎగువ నుంచి వరద రావడంతో ఎత్తిపోసిన నీళ్లతో పాటు వరద నీళ్లు స్పెల్ వే గేట్ల ద్వారా గోదావరిలోకి .. ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలను దాటుకొని బంగాళాఖాతంలోకి చేరింది వాస్తవం కాదా.. మరి శ్రీరాంసాగర్ ను కాళేశ్వరం నీళ్లతో నింపామన్న ప్రశాంత్ రెడ్డి మాటలు ఎలా నిజమవుతాయి. కాళేశ్వరం ద్వారా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు నీళ్లు ఎక్కడ వచ్చాయో చూపించడానికి మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి సిద్ధమా? అని ప్రశ్నించారు.

## మింగ మెతుకు లేదు మీసాలకు సంపంగి నూనె

- భూ సమీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ లూటీ
- అమరావతి అంటే పండ్లు-కూరగాయలు కాదు
- అమరావతి అంటే ఆంధ్రుల ఆత్మగౌరవం
- వైఎస్ శర్మిలా రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి అమరావతి భూ సేకరణ పేరుతో జరుగుతున్న రియల్ ఎస్టేట్ లూటీని తీవ్రంగా ఖండించారు. మొదటి విడతలో సేకరించిన 54 వేల ఎకరాల వినియోగంపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆమె సూటిగా డిమాండ్ చేశారు. రాజధాని పేరుతో 11 ఏళ్లుగా పిచ్చి మొక్కలు తప్ప అభివృద్ధి ఏది జరగలేదని, 29 వేల మంది రైతుల నమ్మకాన్ని చంద్రబాబు చెరిపేస్తున్నారని ఆరోపించారు. మొదటి దశలో 54 వేల ఎకరాలతో "ప్రపంచ స్థాయి గ్లోబల్ సిటీ" కడతామని చెప్పి, ఇప్పుడు రెండో విడత పేరిట 20 వేల ఎకరాలు సేకరించడానికి ప్రయత్నించడం పూర్తిస్థాయి మోసమని పేర్కొన్నారు. అమరావతి అంతర్జాతీయ సిటీ అవుతుందంటే రెండో విడత భూములు అవసరమని చెప్పడం బ్లాక్ మెయిల్ తప్ప మరొకటి కాదని శర్మిలా విమర్శించారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ కోసం 5 వేల ఎకరాలు అడగడం అతి దూరమైన రాజకీయమని, ముంబై, భోగాపురం, గన్నవరం విమానాశ్రయాలు తక్కువ ఎకరాల్లో నడుస్తున్నప్పుడు అమరావతికి అంత పెద్ద విస్తీర్ణం కావడం అనుమానాస్పదమని విమర్శించారు. . ఇప్పటికే 58 వేల కోట్లు అప్పులు తెచ్చి, మరో లక్షల కోట్ల అప్పులు తీసుకొచ్చే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రభుత్వం చేపట్టిన రెండో విడత భూసేకరణ పూర్తిగా కార్పొరేట్ ప్రయోజనాల కోసం, ప్రత్యేకించి అదానీ-అంబానీ సమూహాల కోసమే జరుగుతున్న రాజకీయ కుట్ర అని ధ్వజమెత్తారు. అమరావతి రైతుల వద్ద ఉన్న భూములను మళ్లీ సేకరించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు పూర్తిగా అన్యాయమని, రైతులను బెదిరించి ఒత్తిడి చేయడం అసహ్యకరమని ఆమె తెలిపారు. "రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ మాఫియా నడుస్తోంది. రైతుల భూములను బలవంతంగా తీసుకోవాలనే ఈ ప్రభుత్వ విధానం మాఫియా పద్ధతులను తలపిస్తోంది. అమరావతి రైతులను బెదిరించడం వెంటనే ఆపాలి" అని శర్మిలా హెచ్చరించారు.

## ఉద్యోగుల పెండింగ్ బిల్లులు రూ. 707.30 కోట్లు విడుదల

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు సంభంసించిన రూ. 707.30 కోట్లు విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం బట్టి పక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ సీఎం ఆదేశం మేరకు ఆర్థిక శాఖ అధికారులు నవంబర్ నెలకు సంబంధించి రూ.707.30 కోట్ల పెండింగ్ బిల్లులను శనివారం విడుదల చేశారు. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీలో భాగంగా ప్రతినెల రూ. 700 కోట్లకుపైగా నిధులను విడుదల చేస్తూ వస్తున్నారు. అందులో భాగంగా ఈనెల రూ. 707.30 కోట్లను ఉద్యోగుల పెండింగ్ బిల్లులను ఆర్థిక శాఖ విడుదల చేసింది. నవంబర్ తో వరుసగా నాలుగు నెలలుగా ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగుల బకాయిలను చెల్లిస్తూ వస్తోంది. ఇందులో గ్రాట్యుటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్స్, అడ్వాన్స్ లకు సంబంధించిన బిల్లులు ఉన్నాయి.

## హిల్ట్ పాలసీ పారదర్శకత ఉంటే మంత్రి ఉత్తమ్ ఎందుకని చర్చకు రాలేదు?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ ఫర్మేషన్ హిల్ట్ పాలసీ ప్రతిపక్షాలకు అర్థం కాలేదనడం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దివాళాకోరుతనానికి నిదర్శనం. ప్రభుత్వ విధానంలో పారదర్శకత ఉంటే, దానిపై చర్చించేందుకు అసెంబ్లీ మీడియా పాయింటుకు రమ్మని నేను నిన్న చేసిన సవాలును మంత్రి ఉత్తమ్ ఎందుకు స్వీకరించలేదు. అంటే హిల్ట్ పాలసీలో పారదర్శకత లేదని రుజువైనట్టే కదా అని అన్నారు. రూ.ఆరు లక్షల 29 వేల కోట్ల భూములను రూ.ఐదు వేల కోట్లకే ఎందుకు కట్టబెడుతున్నారు? హిల్ట్ పాలసీలో ఎలాంటి కుంభకోణానికి అస్కారం లేదంటున్న మంత్రి ఉత్తమ్ గారు ... మేము ఆరు రోజులుగా అడుగుతున్న ప్రశ్నలకు ఎందుకు సమాధానాలు చెప్పడం లేదు. ఏ ప్రాతిపదికన హిల్ట్ పాలసీని రూపొందించి రూ.ఆరు లక్షల 29 వేల కోట్ల విలువైన భూములను రూ.ఐదు వేల కోట్లకు ఎందుకు కట్టబెడతున్నారనే ప్రశ్నకు సమాధానమేదీ? కోకాపేటలో ఎకరం ధర రూ.151 కోట్లు. మరి పారిశ్రామిక వాడల్లో భూముల ధర రూ.54 లక్షలా?కోకాపేటలోని భూములకు హెచ్ ఎం డి ఏ నిన్న శుక్రవారం రెండో విడత నిర్వహించిన వేలంలో ఎకరానికి రూ.151 కోట్ల ధర పలికింది. మొన్న ఎకరం ధర రూ.137కోట్లు. ఈ లెక్కన హిల్ట్ పాలసీలో భాగంగా 22 పారిశ్రామిక వాడల్లో ఉన్న భూముల ధర సగటున ఎకరం సుమారు రూ.68 కోట్లుగా ఉంటుందని అంచనా. ఆ మేరకు ప్రభుత్వం కన్వర్షన్ చేస్తున్న 9292 ఎకరాలకు మార్కెట్ ధర ప్రకారం వచ్చే మొత్తం రూ.ఆరు లక్షల 29 వేల కోట్లు. ఈ లెక్కలు తప్పని మంత్రి ఉత్తమ్ చెప్పదలచుకున్నారా? ప్రభుత్వం ఈ భూములను ఎకరం రూ.54 లక్షలకే ఇచ్చేయడం లూటీ కాక మరేమిటి? బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఇండస్ట్రియల్ ల్యాండ్ స్కాం కాంగ్రెస్ సర్కారుకు ఆదర్శమా? హిల్ట్ పాలసీ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తెచ్చింది కాదని, దీనిపై గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే చర్చ జరిగిందంటున్న మంత్రి ఉత్తమ్ ... బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిని, అక్రమాలను ఆదర్శంగా తీసుకుంటున్నారా చెప్పాలి. బీఆర్ఎస్ చేసిన భూ బాగోతాన్ని కాంగ్రెస్ మంత్రులు ఎందుకు బయట పెట్టడం లేదు. బీఆర్ఎస్ హయాంలో పారిశ్రామిక భూముల బదలాయింపులలో జరిగిన తప్పిదాలను బయట పెడుతామని మీ క్యాబినెట్ సబ్ కమిటీ సహచరులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు మాట్లాడారు కదా, మరి ఎందుకని బయటపెట్టడం లేదు. బీఆర్ఎస్ పెద్దలతో మీకున్న మ్యాచ్ ఫిక్సింగ్ ఏంటి. బీఆర్ఎస్ హయాంలో గ్రిడ్డు పాలసీ పేరుతో ల్యాండ్ స్కాం జరిగింది కదా! ఇపుడు రేవంత్ సర్కార్ చేస్తున్న ల్యాండ్ స్కామునే గతంలో బీఆర్ఎస్ సర్కార్ కూడా హైదరాబాద్ గ్రిడ్ పాలసీ చేసిందని మంత్రి శ్రీధర్ బాబు అంగీకరించారు. అజామాబాద్, కూకట్‌పల్లి, హాఫీజ్‌పేటలోని పారిశ్రామిక భూములకు ఫ్రీ హెూల్డ్ పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వమే యాజమాన్య హక్కులు కల్పించిందని, ఈ మేరకు 2023 ఆగస్టు 20న జీవోను జారీచేశారని శ్రీధర్‌బాబు తెలిపారు.

# విద్యుత్ గణాంకాలు పొంతన లేవు

- మంత్రులకు మాజీ మంత్రి హరీశ్ రావు కౌంటర్
- మక్తల్ వద్ద 800 మెగావాట్ల థర్మల్ ప్లాంటు ఏర్పాటు ఏమైంది
- నాడు యాదాద్రి తప్పు అయితే, నేడు మక్తల్ ఒప్పు అవుతుందా?

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యుత్ పై అసెంబ్లీ సాక్షిగా మీరు విడుదల చేసిన స్టేట్ పవర్ సెక్టార్ శ్వేతపత్రం, ఇటీవల విడుదల చేసిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025, మీడియా సమావేశంలో మీరు ప్రదర్శించిన విద్యుత్ గణాంకాలు ఒక దానికి మరొకటి పొంతన లేకుండా ఉన్నాయనే కనీస అవగాహన మీకుందా అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబులకు బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు శనివారం నాడొక ప్రకటనలో కౌంటర్ వేశారు. డిప్యూటీ సీఎంగా, విద్యుత్ మంత్రిగా రెండేళ్లు పూర్తయినప్పటికీ.. మీ శాఖలోని విషయాలపై మీకు ఏమాత్రం అవగాహన లేకున్నప్పటికీ ఇతరులను అన్ ఫిట్ ఫర్ పాలిటిక్స్ అని కామెంట్ చేయడం మీకు తగునా? అని మండిపడ్డారు. మీ అధికారులు ఒక్కో సారి, ఒక్కో లెక్కలతో.. మీ చేతుల మీదుగానే ఆవిష్కపరింప చేస్తున్నారంటే మీ శాఖపై మీకు కనీస అవగాహన కూడా లేదన్నది స్పష్టం. ప్రభుత్వానికి కమీషన్లపై ఉన్న శ్రద్ధ, పాలసీలపై ఉండి ఉంటే.. ఈ పొరపాట్లు జరగవు కదా అని హరీష్ రావు అన్నారు. మక్తల్ వద్ద 800 మెగావాట్ల థర్మల్ ప్లాంటు ఏర్పాటు చేస్తామని స్వయంగా మంత్రులే చెప్పింది అబద్దమా? అని ఆయన నిలదీశారు. మీరు ఒక్కో సందర్భంలో ఒక్కో రకంగా లెక్కలు చెబుతున్నారన్న విషయం కూడా మీకు తెలియదు . మీరు రెండు సంవత్సరాలుగా విడుదల చేసినవి ఏమిటో, ఇప్పుడు చెబుతున్నవి ఏమిటో అందులో కొన్ని మచ్చుకు వివరిస్తున్నాను. 1, మీ శ్వేతపత్రం పేజీ నెం.7లో 01-12-2023 నాటికి సోలార్ కెపాసిటీ 6123 మెగావాట్లు అని చెప్పారు. మొత్తం కాంట్రాక్టెడ్ కెపాసిటీ 19,475 అని చెప్పారు. 11-01-2025 నాడు మీరు విడుదల చేసిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ పేజీ నెం.8లో కరెంట్ ఇన్స్టాల్డ్ కెపాసిటీ 5,415 మెగావాట్లు అని మొత్తం 7,889 మెగావాట్లు అని చెప్పారు అన్నరని వివరిస్తు..2023లో 6123 మెగావాట్లు ఉంటే, 2025 నాటికి 5,415 మెగావాట్లు ఎట్ల అయ్యింది? పెరుగుతుందా? తగ్గుతుందా? నిన్న మీరు ప్రదర్శించిన పీపీటీలో ఏం లెక్క చెప్పారో మీకు తెలుసా? గతంలో ప్రకటించిన పాలసీ, శ్వేతపత్రంతో పోల్చి చూసుకున్నారా? 2, మీ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ పేజీ నెం.8లో తెలంగాణ కరెంట్ కాంట్రాక్టెడ్ కెపాసిటీ 26,212 మెగావాట్లు అన్నరు అదే పాలసీ పేజీ నెంబర్ 10లో 2029-30 నాటికి 49,104 మెగావాట్లు అన్నరు. 2034-35కు 66,694 మెగావాట్లు అన్నారు, అంటే మీరు పెట్టుకున్న లక్ష్యంలో 2029-30 నాటికి 1729 (15,893-14,164) మెగావాట్ల థర్మల్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నరు. మొన్న మీరిచ్చిన క్యాబినెట్ నోట్ ప్రకారం, 2,400 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నరు. మీరే ఇచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని ఎందుకు తుంగలో తొక్కారు? ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం, 1600 మెగావాట్ల ఎన్టీపీసీ పవర్



అందుబాటులో ఉండగా, ఎన్టీపీసీతో ఒప్పందం చేసుకోకుండా ఎందుకు హడావుడిగా 2400 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్స్ నిర్మాణానికి వెళ్తున్నారు? ఎందుకంటే ఇది 50వేల కోట్ల బడా స్కాం కాబట్టి. 2025 ఎనర్జీ పాలసీ కాపీ 10వ పేజీలో 2034-35 వరకు థర్మల్ విద్యుత్ ఉత్పత్తి 16,966 మెగావాట్ల ఉత్పత్తి మాత్రమే లక్ష్యంగా పెట్టుకున్నరు. మరి ఈరోజు మాత్రం 5000-6000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ లోటు ఉండబోతున్నదని ఎట్లా అన్నారు?

## ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు



ముండ్లమూరుమేజర్ న్యూస్. ఉపాధ్యాయుల క్రీడా పోటీలకు ఎంపిక కార్యక్రమం శనివారం జరిగింది. మహిళా ఉపాధ్యాయులకు ఈరోజు జరిగిన త్రోబాల్ సెలక్షన్ నందు మొత్తం 13 మంది మహిళా ఉపాధ్యాయులు చక్కటి ప్రదర్శన చేసి డివిజన్ స్థాయికి ఎంపికయ్యారు. పి అనితా స్వాతి,భవనం శ్రీదేవి,బండి సుభాషిణి,పోలం పద్మ, వందనకుమారి,కార్యంపూడి పద్మావతి,పి.వి పద్మావతి,జి. రాణి జి. గ్రేసీ,సిద్దు అంజనీకుమారి, వై. కుమారి, పద్మావతి, కే. లక్ష్మీరాజ్యం. ఎంపికయ్యారు. ఈనెల 13, 14 తేదీలలో ఒంగోలులో జరిగే డివిజనల్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలలో పాల్గొంటారు. అదే విధంగా పురుష ఉపాధ్యాయులకు సోమవారం క్రికెట్ పోటీలు నిర్వహించబడతాయి. ఈ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన చేసిన క్రీడాకారులలో 16 మందిని మండల క్రికెట్ టీం గా ఎంపిక చేసి వారిని కూడా ఈ నెల 13, 14 తేదీల్లో జరిగే డివిజనల్ స్థాయి పోటీలకు ఒంగోలు పంపవలసి ఉంటుందని మండల విద్యాధికారి షేక్ కాలేషావలి తెలిపారు.



# భారతీయ కళా మహోత్సవం

# కళల కదంబం

సికిందరాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఈనెల 22వ తేదీన భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా ప్రారంభమైన భారతీయ కళా మహోత్సవం 30వ తేదీన ముగియనుంది. పశ్చిమ్ కి పరంపర అనే థీమ్ తో ప్రారంభమైన ఈ ఉత్సవంలో అయిదు పశ్చిమ భారత రాష్ట్రాలైన గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, గోవా, డమన్ & డీయూ, దాద్రా & నగర్ హవేలీకి చెందిన వందలాది మంది కళాకారులు తాము స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులతో వివిధ స్టాళ్ళను ఏర్పాటు చేశారు. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, జౌళి మంత్రిత్వ శాఖ, పర్యాటక మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు.

## రాష్ట్రపతి నిలయం లో వందలాది మంది కళాకారుల ప్రదర్శనలు











ఈ ప్రదర్శన ప్రధాన ఉద్దేశం: భారతదేశంలోని వివిధ ప్రాంతాల సాంస్కృతిక ఐక్యతను ప్రోత్సహించడంతో పాటు, ప్రాంతీయ కళాకారులకు జాతీయ స్థాయి వేదిక కల్పించడం. అలాగే మహిళల హస్తకళలను ప్రోత్సహించడం ద్వారా వారికి ఆర్థిక స్వావలంబన కల్పించడం, దీంతో పాటు సాధరణ ప్రజానీకానికి చారిత్రక రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించే అవకాశం కల్పించటం... మొదలైనవి.

ఈ ఉత్సవంలో ముఖ్యంగా చేనేత వస్త్రాలు, అలంకరణ సామాగ్రి, టెర్రకోట బొమ్మలు, లేసుతో అల్లిన వస్త్రాలు మొదలైనవి సందర్శకులను అమితంగా అకట్టుకుంటున్నాయి, ఇంకా గుజరాత్ కళ అయిన లిప్పన్ ఆర్ట్, పిటోరా పెయింటింగ్స్, అలాగే దాద్రానగర్ కు చెందిన వర్లే పెయింటింగ్స్, బానితాని వర్క్, మహారాష్ట్ర ప్రత్యేకతతో పైథాని నేత చీరలు, మధుబని పెయింటింగ్స్, రాజస్థాన్ టెర్రకోట బొమ్మలు, అజ్రక్ హ్యాండ్ ప్రింట్స్ తో తయారైన వస్త్రాలు , గోవా చేనేత మహిళలు స్వయంగా నేసిన చీరలు, షెల్ క్రాఫ్ట్ బొమ్మలు , ఇవే కాకుండా ఇక్కడి పోచంపల్లి, గొల్లభామ చీరలు కూడా ఈ ప్రదర్శనలో భాగమయ్యాయి. ఇలా అయిదు పశ్చిమ భారత రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు అన్నీ ఒకే వేదికపై కొలువుదీరి గత వారం రోజులుగా నగర ప్రజలకు వీనులవిందు చేస్తున్నాయి. ఈ కార్యక్రమం ప్రారంభమైన ఏడు రోజుల్లోనే సందర్శకుల సంఖ్య లక్ష దాటిందని, వారాంతంలో సందర్శకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఇక్కడి సాంస్కృతిక వేదికపై పలు రాష్ట్రాలకు చెందిన కళాకారులు సంప్రదాయ నృత్యాలు, వాద్య కచేరీలతో సంగీత ప్రియులను అలరిస్తున్నారు. ఏడురోజుల్లో సుమారు 298 కళాకారులతో 29 జానపద ప్రదర్శనలు జరిగాయి. వాటిలో రాజస్థాన్ %–% లాల్ అంగీ, మాషక్ వదన్, రావణ హట్ట, బహురూపియా, కల్బేలియా నృత్యం, మయూర్ నృత్యం, భావాయిబీ గోవా – ఘుమట్ వదన్, సమయి నృత్యంబీ గుజరాత్ – సిద్ది ధమాల్, తల్వార్ రాస్, గార్బబీ మహారాష్ట్ర – ఢోల్ తాషా, లేజిమ్, సోంగి ముఖోటా, లవణి–కోలిబీ దాద్రా, నగర్హవేలి, డామన్, డయ్యూ – భోవడ, తర్పానృత్యం మొదలైనవి సందర్శకులను ఆకట్టుకున్నాయి.

సాంస్కృతి ప్రదర్శనలతో పాటు, అద్భుతమైన ఇతర ప్రదర్శనలు, చేతివృత్తుల ప్రత్యక్ష ప్రదర్శనలు, పరస్పర చర్చా కార్యక్రమాలు కూడా ఈ ఉత్సవంలో ఏర్పాటు చేశారు. ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు ఈ భారతీయ కళా ఉత్సవం పెద్దపీట వేసిందనడానికి నిదర్శనం ఈ ప్రదర్శనలో స్త్రీలు తాము తయారు చేసిన వస్తువులతో స్వయంగా స్టాళ్ళను నిర్వహించడం.

వీరే కాకుండా, సిల్క్ దారంతో గాజులు తయారు చేసున్నశ్వేత, గవ్వలతో కళాకృతులను తయారు చేస్తున్న హేమబుగుడే, మధుబని పెయింటింగ్ కళాకారిణి రంజన చౌదరి... వీరంతా స్వయం గా తమ ఉత్పత్తుల తయారీ, అమ్మకాలు తామే స్వయంగా నిర్వహిస్తున్నారు.

> కేంద్ర ప్రభుత్వం ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ద్వారా ప్రాంతీయ కళలు, హస్తకళలు, సంప్రదాయాలను దేశవ్యాప్తంగా ప్రజలు తెలుసుకునే అవకాశం కలుగు తోంది. అంతే కాకుండా గ్రామీణ కళాకారులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించేందుకు వేదిక ఏర్పడుతోంది. ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరిస్తుంది, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన హస్తకళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు, ప్రత్యక్షంగా అమ్మకాలు జరిపేందుకు, ఆదాయాన్ని పెంచుకునేందుకు ఈ వేదిక అవకాశాన్ని కల్పిస్తోంది. అంతే కాకుండా దీనివల్ల వారసత్వంగా వస్తున్న కళలు మరింతగా ప్రజలకు చేరువవుతాయి కూడా . ఇక నేటి యువత ఇలాంటి ప్రదర్శనలను ప్రత్యక్షంగా చూడటం వలన మన సంప్రదాయాలపై వారికి ఆసక్తి పెరుగుతుంది. ముఖ్యంగా ఇలాంటి ఉత్సవాల ద్వారా రాష్ట్రపతి నిలయం వంటి చారిత్రక ప్రదేశాలను ప్రజలకు పరిచయం చేయడం వల్ల ప్రతి ఒక్కరికీ చరిత్రపై అవగాహన పెరుగుతుంది. అంతే కాదు ప్రజలల సాంస్కృతిక చైతన్యం పెరగటంతో పాటు గ్రామీణ, ఆదివాసీ, మరియు ప్రాంతీయ కళాకారులు ప్రత్యక్షంగా ప్రజలతో మమేకమయ్యే అవకాశం కలుగుతుంది.

ఇక విద్యార్థులు ఇలాంటి ఉత్సవాల్ని చూడటం ద్వారా, వారిలో వినోదంతో పాటు విజ్ఞానం పెరుగుతుంది. అంతేకాదు ఇక్కడ ప్రదర్శించే పలు కళారూపాలు, చేతి వృత్తులు, వంటివి వారిలో సృజనాత్మకతను పెంపొందిస్తాయి. దీని ద్వారా వారికి కళలు, కళాకారుల వెనుక ఉన్న జీవన విధానాలు, సామాజిక నేపథ్యాలు, మహిళల పాత్ర వంటి అంశాలపై అవగాహన పెరుగుతుంది. ప్రతి రాష్ట్రం తన ప్రత్యేకతను ప్రదర్శించే ఈ తరహా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా పరస్పర గౌరవాన్ని, ఐక్యతను, మానవ సంబంధాలను బలపరుస్తాయి. పర్యాటకులు, పరిశీలకులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు ఇలా అన్ని వర్గాలవారు ఇలాంటి ఉత్సవాల్లో పాల్గొనడం ద్వారా సాంస్కృతిక మార్పిడి జరుగుతుంది.

ఈ ఉత్సవాలు దేశంలోని కళాకారులకు ప్రేరణనిచ్చే వేదికలుగా నిలుస్తాయి కాబట్టి భవిష్యత్లో కూడా ఇటువంటి సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతో ఉంది. రాష్ట్రపతి భవన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, భాగస్వామి సంస్థలు కలిసి ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న తీరు అభినందనీయం. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ ఉత్సవాలు సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకగా, వారసత్వ పరిరక్షణకు పునాదిగా, కళాకారులకు గౌరవ వేదికలుగా, ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. ప్రజలలోసాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. గ్రామీణ, ఆదివాసీ, మరియు ప్రాంతీయ కళాకారులకు ప్రత్యక్షంగా ప్రజలతో మమేకమయ్యే అవకాశాన్ని కలిగిస్తాయి.

నేటి యాంత్రిక జీవితం లో చిన్నా పెద్ద అందరూ కూడా రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించటాకి ఎంతో సమయం కేటాయించడం గొప్ప విషయం. 97 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రాష్ట్రపతి నిలయం ఒక చారిత్రక భవనం మాత్రమే కాదు, ఈ వారం రోజులూ ప్రకృతి ప్రేమికులకు వేదిక అయింది కూడా. సమయం ఉండాలే కానీ అక్కడ ఉన్న అన్ని విభాగాలు తిరిగి రావాలంటే ఒక రోజు సరిపోదు. వందల రకాల పూలు, పండ్ల చెట్లు, రంగు రంగుల దీప కాంతులతో, అందంగా తీర్చ దిద్దిన ఉద్యానవనాల మధ్య సందర్శకులు సేదతీరుతున్నారు. ఇటు హైదరాబాద్ నగర ప్రజలే కాకుండా, చుట్టుపక్కల ఉన్న వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రజలతో గత వారం రోజులుగా ప్రాంగణమంతా కోలాహలంగా కనిపిస్తోంది. సందర్శకుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతీయ వంటకాల స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అడుగడునా త్రాగటానికి మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఉత్సవ ప్రాంగణానికి చేరుకునేందుకు గర్భిణీలకు, వృద్ధులకు ప్రత్యేక వాహనాలు, వీల్చైర్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. అవసరమైన వారికి తగిన సమాచారం ఇవ్వడానికి వాలంటీర్లు విధులు నిర్వర్తిస్తున్నారు. ఉత్సవాన్ని తిలకించేందుకు వచ్చే వారి సౌకర్యం కోసం రాష్ట్రపతి నిలయం సిబ్బంది చేసిన ఏర్పాట్ల పట్ల సందర్శకులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఉత్సవాన్ని చూడటానికి వచ్చిన భారీ రద్దీకి అనుగుణంగా పోలీసులు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా విధులు నిర్వహించడం సందర్శకులకు సంతోషాన్ని కలిగిస్తోంది.

నవంబర్ 30 వ తేదీ సాయత్రం 8 గంటల వరకు ఈ ప్రదర్శన ఉంటుంది. రాత్రి 7 గంటల వరకు మాత్రమే ప్రజలను లోపలికి అనుమతిస్తారు. ప్రవేశం ఉచితం. ఆసక్తి ఉన్న వారు ఇందుకోసం అధికారిక పోర్టల్ ద్వారా ఆన్లైన్లో గానీ లేదా భారతీయ కళా ఉత్సవం బ్యానర్ పై ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా గానీ నమోదు చేసుకోవచ్చు. రాష్టపతి నిలయం వేదిక వద్ద కూడా నమోదు చేసుకునే అవకాశముంది.


**అయాచితం ప్రమీల (పింగళి),**
**స్వతంత్ర పాత్రికేయురాలు, హైదరాబాద్**
**9494541268**
















### మా అమ్మానాన్నల నుంచి



గోవాకు చెందిన 61 సంవత్సరాల ప్రేమ కుమారి గారు తాను అల్లిన క్రోషియా(లేసుల అల్లకం) వస్త్రాల గురించి చెపుతూ... "మా అమ్మానాన్నల నుంచి నా 15 వ ఏట నేర్చుకున్న ఈ విద్యను నేను ఇప్పటికీ కొనసాగిస్తు న్నాను. ఆసక్తి ఉన్న వారికి నేర్పిస్తున్నాను కూడా. ఇది చాలా శ్రమతో కూడుకున్న సున్నితమైన కళ. ఒక చిన్న గౌను అల్లడానికి ఎంతో శ్రమించాల్సి ఉం టుంది. అమ్మాల్సి వచ్చేసరికి కొనుగోలుదారులు ఎక్కువ ధర అంటుంటారు. ఇది కనిపించని శ్రమ. గోవా ప్రభుత్వ సహకారం తో నేను ఇక్కడ స్టాల్ ని ఏర్పాటు చేశాను. ఈ కళను అందరూ ప్రోత్సహిం చాలని, తరువాతి తరాలకు కూడా ఈ కళని అందిచా లని కోరుకుంటున్నాను".



### ఇవన్నీ చేతితో తయారు



చేనేత మహిళలు సుమిత్ర జైన్ బృందం మాట్లాడుతూ "మేము అన్ని రకాల వస్త్రాలను స్వంతంగా నేస్తాము. తోరణాలు, చీరలు, తువ్వాలలు, చేతి రుమాళ్ళు ఇవన్నీచేతితో తయారు చేస్తాము. ముందుగా మేము ట్రైనింగ్ తీసుకున్నాము. మాకు ప్రభుత్వ ప్రోత్సాహం, కుటుంబ సహకారం బాగా ఉంది. అందుకే ఇక్కడి వరకు రాగలిగాం" "ఏక్ భారత్ %–% శ్రేష్ఠ భారత్" నినాదం గా ఈ ఉత్సవం కొనసాగుతోంది". అంతేకాకుండా ఈ ఉత్సవం మహిళా సాధికారతకు, ఆర్థిక స్వాతంత్ర్యానికి, సామాజిక గౌరవానికి దోహదపడుతుంది కూడా. అంటూ తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# అభిషేక్-సంజూ టీ20ల్లో విఫలం



టీమిండియా స్టార్లు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్.. అభిమానులను తీవ్రంగా నిరాశపరిచారు. దేశవాళీ టీ20 టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ-2025 ఎలైట్ రెండో రౌండ్లో ఇద్దరూ విఫలమయ్యారు. దీంతో అభిషేక్ శర్మ సారథ్యం వహిస్తున్న పంజాబ్ జట్టుకు.. సంజూ కెప్టెన్గా ఉన్న కేరళ జట్టుకు ఓటములు ఎదురయ్యాయి. ఎలైట్ గ్రూప్-'సి'లో భాగంగా హైదరాబాద్ వేదికగా పంజాబ్- హర్యానా శుక్రవారం తలపడ్డాయి. జింఖానా మైదానంలో టాస్ గెలిచిన పంజాబ్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్కు దిగిన హర్యానా నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి ఏకంగా 207 పరుగులు సాధించింది.

సరిగ్గా 207 పరుగులే చేసి..

హర్యానా కెప్టెన్ అంకిత్ కుమార్ (26 బంతుల్లో 51), వన్డౌన్ బ్యాటర్ నిషాంత్ సింధు (32 బంతుల్లో 61) మెరుపు అర్ధ శతకాలతో అదరగొట్టగా.. ఆఖర్లో సుమిత్ కుమార్ (14 బంతుల్లో 28) వేగంగా ఆడాడు. ఫలితంగా హర్యానా ఈ మేర స్కోరు సాధించింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కూడా 20 ఓవర్లలో ఏడు

## దేశవాళీ టీ20 టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ-2025

వికెట్లు నష్టపోయి సరిగ్గా 207 పరుగులే చేసింది. కెప్టెన్, విధ్వంసకర ఓపెనర్గా పేరొందిన అభిషేక్ శర్మ - 5 బంతుల్లో 6) దారుణంగా విఫలమైనా.. అన్మోల్ప్రీత్ సింగ్ (37 బంతుల్లో 81), సన్వీర్ సింగ్ (16 బంతుల్లో 36 నాటౌట్) అదరగొట్టారు.ఇక స్కోర్లు సమం కావడంతో సూపర్ ఓవర్ నిర్వహించగా హర్యానా గెలుపొందింది. సన్వీర్ సింగ్ (0), రమణ్దీప్ సింగ్ (1) విఫలం కావడంతో పంజాబ్కు ఓటమి తప్పలేదు.

**కేరళకు పరాభవం :** మరోవైపు.. తొలి మ్యాచ్లో ఒడిశాను పది వికెట్ల తేడాతో చిత్తు చేసిన కేరళ.. శుక్రవారం నాటి రెండో మ్యాచ్లో మాత్రం విఫలమైంది. లక్నోలో రైల్వేస్తో మ్యాచ్లో టాస్ గెలిచిన కేరళ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్కు దిగిన రైల్వేస్ 20 ఓవర్లలో ఏడు వికెట్లు నష్టపోయి 149 పరుగులు చేసింది.

నామమాత్రపు లక్ష్యంతో ఛేదనకు దిగిన కేరళకు ఆదిలోనే షాకులు తగిలాయి. గత మ్యాచ్లో విధ్వంసకర ఇన్నింగ్స్తో విరుచుకుపడిన ఓపెనర్లు సంజూ శాంసన్, రోహన్ కణ్ణుమ్మల్ ఈసారి చేతులెత్తేశారు. సంజూ 25 బంతుల్లో కేవలం 19 పరుగులు చేయగా.. రోహన్ 14 బంతుల్లో 8 పరుగులే చేసి అవుటయ్యాడు.

వన్డౌన్లో వచ్చిన అహ్మద్ ఇమ్రాన్ (12) సహా అబ్దుల్ బాసిత్ (7), సల్మాన్ నిజార్ (18), అఖిల్ స్కారియా (16), షరాఫుద్దీన్ (6) విఫలమయ్యారు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి ఎనిమిది వికెట్లు కోల్పోయిన కేరళ కేవలం 117 పరుగులే చేసింది. దీంతో రైల్వేస్ చేతిలో 32 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.

ఇద్దరూ విఫలం కావడంతో..

ఇదిలా ఉంటే.. సౌతాఫ్రికాతో టీ20 సిరీస్కు ముందు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఇలా విఫలం కావడం ఆందోళనకరంగా పరిణమించింది. తదుపరి మ్యాచ్లలో ఇద్దరూ సత్తా చాటి ఫామ్లోకి రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. కాగా డిసెంబరు 9- 19 వరకు భారత్- సౌతాఫ్రికా మధ్య ఐదు టీ20లు జరుగనున్న విషయం తెలిసిందే.

# డబ్ల్యూపీఎల్ 2026 షెడ్యూల్ విడుదల

మహిళల ప్రీమియర్ లీగ్-2026 సీజన్ పూర్తి షెడ్యూల్ను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) శనివారం విడుదల చేసింది. డబ్ల్యూపీఎల్ తాజా సీజన్ను జనవరి 9 నుంచి ఫిబ్రవరి 5 మధ్య నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇందులో రెండు డబుల్ హెడర్ మ్యాచ్లు కూడా ఉండటం విశేషం.

ఇక ఈసారి నవీ ముంబై, వడోదర ఈసారి మ్యాచ్లన్నింటికి ఆతిథ్యం ఇవ్వనున్నట్లు బీసీసీఐ వెల్లడించింది. తొలి దశ మ్యాచ్లకు డీవై పాటిల్ స్టేడియం.. రెండో దశ మ్యాచ్లు, ప్లే ఆఫ్స్కు కొటాంబి స్టేడియం వేదికలు అని తెలిపింది. కాగా గతేడాది ముంబై, వడోదర బెంగళూరు, లక్నోలు డబ్ల్యూపీఎల్ వేదికలుగా ఉన్న విషయం తెలిసిందే.

ఇదిలా ఉంటే.. ఈసారి 28 రోజుల పాటు సాగనున్న డబ్ల్యూపీఎల్-2026 (%ఔూా% 2026) టోర్నీకి ముంబై ఇండియన్స్- రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) మ్యాచ్తో తెర లేవనుంది. కాగా ముంబై ఇండియన్స్, ఆర్సీబీ, ఢిల్లీ క్యాపిటల్స్, యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్ ఈ టోర్నీలో భాగమైన విషయం తెలిసిందే. జట్ల ఖరారుకు సంబంధించి మెగా వేలం కూడా గురువారమే ముగిసింది.



డబ్ల్యూపీఎల్-2026 పూర్తి షెడ్యూల్ ఇదే
జనవరి 9: ముంబై వర్సెస్ ఆర్సీబీ- నవీ ముంబై
జనవరి 10: యూపీ వర్సెస్ గుజరాత్- నవీ ముంబై
జనవరి 11: ముంబై వర్సెస్ ఢిల్లీ-నవీ ముంబై
జనవరి 12: ఆర్సీబీ వర్సెస్ యూపీ- నవీ ముంబై
జనవరి 13: ముంబై వర్సెస్ గుజరాత్- నవీ ముంబై
జనవరి 14: యూపీ వర్సెస్ ఢిల్లీ- నవీ ముంబై
జనవరి 15: ముంబై వర్సెస్ యూపీ- నవీ ముంబై
జనవరి 16: ఆర్సీబీ వర్సెస్ గుజరాత్- నవీ ముంబై
జనవరి 17: యూపీ వర్సెస్ ముంబై- నవీ ముంబై
జనవరి 17: ఢిల్లీ వర్సెస్ ఆర్సీబీ- నవీ ముంబై
జనవరి 19: గుజరాత్ వర్సెస్ ఆర్సీబీ- వడోదర
జనవరి 20: ఢిల్లీ వర్సెస్ ముంబై- వడోదర
జనవరి 22: గుజరాత్ వర్సెస్ యూపీ- వడోదర
జనవరి 24: ఆర్సీబీ వర్సెస్ ఢిల్లీ- వడోదర
జనవరి 26: ఆర్సీబీ వర్సెస్ ముంబై- వడోదర
జనవరి 27: గుజరాత్ వర్సెస్ ఢిల్లీ- వడోదర
జనవరి 29: యూపీ వర్సెస్ ఆర్సీబీ- వడోదర
జనవరి 30: గుజరాత్ వర్సెస్ ముంబై- వడోదర
ఫిబ్రవరి 1: ఢిల్లీ వర్సెస్ యూపీ- వడోదర
ఫిబ్రవరి 3: ఎలిమినేటర్- వడోదర
ఫిబ్రవరి 5: ఫైనల్- వడోదర.

# 2026 మెగా సీజన్ కీలకం



న్యూఢిల్లీ: వచ్చే ఒలింపిక్స్లో ఒకటి కంటే ఎక్కువ పతకాలు సాధించాలనే లక్ష్యంగా జట్టును తీర్చిదిద్దుతానని భారత మహిళల బాక్సింగ్ కొత్త హెడ్ కోచ్ సాంటియాగో నియెవా అన్నారు. 2028 లాస్ ఏంజెలిస్ విశ్వ క్రీడల్లో కాంస్యానికంటే మెరుగైన పతకంతో చరిత్ర సృష్టించాలనే పట్టుదలతో ఉన్నట్లు ఆయన చెప్పారు.

నిజానికి నియెవా భారత బృందంతో పనిచేయడం ఇప్పుడే కొత్త కాదు. 2017 నుంచి 2022 వరకు ఆరేళ్ల పాటు పురుషుల బాక్సింగ్ జట్టుకు హై పెర్ఫార్మెన్స్ డైరెక్టర్గా పని చేశారు. ప్రపంచ చాంపియన్షిప్లో అమిత్ పంఘాల్ రజతం గెలుపొందడంలో ఆయన కృషి ఉంది. తర్వాత ఆస్ట్రేలియా జట్టుకు సేవలందించేందుకు వెళ్లిన ఆయనను భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ) ఈసారి అమ్మాయిల జట్టు కోసం తీసుకొచ్చింది. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉన్న ఆయన వచ్చే నెలలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయనతో భారత మీడియా ముచ్చటించింది. నియెవా ప్రణాళికలెంటో ఆయన మాటల్లోనే...

**పతకాలు గెలిచే సత్తా జట్టుకు ఉంది :** భారత మహిళల జట్టు పటిష్టంగా ఉంది. పారిస్ ఒలింపిక్స్లో గెలవలేకపోయిన పతకాల్ని తర్వాత జరిగే ఒలింపిక్స్లో గెలుస్తారనే నమ్మకం నాకుంది. ప్రస్తుత జట్టులో ఒకరిద్దరు కాదు చాలామందే ప్రతిభావంతులు ఉన్నారు. తప్పకుండా వీరంతా లాస్ ఏంజెలిస్లో సత్తా చాటుతారు. ముందుగా నేను జట్టుతో కలుస్తాను. వారెలా సన్నద్ధమవుతున్నారో పరిశీలిస్తాను. వారి నమూనా ఏంటో... అదెలా పనిచేయగలదో విశ్లేషించాకే తదుపరి కార్యాచరణ అమలు చేస్తాను.

**వచ్చే ఏడాది కీలకం :** కీలకమైన 2026 సీజన్ మొదలవనుంది. ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడల్లాంటి మెగా ఈవెంట్లున్నాయి. కాబట్టే ఒక్కో అంచెను విజయవంతంగా దాటేందుకు జట్టును సన్నద్ధపరచాల్సి ఉంటుంది. బీఎఫ్ఐ ఎంపిక చేసిన జట్టు నుంచే పతకాలు గెలిచే సత్తా ఉన్న అమ్మాయిల్ని సానబెట్టాలి. నిజానికి అంతర్జాతీయ బాక్సింగ్లో మేరీకోమ్, లవ్లీనా లాంటి వారు స్ఫూర్తిగా ఉన్నారు. వీరిలాగే మరికొందరిని నా శైలి కోచింగ్తో తీర్చిదిద్దేందుకు శ్రమిస్తాను.

ఏదైనా సరే దశల వారీగానే...

ముందు భారత్కు వెళ్లాలి. రెండు వారాలపాటు అక్కడి పరిస్థితుల్ని క్షుణ్ణంగా పరిశీలించాకే ఏదైనా సరే దశల వారిగానే చేయాల్సి ఉంటుంది. ఒక్కసారిగా నా శైలి మార్పుల్ని అందరిపై ఒకేలా రుద్దలేం. ఎక్కడ మెరుగుపడాలో అక్కడే మార్పులుంటాయి. అవసరాన్ని బట్టే మార్గదర్శనం ఉంటుంది. కానీ అన్నీ కూడా ఒకేసారి ఉండవు.

# ఢిల్లీ-ఎన్సీఆర్ ఇండో-జర్మన్ ఫుట్బాల్

అథ్లీడ్ జుబా ఇంగోల్స్టాట్ అకాడమీ బుధవారం, నవంబర్ 26న న్యూఢిల్లీలోని జుబా సంఘ క్లబ్లో అధికారికంగా ప్రారంభించబడింది, ఇది భారతదేశంలో నిర్మాణాత్మక గ్రాస్రూట్ ఫుట్బాల్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. అథ్లీడ్ జుబా సంఘ జట్టు పాల్గొన్న %ూ×ఖీఖీ% ఎలైట్ యూత్ లీగ్ అండర్-18 టోర్నమెంట్ మ్యాచ్తో ఈ ప్రారంభం జరిగింది, ఇది ఫుట్బాల్ ఔత్సాహికులకు ఈ సందర్భాన్ని ప్రత్యేకంగా గుర్తుండిపోయేలా చేసింది. ఈ కార్యక్రమంలో ఇంగోల్స్టాట్ 04 చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ డైట్మార్ బీర్స్ఫర్ఫర్, ఇంగోల్స్టాట్ 04 డైరెక్టర్ - స్ట్రాటజీ, ఇంటర్నేషనల్ రిలేషన్స్ అండ్ సస్టైనబిలిటీ శ్రీ మాన్యుయెల్ షాఫర్, ప్రాచి స్పోర్ట్స్ చైర్మన్ శ్రీ తమల్ ఘోసల్, అథ్లీడ్ జుబా సంఘా శ్రీ సుశాంత దేబ్ మరియు ప్రాచి స్పోర్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాహుల్ తోడి తదితరులు పాల్గొన్నారు.అలాగే, %ూజీ×ూ% సాంకేతిక నాయకత్వం యొక్క పతాకధారులు హాజరయ్యారు, 1982 ఆసియా క్రీడలలో భారతదేశం యొక్క గోల్ కీపర్ మరియు కెప్టెన్ శ్రీ భాస్కర్ గంగూలీ, పదవుల మధ్య అధికారం మరియు ప్రశాంతతను పునర్నిర్వచించినందుకు గౌరవించబడ్డారు, అతని క్లీన్-షీట్ రికార్డు ఇప్పటికీ భవిష్యత్ తరాలకు ఒక ప్రమాణంగా ఉంది. అతనితో పాటు 20 కి పైగా అంతర్జాతీయ క్యాప్లతో సొగసైన తూర్పు బెంగాల్ వింగర్ శ్రీ అల్విటో డి'కున్హా నిలిచారు, అతని ఎడమ పాదంతో సృజనాత్మకత మరియు డెర్బీ ప్రదర్శనలు అతని కల్ట్ హోదాను సుస్థిరం చేశాయి. రెండుసార్లు నేషనల్ ఫుట్బాల్ లీగ్ ఛాంపియన్ అయిన మోహన్ బాగన్ బ్రెజిలియన్ లెజెండ్ శ్రీ జోస్ బారెటో, భారత ఫుట్బాల్లో అత్యంత ప్రభావవంతమైన విదేశీ తారలలో ఒకరిగా కొనసాగుతున్నారు, వారి ఫలవంతమైన స్కోరింగ్ ఒక తరాన్ని రూపొందించింది. ఈస్ట్ బెంగాల్తో అసాధారణమైన 19 ట్రోఫీలను గెలుచుకున్న ఘనా డిఫెన్సివ్ పవర్హౌస్ శ్రీ సులే ముసా ఈ అద్భుతమైన లైనప్ను పూర్తి చేశారు, ఇది క్లబ్ యొక్క అత్యంత ఆధిపత్య యుగాన్ని నిర్వచించింది."అథ్లీడ్ జుబా ఇంగోల్స్టాడ్ అకాడమీ ప్రారంభం, ఔత్సాహిక ఫుట్బాల్ క్రీడాకారుల కోసం ప్రపంచ స్థాయి ఫుట్బాల్ మార్గాన్ని సృష్టించాలనే మా దీర్ఘకాలిక నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న అట్టడుగు స్థాయి ఫుట్బాల్ పర్యావరణ వ్యవస్థతో జర్మన్ సాంకేతిక నైపుణ్యాన్ని కలపడం ద్వారా, వర్ధమాన ఆటగాళ్లకు శిక్షణ ఇవ్వడానికి, పోటీ పడటానికి మరియు



ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రమాణాలలో రాణించడానికి నిజమైన అవకాశాన్ని అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని శ్రాచి స్పోర్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాహుల్ తోడి అన్నారు."ప్రపంచ ఫుట్బాల్ అభివృద్ధికి దోహదపడాలనే ఇంగోల్స్టాట్ 04 దార్శనికతలో ఈ సహకారం ఒక కీలకమైన అడుగు. భారతదేశం అపారమైన సామర్థ్యాన్ని మరియు అభిరుచిని కలిగి ఉంది మరియు అథ్లీడ్ జుబా ఇంగోల్స్టాట్ అకాడమీ ద్వారా ఆధునిక, స్థిరమైన శిక్షణా పర్యావరణ వ్యవస్థను సమర్థించడం మాకు గర్వకారణం. భారతదేశం యొక్క విస్తరిస్తున్న అట్టడుగు స్థాయి నిర్మాణంతో మా నిరూపితమైన జర్మన్ పద్ధతులన.

# సఫారీలతో నేడే తొలి వన్డే





**భారత్-దక్షిణాఫ్రికా వన్డే సిరీస్ సారి రసవత్తరంగా ఉంటుంది**

ధిక బౌన్స్, పేసర్లకు అనుకూలమైన పరిస్థితుల్లో భారత్ బ్యాటర్లు సవాల్ను ఎదుర్కొంటారు. ఈ సిరీస్లో భారత యువ ఆటగాళ్లకు తమ ప్రతిభను నిరూపించుకునే మంచి అవకాశం లభిస్తుంది. రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్, శుబ్మన్ గిల్ వంటి సీనియర్ ఆటగాళ్లు సమర్థంగా ఆడితే భారత్కు పెవిలియన్ నుంచి మంచి ఆరంభం దక్కుతుంది. అదే సమయంలో ఆఫ్రికా జట్టులో మార్కో జాన్సన్, రబాడా, ఎన్గిడి లాంటి పేసర్లు మ్యాచ్ను మలుపుతిప్పే సామర్థ్యం కలిగి ఉంటారు. వేగం, బౌన్స్, పవర్ హిట్టింగ్తో వన్డేలు ఎప్పటికీ యాక్షన్తో నిండే పోరాటంగా నిలుస్తాయి.

**టెస్టు మ్యాచ్ - అసలు సాక్షాత్కారం :** దక్షిణాఫ్రికా పిచ్లపై టెస్టు క్రికెట్ ప్రపంచంలోనే కఠినమైన పరీక్షగా భావిస్తారు. సెంచూరియన్, జొహానెస్బర్గ్, కేప్ టౌన్ పిచ్లు కొత్త బంతుతో పేసర్లకు ఊపిరి పెడతాయి. ఈ నేపథ్యంలో భారత బ్యాటర్లు పేస్, సీమ్, బౌన్స్ను ఓర్చుకుని ఇన్నింగ్స్ను నిర్మించాలి. భారత బౌలర్లలో బుమ్రా, షమీ, సిరాజ్ వంటి వారు రివర్స్ స్వింగ్తో ఆఫ్రికా బ్యాటర్లకు చుక్కలు చూపగలరు. రెండో, మూడో రోజు తర్వాత పిచ్ నెమ్మదించడంతో స్పిన్నర్లు కూడా పాత్ర పోషిస్తారు. ప్రతి సెషన్ విలువైనదిగా మారే ఈ ఫార్మాట్లో చిన్న తప్పిదమే మ్యాచ్ని కోల్పోయేలా చేస్తుంది. అందుకే భారత్%-%ఆఫ్రికా టెస్టులు ఎప్పుడూ హై వోల్టేజ్ డ్రామాతో సాగుతాయి.

# రుతురాజ్కు మరో చాన్స్

## ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్కు సారథ్యం



ప్రతిభ ఉన్నా ఆశించిన స్థాయిలో అవకాశాలు పొందలేకపోతున్న టీమిండియా ఆటగాళ్లలో రుతురాజ్ గైక్వాడ్ ఒకడు. ఈ మహారాష్ట్ర ఆటగాడు దేశవాళీ క్రికెట్లో సత్తా చాటడంతో పాటు.. ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్కు సారథ్యం వహిస్తున్నాడు. టీమిండియా ఓపెనర్గానూ తనను తాను నిరూపించుకున్న రుతు.. ఆసియా క్రీడలు-2023లో భారత జట్టు కెప్టెన్గా పసిడి పతకం గెలిచాడు. రెండేళ్ల తర్వాత..అయితే, అనుకున్న స్థాయిలో రుతుకు టీమిండియాలో ఛాన్సులు మాత్రం రావడం లేదు. ఓపెనర్లుగా రోహిత్ శర్మ శుబ్మన్ గిల్, యశస్వి జైస్వాల్ అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ల నుంచి ఎదురైన పోటీలో రుతు వెనుకబడిపోయాడు. ఈ క్రమంలో మరోసారి దేశీ క్రికెట్, భారత్-'ఎ' తరఫున అదరగొట్టి.. టీమిండియా పునరాగమనానికి రుతురాజ్ సిద్ధమయ్యాడు.దాదాపు రెండేళ్ల విరామం తర్వాత.. సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ సందర్భంగా రుతురాజ్ గైక్వాడ్ను సెలక్టర్లు జాతీయ జట్టుకు ఎంపిక చేశారు. ఈసారి, కెప్టెన్ హోదాలో ఉన్న శుబ్మన్ గిల్ గాయం వల్ల దూరం అయినా.. అతడికి బ్యాకప్గా టెస్టు స్పెషలిస్టు యశస్వి జైస్వాల్ వన్డే జట్టులోకి వచ్చాడు. ఈ నేపథ్యంలో దిగ్గజ ఓపెనర్ రోహిత్ శర్మకు.. ఓపెనింగ్ జోడీగా జైసూ, రుతులలో ఎవరు ఉంటారనేది ఆసక్తిగా మారింది.

**రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఆటగాడు :** ఈ విషయంపై టీమిండియా వన్డే తాత్కాలిక కెప్టెన్ కేఎల్ రాహుల్ స్పందించాడు. సౌతాఫ్రికాతో ఆదివారం నాటి తొలి వన్డేకు ముందు మీడియాతో మాట్లాడుతూ.. "రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఆటగాడు. ప్రస్తుతం మా వన్డే జట్టులో 5-6 స్థానాల్లో ఆటగాళ్లు ఫిక్సయిపోయారు.అయితే, తనకు వచ్చిన అవకాశాలన్నిటిని రుతురాజ్ సద్వినియోగం చేసుకున్నాడు.

# అండర్-17 ప్రపంచ కప్ విజేత పోర్చుగల్




దోహా: పోర్చుగల్ ఫుట్బాల్ అంటే ముందుగా గుర్తుకొచ్చే పేరు క్రిస్టియానో రొనాల్డో. వరుసగా ఆరో ప్రపంచకప్ ఆడబోతున్న రొనాల్డోకు ప్రపంచకప్ ట్రోఫీ మాత్రం అందని ద్రాక్షగానే ఉంది. అయితే రొనాల్డో కలను పోర్చుగల్ యువ జట్టు మరో రూపంలో నెరవేర్చింది. తొలిసారి అండర్-17 ప్రపంచకప్లో పోర్చుగల్ జట్టు చాంపియన్గా అవతరించింది. సమష్టి ప్రదర్శనతో సత్తా చాటిన పోర్చుగల్ యువ జట్టు గురువారం అర్ధరాత్రి దాటాక జరిగిన ఫైనల్లో 1-0 గోల్ తేడాతో ఆస్ట్రియాపై విజయం సాధించింది. ఈ టోర్నీ నిర్వహించడం ఇది 20వ సారి కాగా... పోర్చుగల్ తొలిసారి విజేతగా నిలిచింది. మూడో స్థానం కోసం జరిగిన 'షూటౌట్ పోరు'లో ఇటలీ 4-2 గోల్స్ తేడాతో బ్రెజిల్పై విజయం సాధించింది. తుదిపోరులో పోర్చుగల్ జట్టు తరఫున అన్సియో కాబ్రాల్ (32వ నిమషంలో) ఏకైక గోల్ సాధించాడు. ఈ టోర్నీలో కాబ్రాల్కు ఇది ఏడో గోల్ కావడం విశేషం.

ఆస్ట్రియాకు చెందిన జొహన్నెస్ మోసెర్ 8 గోల్స్తో 'గోల్డెన్ బాల్' అవార్డు అందుకున్నాడు. మొత్తం 48 దేశాల జట్లు పోటీపడిన ఈ టోర్నమెంట్లో తొలి మూడు స్థానాలు యూరప్ జట్లే దక్కించుకోవడం విశేషం. ఖతర్ వేదికగా జరిగిన ఈ టోర్నీ లీగ్ దశలో గ్రూప్ 'బి'లో రెండో స్థానంలో నిలిచిన పోర్చుగల్ ఆ తర్వాత 2-1 గోల్స్ తేడాతో బెల్జియంపై, ప్రిక్వార్టర్స్లో 5-0తో మెక్సికోపై గెలిచింది. క్వార్టర్ ఫైనల్లో పోర్చుగల్ జట్టు 2-0 గోల్స్ తేడాతో స్విట్జర్లాండ్ను చిత్తు చేసింది. హోరాహోరీగా సాగిన సెమీఫైనల్లో షూటౌట్లో 6-5 గోల్స్ తేడాతో నాలుగుసార్లు చాంపియన్ బ్రెజిల్పై గెలిచి ఫైనల్లో అడుగు పెట్టింది. తుదిపోరులో సంపూర్ణ ఆధిపత్యం కనబరుస్తూ ప్రపంచకప్ ట్రోఫీ కైవసం చేసుకుంది.

# 'అఖండ 2' లో మహా శివుని శక్తి, రుద్ర తాండవ విన్యాసం, సనాతన ధర్మ పరాక్రమం చూస్తారు



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. 'అఖండ 2: తాండవం' 2D, 3D రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. భారీ సంఖ్యలో అభిమానులు హాజరైన ఈ వేడుక అద్భుతంగా జరిగింది. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. ఈ వేడుకకు విచ్చేసిన అభిమానులందరికీ ధన్యవాదాలు. ఇన్ని కోట్ల మంది అభిమానుల ప్రేమను పొందడం పూర్వజన్మ సుకృతం. మనది జన్మజన్మల అనుబంధం. మనిషి నిత్యవసర వస్తువులనే సినిమాని కూడా ఎంచుకున్నాడు. అలాంటి సినిమా ఎలా ఉండాలని చలన చిత్ర పరిశ్రమ పెద్దలు ఆలోచించాలి. నాకు ఇంత ధన్యమైన జన్మనిచ్చి మీ అందరి గుండెల్లో ఆయన ప్రతిరూపంగా నిలిపిన దైవాంశ సంభూతుడు యుగపురుషుడు నా తండ్రి నా గురువు నా ధైర్యం దైవం విశ్వ విఖ్యాత నట సార్వభౌమ డాక్టర్ పద్మశ్రీ నందమూరి తారక రామారావు గారిని తలుచుకుంటూ గారి పాదాలకు నమస్కరిస్తున్నాను. మొన్ననే గోపీచంద్ దర్శకత్వంలో ఒక సినిమాని ప్రారంభించాం. 'చరిత్రలో చాలామంది ఉంటారు. చరిత్రని మరలా మరలా తిరిగి రాసి సృష్టించేవాడు ఒకడే ఉంటాడు. నేనే ఈ చరిత్ర నాదే ఆ చరిత్ర' ఆ సినిమాలోని డైలాగ్ ఇది. మంచి మంచి టెక్నీషియన్స్‌తో పని చేయడం నా అదృష్టం. సినిమా అంటే ఒక ఆత్మ. ఆ ఆత్మని పట్టుకోవాలి. నేనెప్పుడూ కూడా అభిమానుల గురించి ప్రేక్షకుల గురించి ఆలోచిస్తూ ఉంటాను. మంచి సినిమా ఇవ్వాలి మంచి సందేశం ఇవ్వాలి పయత్నిస్తుంటాను. కరోనాతో భారతదేశమంతా భయపడుతున్న తరుణంలో అఖండ చిత్రాన్ని విడుదల చేసి ఘన విజయాన్ని అందుకున్నాం.మంచి సినిమాకి విజయాన్ని చేకూర్చి ప్రోత్సహించిన తెలుగు ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. మహా శివుడు శక్తి, ఆదిశక్తి సాక్షిగా గంగమ్మ తల్లి ఆశీర్వాదంతో చెబుతున్నాను. ఈ రుద్ర తాండవ విన్యాసం నాలో ఆవేశమై, ఆ త్రినేత్రుడి వీక్షణ దృష్టి నాలో నిక్షిప్తమై, ఆయన త్రిశూలం నా ఆయుధానికి శక్తి శూలమై.. ఎలా ఉండబోతుందో నా పాత్ర మీరు తెరపై చూస్తారు.

# స్వర్ణోత్సవానికి సిద్ధమవుతున్న 'సోగ్గాడు'




నటభూషణ శోభన్ బాబు నటించిన 'సోగ్గాడు' చిత్రం అప్పట్లో బాక్సాఫీస్ కలెక్షన్లను హోరెత్తించి...అనేక రికార్డులను సొంతం చేసుకుంది. పల్లెటూరు నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం తర్వాత 'సోగ్గాడు' శోభన్ బాబు అని పిలవడం మొదలు పెట్టారు. శోభన్‌బాబు, జయచిత్ర, జయసుధ నాయకానాయికలుగా కె.బాపయ్య దర్శకత్వంలో సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై డి.రామానాయుడు నిర్మించిన ఈ చిత్రం నాటి ఇంటిల్లిపాదినీ ఆకట్టుకుని అజరామరంగా నిలిచింది. 1975 డిసెంబర్ 19న విడుదలైన ఈ చిత్రం సరిగ్గా ఈ ఏడాది డిసెంబర్ 19 నాటికి 50 ఏళ్లు పూర్తిచేసుకుని స్వర్ణోత్సవం జరుపుకోనున్నది. ఈ నేపథ్యంలో సురేష్ ప్రొడక్షన్స్, అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి సంయుక్తంగా శ్రేయాస్ మీడియా సౌజన్యంతో డిసెంబర్ 19 తేదీన హైదరాబాద్‌లో స్వర్ణోత్సవాల సంబరాలను ఘనంగా నిర్వహించనున్నాయి. ఈ సందర్భంగా స్వర్ణోత్సవ పోస్టర్‌ను హైదరాబాద్, రామానాయుడు స్టూడియోలో జరిగిన కార్యక్రమంలో విడుదలచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు విచ్చేశారు. ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ, శోభన్ బాబుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గతంలో ఆయనతో తాము తీసిన 'సర్పయాగం' చిత్రం అనుభూతిని పంచుకుంటూ ఇదే రామానాయుడు స్టూడియోలోని సెకండ్ ఫ్లోర్ లో సంధ్యా సమయం లోని ఒక షాట్ ను చాలా గొప్పగా చిత్రీకరించడం జరిగిందని అన్నారు. ఆ చిత్రీకరణలో అస్తమిస్తున్న సూర్యుని చూసి, శోభన్‌బాబు తన చేతులను చూసుకుని పలికించిన అద్భుతమైన నటన తనకు ఇప్పటికీ గుర్తుందని చెప్పారు. అలనాటి 'మానవుడు దానవుడు' చిత్రం తనకు ఎప్పటికీ ఇష్టమైన చిత్రంగా పేర్కొన్నారు. సురేష్ ప్రొడక్షన్స్ అధినేత డి.సురేష్ బాబు మాట్లాడుతూ, ఈ సినిమాలోని కామెడీ ట్రాక్ తనకే కాదు ప్రతీ ఒక్కరినీ అలరించిందని అన్నారు. అలాగే ఒకప్పుడు విజయా, సురేష్ మూవీస్ సంస్థలు కలిసి కొన్ని చక్కటి చిత్రాలు తీశాయని, అటుపిమ్మట సురేష్ ప్రొడక్షన్స్ స్థాపించి...రెండు, మూడు చిత్రాలను నిర్మించిన తర్వాత తీసిన 'సోగ్గాడు' చిత్రం ఇండస్ట్రీ బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిందని చెప్పారు.

# "తిమ్మరాజుపల్లి టీవీ"

## 'చిన్ని చిన్ని గుండెలోన' రిలీజ్

ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా సినిమా ఇండస్ట్రీలో పేరు తెచ్చుకోవాలని ఆశపడే ఔత్సాహిక నటీనటుల, సాంకేతిక నిపుణులకు అండగా నిల బడుతూ హీరో కిరణ్ అబ్బవరం సుమైర స్టూడియోస్‌తో కలిసి తన కేఏ ప్రొడక్షన్స్ పై నిర్మిస్తున్న సినిమా "తిమ్మరాజుపల్లి టీవీ".సుమైరా స్టూడి యోస్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంతో సాయితేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్స్‌గా పరిచయమవుతున్నారు. "తిమ్మరాజుపల్లి టీవీ" చిత్రంతో వి.మునిరాజు దర్శకుడిగా పరిచయమ వుతున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే పీరియాడిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా త్వర లోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. "తిమ్మరాజుపల్లి టీవీ" సిని మా నుంచి ఫస్ట్ సింగిల్ 'చిన్ని చిన్ని గుండెలోన' రిలీజ్ చేశారు. ఆహ్లాదకర మైన పల్లె వాతావరణంలో చిత్రీకరించిన లవ్ సాంగ్ ఇది. ఈ పాటను క్యాచీ ట్యూ న్‌తో వంశీ కాంత్ రేఖన కంపోజ్ చేశారు. సనరే లిరిక్స్ రాయగా, మంచి లవ్ ఫీల్‌తో హరిణి ఇవటూరి, పవన్ కల్యాణ్ పాడారు.



# 'అఖండ తాండవం'లో ఎక్కువ హై మూమెంట్స్ ఉంటాయి



గాడ్ ఆఫ్ మాస్ నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినే షన్‌లో తెరకెక్కిన చిత్రం 'అఖండ 2'. 14 రీల్స్ ప్లస్ బ్యానర్ మీద ఎం తేజస్విని నందమూరి సమర్పణలో రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించిన ఈ మూవీని డిసెంబర్ 5న విడుదల చేయబోతోన్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా అభిమానుల్లో, ఆడియెన్స్‌లో అంచనాల్ని పెంచేశాయి. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా శనివారం నాడు విలక్షణ నటుడు ఆది పినిశెట్టి మీడి యాతో ముచ్చటించారు. ఆయన ఈ చిత్రం గురించి చెప్పిన సంగతులివే..

**బోయపాటి శ్రీను గారితో రెండో సారి పని చేస్తున్నారు కదా? ఏం తేడా గమనించారు?**

బోయపాటి శ్రీను గారి దర్శకత్వంలో నేను 'సరైనోడు' చిత్రంలో వైరం ధనుష్ అనే పాత్రను పోషించాను. అందులోని పాత్రకి 'అఖండ 2'లో నేను పోషించిన కారెక్టర్‌కు చాలా తేడా ఉంటుంది. ఇలాంటి పాత్రను పోషించడం నాకు కూడా కొత్తే. ఆడియెన్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందా? అని నేను కూడా ఎదురుచూస్తున్నాను. మంత్రతంత్రాల చుట్టూ తిరిగే పాత్రలు నేను చేయలేదు.

**'అఖండ 2' కథను బోయపాటి గారు మీకు ఎప్పుడు చెప్పారు?**

మంత్రతంత్రాల చుట్టూ తిరిగే పాత్రలు నేను చేయలేదు. నేను కథ వినకుండా ఓకే చేసిన మొదటి చిత్రం 'అఖండ 2'. బోయపాటిగారి మీద నాకు చాలా నమ్మకం ఉంది. ఆయన సత్తా ఏంటో నాకు తెలుసు. బాలయ్యగారికి ఎదురుగా అంటే సరి పోతానా? అని అడిగాను. పర్‌ఫెక్ట్‌గా ఉంటారు అని ఆయన అన్నారు. సెట్‌కి వెళ్లిన తరువాతే నాకు ఆ వాతావరణం, కథ తెలిసింది.

**'అఖండ 2'లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

బోయపాటి గారు నా పాత్రను వివరించిన తరువాత చాలా కన్ఫ్యూజ్ అయ్యాను. వైరం ధనుష్ లాంటి పాత్రలు అయితే సొంతంగా ఊహించుకుని చేసుకోవచ్చు. కానీ ఇందులో పోషించిన పాత్ర మాత్రం నాకు ఓ ప్రయోగం లాంటిదే. ఇందులోని ప్రతీ పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఆడియెన్స్ ఎలా రెస్పాన్స్ ఇస్తారో చూడాలి.

**బోయపాటి గారు మీకు ఏమైనా రిఫరెన్స్‌లు ఇచ్చారా?**

బోయపాటి గారు నాకు ముందే కొన్ని రిఫరెన్స్‌లు ఇచ్చారు. ఇలానే ఉండాలి.. ఇలానే కనిపించాలి.. ఇలానే ప్రవర్తించాలి అని ఆయన ముందే చెప్పారు. చాలా లుక్ టెస్ట్‌ల తరువాత ఫైనల్‌గా ఇప్పుడు సినిమాలో మీరు చూస్తున్న లుక్ ఫైనల్ అయింది.

**బాలయ్యతో వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?**

బాలయ్య గురించి బయట చాలా వింటుంటాం. కానీ సెట్‌లో ఆయన ఎనర్జీ వేరేలా ఉంటుంది. ఆయన ఉంటే సెట్‌లో పాజిటివ్ వైబ్స్ కనిపిస్తాయి. మా నాన్న గారితో వర్క్ ఎక్స్‌పీరియెన్స్‌ని కూడా నాతో పంచుకున్నారు. ఆయన ఎనర్జీని మ్యాచ్ చేయడం చాలా కష్టం. ఆయనకు ప్రతి నాయకుడిగా నేను సరిపోతానా? అని అడిగాను. కానీ నన్ను బోయపాటి గారు నమ్మారు.

# భారీ సెట్‌లో 'పెద్ది' పోరాట సన్నివేశాల చిత్రీకరణ..

బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చేస్తున్న రూరల్ యాక్షన్ డ్రామా 'పెద్ది'పై ఉన్న అంచనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్‌కు, 'చికిరి' పాటకు వచ్చిన అద్భుతమైన స్పందన గురించి అందరికీ తెలిసిందే. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మాత.. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ప్రతిష్టాత్మకంగా సమర్పిస్తున్న 'పెద్ది'ని భారీ బడ్జెట్‌తో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రస్తుతం 'పెద్ది' బృందం రామ్ చరణ్, ఇతర ఫైటర్లతో పాటు కీలకమైన, హై-ఇంటెన్సిటీ ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తోంది. ఈ షూటింగ్‌లో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కూడా పాల్గొంటున్నారు. హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా భారీ సెట్‌ను నిర్మించారు. అక్కడ ఈ భారీ యాక్షన్ బ్లాక్‌కు సంబంధించిన చిత్రీకరణ జరుగుతోంది. బాలీవుడ్ స్టార్ విక్కీ కౌశల్ తండ్రి, ప్రముఖ స్టంట్ డైరెక్టర్ 'దంగల్' ఫేమ్ షామ్ కౌశల్ ఈ హై-ఇంటెన్సిటీ యాక్షన్ సీక్వెన్స్‌ను పర్యవేక్షిస్తున్నారు. నవకాంత్ స్టంట్ మాస్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సీక్వెన్స్ సినిమాకి హైలైట్ కానుందని, అందుకే మేకర్స్ షామ్ కౌశల్‌ను సంప్రదించారు. ఈ సీక్వెన్స్‌కు సినిమాలో ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. అందుకే ఈ చిత్రీకరణను భారీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా పర్ఫెక్షనిస్ట్ అన్న సంగతి తెలిసిందే. ప్రతి యాక్షన్ సెగ్మెంట్ పైనా చాలా శ్రద్ధ చూపిస్తుంటారు. ప్రతి ఫైట్ సీక్వెన్స్‌ను ప్రత్యేకమైన కాన్సెప్ట్‌తో, ఉత్కంఠభరితంగా ఉండేలా రూపొందిస్తున్నారు.



# 'డిస్కవర్ ఆంధ్ర' టైటిల్, గ్లింప్స్ లాంచ్



ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో నవదీప్ పల్లపోలి, సాయి దుర్గ తేజ్ సారథ్యంలో శ్రీకాంత్ మన్నెపురి 'డిస్కవర్ ఆంధ్ర' డాక్యుమెంటరీని తెరకెక్కించారు. ఈ ప్రాజెక్ట్‌ని పడాల సురేందర్ రెడ్డి, శ్రావ్య కూనం సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీ టైటిల్, గ్లింప్స్ లాంఛ్‌ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిదుర్గతేజ్ మాట్లాడుతూ.. 'శ్రీకాంత్ కోసం ఇక్కడకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఆంధ్రను ఇంత అద్భుతంగా చూపిస్తున్న శ్రీకాంత్‌కి థాంక్స్. మన చుట్టూనే ఇన్ని అద్భుతాలు ఉన్నాయా? అని అందరూ ఆశ్చర్యపోతారు. 2020లో నాకు ఈ వైల్డ్ లైఫ్ గురించి ఎక్కువగా ఆలోచనలు వచ్చాయి. అందుకే 'గ్రీన్ పాస్' అనే ఎన్జీవోని నా స్నేహితుడితో కలిసి ప్రారంభించాను. బీచ్ క్లీన్ చేయడం, కోస్టల్ ఏరియాలోని జీవుల్ని, పక్షుల్ని రక్షించే ప్రయత్నం చేస్తున్నాం. మన చుట్టూ ఉన్న ఈ వైల్డ్ లైఫ్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే. 'రిపబ్లిక్' చిత్రంలోనూ పర్యావరణం గురించి, దాన్ని కాపాడుకునే విషయాల గురించి చాలా చెప్పాం. ఈ మూవీలో మన వైల్డ్ లైఫ్ గురించి మనకు ఎంతో అద్భుతంగా చెప్పబోతో న్నారు. మన కల్చర్, మన నేచర్‌ను మనమే కాపాడుకోవాలి. శ్రీకాంత్‌కు పెద్ద విజయం దక్కాలి.

# అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా 'మోగ్లీ'

జాతీయ అవార్డు గ్రహీత సందీప్ రాజ్ దర్శకత్వంలో రోషన్ కనకాల నటిస్తున్న చిత్రం 'మోగ్లీ'. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ మీద ఈ మూవీని టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్ 12న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో చిత్ర దర్శకుడు సందీప్ రాజ్ మీడియాతో ముచ్చటించారు. సినిమా గురించి ఆయన చెప్పిన విశేషాలివే..

**ప్రస్తుతం మీరు నటుడిగా ఎక్కువ కనిపిస్తున్నారు? మీకు డైరెక్షన్, యాక్టింగ్‌లో ఏదంటే ఎక్కువ ఇంట్రెస్ట్?**

నాకు ముందుగా నటన అంటేనే ఇష్టం. 'చాయ్ బిస్కెట్'లో ఉన్నప్పుడు కథలు కూడా రాసేవాడ్ని. అలా 'అతిథి' అనే షార్ట్ ఫిల్మ్ చేశాను. ఆ తరువాత దర్శకుడిగా నాకు అవకాశాలు స్టార్ట్ అయ్యాయి. అడ్వాన్స్‌లు కూడా ఇచ్చేందుకు రెడీ అయ్యారు. ఆ తరువాత మెల్లిమెల్లిగా కథలు రాయడం, డైరెక్షన్ మీద ఫోకస్ పెట్టాను. కానీ నాలోని యాక్టింగ్ కోరికల్ని ఇప్పుడిప్పుడే తీర్చుకుంటున్నాను.

**ఐదేళ్ల తరువాత దర్శకుడిగా వస్తున్నారు.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

'మోగ్లీ' ప్రస్తుత ట్రెండ్‌కి తగ్గట్టుగా ఉంటుంది. ఈ కథలో నేను మాత్రం నటించలేదు. ఐదేళ్ల గ్యాప్ తరువాత దర్శకుడిగా సినిమా చేస్తున్నాను. అందుకే ఒళ్లు దగ్గర పెట్టుకుని మరింత జాగ్రత్తగా చేశాను.

**'మోగ్లీ'లో కథ, పాత్రలు ఎలా ఉండబోతోన్నాయి?**

డెఫ్ అండ్ డంబ్ పాత్రను పోషించడం అంత సులభం కాదు. ప్రేమకు భాష అవసరం లేదు అనే విషయాన్ని చెప్పేందుకు ఆ పాత్రను అలా డిజైన్ చేశాను. ఇందులో హీరో, హీరోయిన్ పాత్రలు చూసి అందరూ కనెక్ట్ అవుతారు. హీరో ఎంత అమాయకుడు అయితే అంత స్ట్రాంగ్‌గా కనిపి స్తాడు అన్నది నా అభిప్రాయం.

**జంగ్లీ బుక్‌లోని మోగ్లీకి ఈ మోగ్లీకి ఎలాంటి సంబంధం ఉంటుంది?**

మీకు ఇంత వరకు తెలిసిన మోగ్లీ కథలకు ఈ కథకు ఎలాంటి సంబంధం ఉండదు. ఫస్ట్ హాఫ్ అంతా చాలా ఫన్నీగా ఉంటుంది. ఆద్యంతం నవ్వించేలా సాగుతుంది. అందరినీ ఎంటర్టైన్ చేసేలానే మూవీని రూపొందించాను.



**మోగ్లీలో బండి సరోజ్‌గారి పాత్ర గురించి చెప్పండి?**

నాకు విలన్ పాత్రలంటేనే చాలా ఇష్టం. నటుడిగా అయినా దర్శకుడిగా అయినా కూడా విలన్ పాత్రలపైనే ఎక్కువగా ఫోకస్ పెడతాను. ఈ చిత్రంలో బండి సరోజ్ గారి పాత్రను చూసి అంతా షాక్ అవుతారు. గత కొన్నేళ్లుగా తెలుగులో ఇలాంటి విలన్ పాత్రను మాత్రం కచ్చితంగా చూసి ఉండరు. 'సూర్యాస్తమయం'లో బండి సరోజ్ గారిని చూసి ఈ పాత్రకు సెట్ అవుతారని తీసుకున్నాను.

**'మోగ్లీ' టైటిల్ జనాల్లోకి వెళ్లిందని భావిస్తున్నారా?**

ప్రజెంట్ ట్రెండ్‌కి మోగ్లీ అంటే ఎవరో తెలీదు. నాకు టైటిల్స్ పెట్టడం అంటే చాలా ఇష్టం. నా టైటిల్స్ అందరికీ అర్థం అవ్వాలని అనుకుంటా. అందుకే 'కలర్ ఫోటో' అని సింపుల్ టైటిల్ పెట్టాం. కానీ 'మోగ్లీ' మాత్రం ఇప్పటి తరానికి సరిగ్గా అర్థం కావడం లేదు.

**'మోగ్లీ' క్యాస్టింగ్ గురించి చెప్పండి?**

ఓ కథకు క్యాస్టింగ్ పర్ఫెక్ట్‌గా సెట్ అయితే సగం పని అయిపోయినట్టే. 'మోగ్లీ'లో అద్భుతమైన టీం సెట్ అయింది. డేట్స్ క్లాష్ అవ్వడం వల్ల ఈ సినిమాలో సంపూర్ణేష్ బాబు ఓ పాత్రను చేయలేకపోయారు.

# మెలోడీ బ్రహ్మ మణిశర్మ G.O.A.T కి బ్యాగ్రౌండ్ మ్యూజిక్



జైశ్నవ్ ప్రొడక్షన్ , మాహాతేజ క్రియేషన్స్ లో అద్భుతం, టేనంట్ వంటి అద్భుతమైన చిత్రాలని నిర్మించిన మొగుళ్ళ చంద్రశేఖర్ గారి నిర్మాణంలో... క్రికెట్ నేపథ్యం లోనే కామెడీ ప్రధాన అంశంగా సుడిగాలి సుధీర్, దివ్యభారతి ప్రధాన పాత్రధారులుగా మూవీ %+.ాా.ూా.ు% . ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశకి చేరుకుంది. ఇటీవలే రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ ఒడియమ్మ సాంగ్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. లియోన్ జేమ్స్ ఈ పాటని అదిరిపోయే లవ్ మెలోడీ గా కంపోజ్ చేశారు. సుధీర్ బాబు కెరీర్‌లో ఇంత వేగంగా వైరల్ అయిన పాట ఇదే అనే చెప్పాలి. రిలీజ్ అయిన ఒక్క రోజులోనే రికార్డు స్థాయి వ్యూస్‌తో దూసుకుపోయి, సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఇప్పటివరకు విడుదలైన అన్ని పాటలు హిట్ అంటూ ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన అందుకుంటున్నాయి. దీంతో సినిమా పై బజ్ మరింతగా పెరిగింది. ఇక తాజాగా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కోసం మెలోడి బ్రహ్మ మణిశర్మ టీంలో చేరడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. సినిమా ఎంతో బాగా వచ్చిందని మేకర్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుపుతున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044